

## శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

– డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ మంగళవారం


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 283, పేజీలు : 12 వెల : 8.00


## గాజాలో దాడులు ఉధృతం.. హమాస్ కీలక కమాండర్లు హతం

9లో

## 14 గంటల్లో 800 భూ ప్రకంపనలు

# ఆగిన 'రంగుల రాట్నం'

### విలక్షణ నటుడు చంద్రమోహన్ ఇక లేరు

### 900 పైగా చిత్రాలలో నటించి అగ్రశ్రేణి నటునిగా ఖ్యాతి

### సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు



**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్ ఇకలేరు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన..సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఏడాది క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. అప్పటి నుంచి ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలోనే మరింత అనారోగ్యానికి గురైన చంద్రమోహన్‌ను కుటుంబ సభ్యులు హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం కన్నుమూశారు. చంద్రమోహన్ వయస్సు 82. ఆయనకు భార్య జలంధర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరుగుతాయి. చంద్రమోహన్ మొత్తం 932 సినిమాల్లో నటించారు. 175 సినిమాల్లో హీరోగా నటించారాయన. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖరరావు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత తన పేరును చంద్రమోహన్‌గా మార్చుకున్నారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించిన నటుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లాలోని పమిడిముక్కలలో 1943లో జన్మించారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో బిఎస్సీ పూర్తిచేసి..కొంతకాలం ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లారు. హీరోగా రంగులరాట్నం

≫2

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

### గత 53 నెలల్లో భారీగా నిధుల కేటాయింపులు

### రెండో అధికార భాషగా ఉర్దూ అమలు

### దేశానికి అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేం: సిఎం జగన్



శనివారం విజయవాడలో మైనార్టీ ప్రముఖులకు అవార్డులు అందిస్తున్న సిఎం జగన్

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం అజాద్ సేవలందించారని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్లాఘించారు. భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని జాతీయ విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. పేద వాడిని గుండెల్లో పెట్టుకుని వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.23000 కోట్లు ఖర్చు పెట్టామన్నారు, ఉర్దూను రాష్ట్రంలో రెండవ అధికార భాషగా చేసామన్నారు. హజ్‌యాత్రీకులకు విజయవాడ నుంచి విమాన సౌకర్యం కల్పించామన్నారు. తాను వారినొక్కటే కోరడం జరిగిందన్నారు. తన ప్రభుత్వం కోసం దువా చేయమన్నానన్నారు.

శనివారం విజయవాడ ఇందిరా గాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసి మౌలానా అబ్దుల్ కలామ్, వైఎస్ రాజశేఖరరెడ్డిల విగ్రహాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నివాళుల ర్పించారు. ఈ వేదిక ముస్లిం మతపెద్దలు సిఎం జగన్‌కు చేతికి ఇమాంజామీన్‌ను కట్టారు. సంప్రదాయకంగా టోపి, వస్త్రాన్ని ఇచ్చి సత్కరించారు. సంప్రదాయక దుస్తులు అందించారు.ఈ కార్యక్రమం అనంతరం సిఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ఈ రోజు నిజంగా మంచి రోజు, ముస్లిం మైనార్టీలందరి సంతోషం నడుమ ఈ ఉత్సవాలల్లో పాల్గొనే అవకాశం వచ్చినందుకు.అందరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. భారత దేశం తొలి విద్యాశాఖా మంత్రిగా అజాద్ సేవలు మరువలేనివన్నారు. దేశంలోనే ముస్లింలకు రిజర్వేషన్ తొలిసారి కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు.తన తండ్రి ముస్లిముల సంక్షేమానికి తాను ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

గత ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు.తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ అయిన అంజాద్ భాషాను ఉపముఖ్యమంత్రిగా చేయగలిగామన్నారు. తమ పార్టీ ద్వారా నలుగురు ముస్లిం ఎంఎల్‌ఎలను, ఎంఎల్‌సిలను గెలిపించుకున్నామన్నారు. ముస్లిం మహిళా ఎంఎల్‌సిని శాసన మండలి ఉప చైర్మన్ చేసారు.రాష్ట్రంలో నామినేటేడ్ పదవుల్లో 55శాతందాకా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అన్ని రంగాల్లో సాధికారితను కార్యచరణలో చూపామన్నారు. భారతదేశం అంటేనే

≫10

# పోలీసులు సిఎం ప్రైవేటు సైన్యమా?

### -టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారం తలకెక్కిన అహంకారంతో జగన్‌రెడ్డి పోలీసులను ప్రైవేటు సైన్యంగామార్చారని, ఆ సైన్యం సాయంతోనే చంద్రబాబు ఇతర టిడిపి నేతలపై తప్పుడుకేసులు పెట్టి, అన్యాయంగా జైలుకు పంపారని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు.. జగన్‌సర్కార్ టిడిపి నేతల కిలారు రాజేష్‌ను టార్గెట్ చేసిందని అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. హైకోర్టులో చాలాస్పష్టంగా రాజేష్ నిందితుడు కాదు,, కేవలం సాక్షి మాత్రమే అని ప్రభుత్వ న్యాయవాది చెప్పినా, ఎపి సిఐడి తన వెబ్‌సైట్‌లో రాజేష్‌ను మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా పేర్కొని లుక్‌ఔట్ నోటీసులు ఇవ్వటాన్ని ఏమనాలని నరేంద్ర ప్రశ్నించారు.. రాజేష్ కేవలం సాక్షి మాత్రమేనని, అక్టోబర్ 16న విచారణకు రావాలని సెక్షన్ 160 కింద అక్టోబర్ 10న నోటీసులు ఇచ్చి, నోటీసులకు భిన్నంగా అదే తేదీన రాజేష్‌ను మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా సిఐడి తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొనటం చట్టవిరుద్ధం కాదా? అని ప్రశ్నించారు. రాజేష్‌ను విచారించే విషయంలోకోర్టు ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని చెప్పిన సిఐడి, మరలా రాజేష్‌పై లుక్ ఔట్ నోటీసు ఇవ్వటం

≫2



శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఎస్సీ విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంద కృష్ణమాదిగ

# ఎస్సీ వర్గీకరణపై త్వరలో కమిటీ

### ●మాదిగల పోరాటానికి న్యాయం చేస్తాం ● 30 యేళ్లుగా పోరాటం సాగిస్తున్న మంద కృష్ణ అసలైన యోధుడు ● ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్11:** మాదిగలకు అన్యాయం జరిగిందని తాము భావిస్తున్నామని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. మాదిగల పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీల హక్కుల సాధనలో తమ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ క్రమంలోనే ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నామని త్వరలోనే కమిటీ వేసి మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. శనివారంనాడు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. ఎంతో ప్రేమతో నన్ను ఈ సభకు ఆహ్వానించారు. మందకృష్ణ నా చిన్న తమ్ముడు. ఇంత ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు' తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సామాజిక న్యాయానికి మేం కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు, మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్... అనేది మా విధానం' అని పేర్కొన్నారు. బంగారు లక్ష్మణ్ తమ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఆయన కిందగతంలో తానుపనిచేశానని గుర్తుచేసుకున్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పిఎం... ఆయనను గురువుగా భావిస్తానన్నారు. బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నానన్న పిఎం... ఆయనను గురువుగా భావిస్తానన్నారు. ఈ క్రమంలోనే మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా తాను మాదిగలతో కలిసి పని చేస్తానని వెల్లడించారు.

30 ఏళ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడని కొనియాడారు. మందకృష్ణ తల్లిదండ్రులు ధన్యులని అభివర్ణించారు. ఇంతకాలం పాటు అహింసా మార్గంలో పోరాడటం గొప్ప విషయమని ఆయన అభివర్ణించారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తించానని, గౌరవిస్తానని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం,న్యాయం చేస్తామని అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. మీరంతా వన్‌లైఫ్. వన్ మిషన్‌లా పోరాటం చేస్తున్నారు. మీ బాధలు పంచుకునేందుకు నేను ఇక్కడకు వచ్చా అని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం, మీ పోరాటానికి అండగా ఉంటానని పూర్తి భరోసా ఇస్తున్నాని ప్రకటించారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. దళిత నేతను సిఎం చేస్తామని బిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కెసిఆర్ సిఎం కుర్చీలో కూర్చున్నారు' అని పేర్కొన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్,కాంగ్రెస్

≫2

# పారిశ్రామిక ప్రగతిలో 3వ స్థానంలో ఎపి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధిరేటు 2018–19లో 3.2 శాతం ఉండగా, 2021–22 నాటికి 12.8 శాతానికి పెరిగిందని ప్రస్తుతం పారిశ్రామిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 3వ స్థానంలో ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వెల్లడించారు. శనివారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు ప్రస్తావిం చారు. గత చంద్రబాబు పాలనలో 22వ స్థానంలో ఉందని, ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌నే ఎందుకు సిఎం కావాలన్న వాదనకు ఇదే సరైన సమాధానమని ఆయన తెలిపారు.

ప్రభుత్వం చేస్తున్న కృషితో రోడ్డు ప్రమాదాల్లో 34.5శాతం తగ్గింపుతో రోడ్డు భద్రతలో వైజాగ్ భారతదేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ అద్భుతమైన ఫలితం సాధించడంలో విశాఖ పోలీసులు, జివిఎంసి కృషి ఆమోఘమైనదన్నారు. భద్రతా మౌలిక సదుపాయాలు

≫2

# తమిళనాడు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సు ఢీ

### ఆరుగురు దుర్మరణం

**కుప్పం, నవంబరు 11 ప్రభాతవార్త:** కుప్పం సరిహద్దు తమిళనాడులోని తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి చెన్నై – బెంగళూరు హైవేలో శనివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈసంఘటనలో ఆరుమంది దుర్మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన ఎస్ఇటిసి బస్సు చెన్నై నుంచి బెంగళూరుకు ప్రయాణీకులతో బయలుదేరింది. మార్గ మధ్యంలో వాణియంబాడి వద్ద హైవేలో బెంగళూరు వైపు నుంచి వస్తున్న ఓమ్నీ ప్రైవేట్ బస్సును ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో వాణియంబాడికి చెందిన మహ్మద్ ఫైరోజ్ (37), చెన్నైకు చెందిన రితిక (32), కల్లకురుచ్చికి చెందిన బస్సు డ్రైవర్ ఏలుమలై (47), చిత్తూరు జిల్లాకు చెందిన అజిత్ (25), కర్ణాటకలోని కోలారుకు చెందిన ముంతాజ్ (42)లతో పాటు ఓమ్నీబస్సు డ్రైవర్ సయ్యద్ సైతం

≫2






# రాష్ట్రంలో మరిన్ని ట్రామాకేర్ సెంటర్లు

### జాతీయ రహదారులకు పక్కన ఉండే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు

### రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు: మంత్రి విడదల రజని



**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ రహదారుల పక్కగా ఉండే అన్ని సావియిల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు.రోడ్డు ప్రమాదాల సందర్భంలో క్షత గాత్రులకు ఈ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్యసేవలు అందుతాయని తెలిపారు. జాతీయ రహదారులు వెంబడి ఉండే ఆసుపత్రులు, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రుల్లో బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు, రక్తం అందుబాటులోఉండేలా ఏదైనా నూతనవిధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషిచేస్తామన్నారు. చిలకలూరిపేట, నరసరావుపేటలోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపివివిపి పిరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకురాగలిగామని, అందుకు అధికారులు బాగా కృషి చేశారని తెలిపారు. న్యూట్రీషన్ రిహాబిలిటేషన్ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కులు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సిలతోసహా అన్ని స్థాయిల ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532కోట్లుపై వ్యయంతో నిర్మిస్తున్నారు. అతిత్వరలోనే నూతన

≫2






మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

# ట్రామాకేర్ సెంటర్లు

>> భవనాలు అందుబాటులోకి తీసుకుని రాను న్నారు.ఈ అంశానికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక సమాచారాన్ని వెల్లడించింది.ఈ విషయాన్నిఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజని తెలిపారు. సిఎం జగన్మోహనరెడ్డి ఆశయా లకు అనుగుణంగా వైద్యరంగంలో సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనానికి ఒక విలువ దక్కాలంటే వైద్య సిబ్బంది నిజాయితీగా కష్టపడి పనిచేయాలని తెలిపారు. సిఎం ఆలోచనలకు అప్పుడే తగిన న్యాయం దక్కుతుందనిచెప్పారు. అన్నిఆసు పత్రుల్లో శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, డైట్, సెక్యూ రిటీ ఏజెన్సీలపై నిబంధనలు అనుగు ణంగా పనిచేయాల్సిఉందేనని స్పష్టం చేశారు. ఎక్కడైనా సరే నిబంధనలకు అనుగుణంగా ఏ ఏజెన్సీ పనిచేయక పోయినా బిల్లులు ఆపేయాలని తెలిపారు. అక్రమా లకు పాల్పడే వారికి ఎవరూ అండగా నిలవొద్దని చెప్పారు. ఏపివివిపికింద 173 సిహెచ్‌సిలు, 53 ఏరియా వైద్య శాలలు, 17 జిల్లా ఆసుపత్రులు, 2 ఎంసిహెచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. మరో చెస్ట్ డిసీజ్ ఆసుపత్రి కూడా నడుస్తున్నదని తెలి పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 251 ఆసుపత్రులు ఏపివివిపి కింద ఉన్నాయని, మొత్తం మీద 16,340 పడకల సామర్థ్యంతో ఈ ఆసుపత్రులు నడుస్తున్నాయని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ ఆసుపత్రుల్లో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంలో ఉండేదని తెలిపారు. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేశామని చెప్పారు. ఇకపై రాష్ట్రంలోని అన్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల్లో 8 మంది డాక్టర్లు సహా మొత్తం 31 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. 50 పడకల ఆసుపత్రిలో 11 మంది డాక్టర్లు సహా మొత్తం 43మంది, 100 పడకల సిహెచ్‌సి, 150 పడకల ఏరియా ఆసుపత్రుల్లో 23 మంది డాక్టర్లు సహా మొత్తం 95 మంది సిబ్బంది, 150 పడకల జిల్లా వైద్యశాలలో 128 మంది, 200 పడకల వైద్యశాలలో 154 మంది, 300 పడకల వైద్యశాలలో 180 మంది, 400 పడకల జిల్లా ఆసుపత్రుల్లో 227 మంది సిబ్బంది పనిచేస్తారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వైద్యశాలల్లోను ఇలానే ఏకరీతిగా సిబ్బంది ఉంటారని, మరో 2,3 నెలల్లోనే సిబ్బంది మొత్తం ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్య అందుతుందని వివరించారు. రాష్ట్రంలోని ఏపివివిపి ఆసుపత్రులను నాడు - నేడు కార్యక్రమం కింద ఏకంగా రూ.1220 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది చివరికల్లా పూర్తి వసతులతో ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## ఆగిన 'రంగుల రాట్నం'

>> (1966) తొలిచిత్రం. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడలేదు. హీరోగా, సహ నాయకుడిగా, హాస్య నటుడిగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రలుపోషించారు. నాన్నపాత్రలు,కామెడీ పాత్రల ద్వారా చంద్రమోహన్ ప్రేక్షకులకు చిరకాలం గుర్తుంటారు.

**చంద్రమోహన్ మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటు: సినీ ప్రముఖుల సంతాపం..**

నటుడు చంద్రమోహన్‌మరణంతో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలుఅలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సామాజికమాధ్యమాల్లో పోస్టులు పెడు తున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

"చంద్రమోహన్ పరమపదించారని తెలిసి ఎంతో విచారించా. నాటిచిత్రాలు మొదలుకొని నిన్నమొన్నటి చిత్రాల వరకు నటుడిగా వారి ప్రాధాన్యత ఎనలేనిది. ఆయన ఆత్మయకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు.

"దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ అలరించారు. చంద్రమోహన్ మృతి తెలుగు వెండి చిత్ర పరిశ్రమకు తీరని లోటు. చంద్రమోహన్ స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారు" అని సిఎం కెసిఆర్ తన సంతాపాన్ని ప్రకటించారు.

"ప్రముఖ నటుడు చంద్రమోహన్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం బాధాకరం. తెలుగు, తమిళ బాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశారు. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మన స్ఫూర్తిగా కోరు కుంటున్నా"అని సిఎంజగన్ తెలిపారు.

"సిరిసిరిమువ్వ, శంకరాభరణం, రాధాకళ్యాణం, నాకు పెళ్లాం కావాలి లాంటి అనేక ఆణిముత్యా లాంటి చిత్రాల్లో తన వైవిధ్య నటనా కౌశలంతో తెలుగువారి మనసులో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటుడు. కథానాయకుడు చంద్రమోహన్ గారు ఇక లేరన్న వార్త ఎంతో విషాదకరం. నా తొలి చిత్రం ప్రాణం ఖరీదులో ఒక మూగవాడి పాత్రలో అత్యద్భుతమైన నటన ప్రదర్శించారా యన. ఈ సందర్భంగా ఏర్పడిన మా తొలి పరి చయం, ఆ తర్వాత స్నేహంగా మారింది.గొప్ప అను బంధంగా మారింది.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా"అనిచిరంజీవి అన్నారు.

"సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి బాధా కరం. హీరో, కమెడియన్, సహాయ నటుడిగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.

"చంద్రమోహన్ మృతి చెందారని తెలిసి బాధపడ్డా. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చంద్ర మోహన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అని ప్రముఖ నటుడు వెంకటేశ్ అన్నారు.

"చంద్రమోహన్ గారి ఆకాల మరణం బాధాకరం. వారి కుటుంబానికి నాప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థి స్తున్నా"అని ప్రముఖ నటుడు ఎన్టీఆర్ తెలిపారు.

"ప్రముఖ నటుడు చంద్రమోహన్ కన్నుమూశారని తెలిసి ఆవేదన చెందానని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన్ను తెరపైచూడగానే మనకెంతో పరిచయం ఉన్న వ్యక్తినో, మన బంధవునో చూస్తున్నట్టు అని పించేదని, కథనాయకుడగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనదైన నటనను చూపించారని అన్నారు. పదహారేళ్ల వయస్సు, సిరిసిరి మువ్వ, సీతా మాలక్ష్మి, రాధా కళ్యాణం లాంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారని' అన్నారు.

## అచ్చెన్నాయుడు, బాలకృష్ణ దీపావళి శుభాకాంక్షలు

**అమరావతి, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జీవితంలోని చీకట్లను పారద్రోలి వెలుగులు నింపి దీపావళి సందర్భంగా తెలుగు వారందరికీ శుభాకాంక్షలు అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.. దీపావళి అంటేనేసరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణసంచా జిలుగులు అన్నారు. కుటుంబం అంతా కలిసి సంతోషంగా జరుపుకునే ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు విరజిమ్మాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: బాలకృష్ణ**

నరకాసురుని వధించి నరులందరి జీవితాల్లో వెలుగును నింపిన మాతా సత్యభామ శౌర్యానికి ..చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి అని ప్రముఖ సినీనటుడు, హిందూపురంఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. కారుచీకట్లను దీపావళి కాంతులు తరిమేసినట్టే..దీపావళి పండగ మీ కష్టాను తరిమేయాలని అన్నారు. కష్టాల చీకట్లుతొలగిపోవాలని, సంతోషాలవెలుగులు ప్రస రించాలన్నారు.

ప్రకృతికి ఎక్కువ హాని చేయకుండా పండుగ చేసుకుందామని, ఈ దీపావళికి వెలిగించే దీపాలు మీజీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, తెలుగుప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు అంటూ బాలకృష్ణ పేర్కొన్నారు.



అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం న్యూఢిల్లీలో నివాళులర్పిస్తున్న పలువురు ప్రముఖులు

## గవర్నర్, సిఎం దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దీపావళి పండుగ అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు. శాంతికి, మత సామరస్యానికి, నవసమాజ నిర్మాణానికి దీపావళి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దీపావళి యొక్క దైవిక కాంతి మనందరికి శాంతి అన్నారు. విపత్తులను జయించడానికి,మత సామర స్యాన్ని నింపిన సమాజం కోసం మనం కృషి చేయాల న్నారు. ఈ పండుగ అందరికి సర్వేశ్వరుని ఆశీ ర్వాదాలు లభించాలని ఆకాంక్షించారు.

**ముఖ్యమంత్రి జగన్ దీపావళి శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దుష్టశక్తులపై దైవం,చీకటిపై వెలుగు,చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతి బింబం దీపా వళి పర్వదినమన్నారు.ఈ శుభదినం సందర్భంగా ప్రజలందరికి సకలశుభాలు, సంపదలు, సౌభా గ్యాలు కలగాలన్నారు. దీపావళికి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకుని వస్తోందన్నారు. ఈ ఏడాది దీపావళి ప్రతి ఇంట నవ్వుల వెలుగులు పూయించాలన్నారు. పర్యావర ణానికి ఇబ్బంది కలుగకుండా,ఇతరులకు ఇబ్బంది లేకుండా దీపావళిని నిర్వహించుకోవాలన్నారు.

## సిఎం ప్రైవేటు సైన్యమా?

>> ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపే అని పేర్కొన్నారు. సిఐడిని గౌరవించి, వారిచ్చి నోటీ సుకు స్పందించి టిడిపినేత రాజేష్ వెళ్తే.. ఆయినను రాష్ట్ర ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు, సిఐడి డిజి రఘురామిరెడ్డిలు తాము చెప్పినట్టు చేయాలని బెదిరించటాన్ని ఏమనాలని నిలదీశారు. తాము చెప్పినట్టు చెప్పకపోతే ఇబ్బందులు ఎదు ర్కొంటావని రాజేష్‌నువారు భయపెట్టటం, హైదరా బాద్ మహానగరంలో రాజేష్‌ను కొందరు అంగత కులు బైక్‌పైవెంబడించటం, వారిలోఒకతను మరలా రాజేష్‌ను బెదిరించటం జగన్‌రెడ్డి అరాచకపాలనకు, అతని దాసోహమైన పోలీసు వ్యవస్థ అసమర్థతకు నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. తనకు, తన కుటుంబానికి ఏమైనా జరుగుతుందేమోనన్న భయంతో రాజేష్ తనను వెంబడించిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అక్కడ పోలీసుల విచారణలో రాజేష్‌ను హైదరా బాద్‌లో వెంబడించిన వారిలో ఆంజనేయులు ఒక డని, అతను కౌంటర్ ఇంటిలిజెన్స్‌లో హెడ్‌కానిస్టే బుల్‌గా పనిచేస్తున్నాడని నిర్ధారించటం వాస్తవం కాదా?అని నిలదీశారు. సిఐడి, ఇతర విభాగాల పొలిటికల్ బాస్ అయిన జగన్‌రెడ్డి కళ్లలో ఆనందం చూడటానికి పిఎస్ఆర్ ఆంజనేయులు, సిఐడి డిజి రఘురామిరెడ్డి తాము తప్పులు చేయటమే కాకుండా తమకింద సిబ్బందితో చట్టవిరుద్ధమైన పనులు చేయిస్తున్నారని నరేంద్ర ఆరోపించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 895247
2nd Prize Rs.7000/- 67250
3rd Prize Rs.3500/-
04741 09223 09267 16304 21547
27776 58525 62816 67784 87456
4th Prize Rs.200/-
0576 0897 4481 4533 4558 6090 7039
7327 8366 8600
5th Prize Rs.100/-
0426 0563 0665 1255 3096 3510 5797
6268 6479 7619
6th Prize Rs.50/-
0060 2247 3799 5500 6628 7759 8899
0219 2317 3808 5548 6689 7782 8934
0256 2332 4044 5680 6722 7843 9014
0293 2438 4515 5681 6739 8048 9119
0787 2552 4715 5713 6813 8065 9169
0792 2570 4724 5789 6817 8176 9434
0881 2651 4730 5841 6828 8293 9615
0901 2928 4912 5929 6911 8326 9705
1190 3181 4915 6206 7007 8334 9937
1203 3321 4943 6316 7028 8653 9991
1382 3356 4983 6373 7149 8832
1629 3454 5007 6399 7188 8839
1670 3476 5175 6430 7226 8847
2124 3479 5190 6520 7370 8885
2149 3588 5370 6608 7541 8887

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 128939
2nd Prize Rs.7000/- 08633
3rd Prize Rs.3500/-
20336 23360 38163 41826 45445
45919 57993 64782 70173 99169
4th Prize Rs.200/-
0895 1882 1885 3077 3157 4885 5430
6862 7264 8919
5th Prize Rs.100/-
0381 1092 2713 4914 4925 5722 5972
7359 7591 9644
6th Prize Rs.50/-
0127 1401 3195 4755 5900 7639 8841
0130 1416 3340 4810 6007 7645 8893
0206 1426 3349 4921 6186 7723 8904
0376 1560 3521 4990 6312 7740 9170
0455 1865 3735 5162 6385 8005 9196
0474 1904 3898 5369 6400 8050 9212
0647 2009 3919 5380 6979 8096 9360
0952 2154 3928 5529 7119 8113 9596
1065 2160 4117 5573 7251 8256 9638
1079 2367 4141 5637 7314 8342 9725
1139 2418 4284 5721 7392 8431
1203 2650 4322 5756 7401 8561
1293 2798 4413 5835 7493 8691
1355 2847 4591 5840 7503 8815
1381 3073 4689 5872 7589 8827

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 388774
2nd Prize Rs.7000/- 94500
3rd Prize Rs.3500/-
01297 02553 10843 29664 34308
39582 46216 73430 74546 93372
4th Prize Rs.200/-
1738 1775 3509 4071 4594 5006 6857
6912 8459 8614
5th Prize Rs.100/-
0229 3465 4873 5037 5125 5136 6865
7854 7872 8300
6th Prize Rs.50/-
0030 2012 3008 4528 5905 7864 9438
0106 2059 3231 4677 6267 8112 9491
0107 2208 3323 4690 6385 8288 9521
0334 2229 3349 4872 6414 8624 9587
0377 2241 3551 4940 6425 8844 9633
0750 2367 3562 5105 6441 8908 9854
0879 2417 3655 5108 6497 9019 9888
0976 2544 3676 5257 6619 9062 9904
1158 2660 3679 5400 6639 9086 9923
1270 2722 4004 5447 6926 9138 9969
1339 2741 4013 5602 6950 9143
1417 2768 4065 5847 6962 9171
1603 2926 4292 5849 7420 9211
1647 2961 4331 5869 7737 9303
1774 2975 4469 5885 7856 9408

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 651218
2nd Prize Rs.7000/- 35897
3rd Prize Rs.3500/-
15898 20314 20925 33251 57016
82686 86725 90757 96939 99643
4th Prize Rs.200/-
0026 0715 0776 1465 1737 3209 4441
4803 5826 8191
5th Prize Rs.100/-
0645 0712 2874 3020 3298 3929 4843
7253 8958 8995
6th Prize Rs.50/-
0081 1561 3234 4986 6418 7629 8818
0089 1664 3327 5051 6612 7674 9054
0188 1776 3331 5175 6720 7754 9180
0273 1964 3614 5238 6796 7790 9208
0462 2016 3662 5387 6817 7803 9406
0563 2223 3720 5515 6824 7941 9455
0643 2272 3925 5547 6927 8264 9531
0767 2313 3983 5632 7015 8295 9650
0813 2443 4236 5648 7243 8327 9860
1077 2469 4250 5676 7274 8374 9965
1155 2580 4437 5927 7337 8472
1227 2651 4482 5957 7356 8526
1248 2672 4664 6243 7477 8671
1262 2764 4684 6269 7549 8756
1306 2923 4880 6281 7588 8778

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 523940
2nd Prize Rs.7000/- 98766
3rd Prize Rs.3500/-
13193 16272 18294 20085 24576
28130 37403 51012 78078 95183
4th Prize Rs.200/-
0441 1385 2499 3178 4072 4188 4473
5515 5964 8705
5th Prize Rs.100/-
1085 2823 3700 5240 6217 8397 8416
9270 9532 9935
6th Prize Rs.50/-
0272 1204 2531 4156 5939 7467 8929
0308 1471 2580 4217 5940 7475 9070
0315 1491 2604 4251 6087 7516 9173
0431 1532 2820 4291 6139 7637 9428
0439 1555 2929 4449 6142 7829 9541
0511 1917 2935 4504 6358 7832 9562
0514 1999 3148 4717 6527 7939 9575
0520 2129 3154 4806 6624 7971 9577
0588 2139 3465 4933 6711 8041 9807
0659 2181 3475 5025 6917 8329 9883
0786 2201 3701 5091 7019 8469
1054 2231 3749 5720 7066 8483
1084 2266 3851 5748 7071 8595
1149 2383 3961 5787 7245 8633
1181 2433 3998 5882 7421 8744

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 965776
2nd Prize Rs.7000/- 15641
3rd Prize Rs.3500/-
11676 13565 23027 41847 53527
60915 69237 72762 80368 91826
4th Prize Rs.200/-
0364 1835 2728 3349 4191 5673 6020
6757 6780 9397
5th Prize Rs.100/-
0325 0576 3549 3731 4250 4805 4982
6775 7547 8992
6th Prize Rs.50/-
0121 1436 2187 4171 5936 7519 9201
0296 1508 2238 4769 5946 7545 9203
0352 1517 2304 4771 6022 7550 9251
0551 1582 2328 5033 6155 7718 9515
0844 1645 2353 5043 6195 7839 9519
0863 1649 2396 5045 6564 7978 9539
0989 1705 2721 5261 6611 7998 9554
1027 1765 2986 5301 6612 8301 9649
1047 1805 3144 5319 7078 8468 9673
1133 1839 3152 5377 7218 8580 9720
1137 1840 3234 5396 7279 8620
1273 2000 3668 5424 7386 8715
1370 2137 3806 5592 7429 9053
1386 2139 3860 5764 7446 9145
1431 2177 4072 5890 7500 9175

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 561772
2nd Prize Rs.7000/- 72480
3rd Prize Rs.3500/-
18843 23813 44189 53264 58899
73189 75511 75688 84738 89392
4th Prize Rs.200/-
1663 2016 4491 4986 5116 5292 5656
6900 7005 8849
5th Prize Rs.100/-
0658 0862 1680 2028 3886 4908 6461
6878 8439 8477
6th Prize Rs.50/-
0158 1496 2736 5105 6027 7231 8826
0243 1505 2744 5138 6081 7257 8884
0354 1714 2904 5197 6118 7295 9333
0462 1956 2950 5209 6199 7524 9365
0557 2027 3412 5237 6220 7556 9483
0574 2041 3596 5312 6423 7655 9500
0585 2058 3761 5368 6438 7660 9543
0632 2144 4067 5389 6510 7762 9657
0680 2263 4346 5443 6623 7897 9706
0729 2388 4395 5610 6808 7939 9986
0929 2445 4549 5667 6960 7962
1092 2446 4657 5692 7038 8209
1166 2499 4778 5839 7078 8223
1253 2529 4825 5864 7119 8512
1424 2572 4881 5890 7211 8573

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 913363
2nd Prize Rs.7000/- 46695
3rd Prize Rs.3500/-
03321 09127 26797 44576 48368
50700 79637 80567 87698 95401
4th Prize Rs.200/-
0844 1011 2807 4138 5409 5960 6200
6755 6945 7111
5th Prize Rs.100/-
0505 0826 3677 5497 6310 7229 7241
7901 8190 8549
6th Prize Rs.50/-
0111 1743 2712 3965 5677 7122 8792
0115 1756 2855 4056 5716 7420 8998
0208 1764 3081 4140 5728 7475 9081
0242 1806 3150 4588 5856 7528 9332
0454 1871 3282 4599 5927 7606 9356
0620 2021 3307 4682 6208 7728 9381
0631 2147 3328 4736 6301 7729 9455
0690 2168 3576 4738 6431 7810 9530
0804 2185 3613 4771 6445 7812 9644
0836 2191 3634 4804 6475 7818 9767
0903 2294 3642 4866 6483 8047
0912 2329 3737 4976 6608 8050
1474 2497 3757 5010 6749 8224
1617 2596 3803 5284 6768 8315
1646 2642 3835 5628 6970 8681

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 423855
2nd Prize Rs.7000/- 34904
3rd Prize Rs.3500/-
14018 14082 48773 53323 65215
73195 90470 92949 93003 94218
4th Prize Rs.200/-
2839 3152 4170 4482 5774 6258 7230
7778 8028 9949
5th Prize Rs.100/-
0585 0843 4085 4086 5486 6532 7050
8058 8474 9427
6th Prize Rs.50/-
0280 1665 3149 4306 5722 7271 8531
0578 1751 3236 4474 5832 7296 8601
0598 1889 3299 4515 5939 7364 8629
0670 1901 3517 4555 6084 7415 8739
0808 1927 3548 4637 6116 7458 8889
1067 2115 3579 4671 6146 7593 8958
1073 2191 3634 4783 6202 7652 9071
1137 2259 3667 4836 6223 7805 9386
1219 2611 3753 4846 6352 7925 9458
1317 2829 3757 4878 6545 8007 9671
1387 2933 4025 5058 6761 8041
1397 2966 4040 5078 6816 8235
1453 3076 4143 5178 6817 8253
1482 3100 4236 5542 6933 8343
1606 3108 4272 5709 7087 8447

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 248306
2nd Prize Rs.7000/- 65831
3rd Prize Rs.3500/-
27457 28607 31291 45235 54316
67573 78610 82310 89676 93441
4th Prize Rs.200/-
1964 2147 2685 5146 5515 5892 6128
7187 8242 9699
5th Prize Rs.100/-
0687 3412 3630 4583 5158 6522 7750
8331 9741 9931
6th Prize Rs.50/-
0148 1362 3566 5401 6206 7617 8825
0287 1548 3611 5496 6270 7632 8885
0392 1849 3634 5502 6283 7774 8964
0448 2251 3747 5506 6397 7859 8992
0510 2338 3823 5560 6480 7932 9100
0551 2369 3986 5603 6598 8019 9685
0660 2579 4139 5669 6605 8041 9698
0716 2588 4157 5764 6718 8057 9750
0922 2689 4468 5810 7008 8096 9833
1029 2692 4657 5861 7071 8166 9843
1030 2800 4837 5890 7203 8311
1068 2809 5052 5905 7331 8374
1171 3394 5109 6023 7343 8384
1197 3404 5204 6099 7465 8455
1223 3505 5369 6148 7509 8669

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 735901
2nd Prize Rs.7000/- 81413
3rd Prize Rs.3500/-
13506 24330 35417 46519 57628
68143 68775 79443 81883 92515
4th Prize Rs.200/-
1080 1881 5714 6475 7624 7644 7706
7857 8672 9033
5th Prize Rs.100/-
0716 0783 1545 2447 3752 5200 6307
6330 7866 9715
6th Prize Rs.50/-
0169 1946 3808 5132 6639 8178 9500
0207 2145 3884 5205 6872 8258 9506
0356 2231 4187 5286 6984 8288 9509
0503 2504 4212 5318 7135 8461 9579
0515 2523 4346 5322 7204 8549 9615
0554 2667 4347 5406 7237 8673 9714
0831 2668 4355 5576 7418 8757 9777
1052 2704 4487 5753 7682 8769 9783
1198 2965 4604 5915 7701 8807 9962
1349 3014 4737 5976 7725 8949 9969
1499 3046 4738 5985 7819 9126
1774 3168 4844 6120 7827 9130
1829 3419 4977 6136 7898 9196
1933 3674 5051 6505 8054 9234
1944 3780 5080 6568 8174 9251

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 523282
2nd Prize Rs.7000/- 45138
3rd Prize Rs.3500/-
12420 23642 34369 45996 56986
78218 78435 89113 89943 91619
4th Prize Rs.200/-
1640 2199 2889 3303 4398 5032 5059
5239 7273 8424
5th Prize Rs.100/-
0622 3261 4113 5401 5670 6303 6655
7028 7308 9236
6th Prize Rs.50/-
0040 1425 2240 3281 5141 6889 8322
0251 1442 2258 3299 5175 6894 8407
0409 1513 2296 3704 5201 7003 8916
0494 1520 2301 4105 5243 7237 9107
0499 1667 2319 4217 5270 7357 9307
0550 1677 2390 4445 5564 7394 9702
0580 1738 2509 4573 5709 7508 9785
0583 1843 2588 4601 5769 7724 9831
0593 1875 2751 4612 5789 7749 9878
0616 2004 2888 4648 6118 7775 9944
0859 2024 2923 4674 6149 7911
0910 2112 3003 4693 6215 8098
1127 2146 3056 4871 6423 8230
1274 2203 3073 4915 6698 8247
1358 2206 3221 5001 6723 8292

### మంత్రి బొత్సకు విజయవంతంగా
## బైపాస్ సర్జరీ

**విజయనగరం, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్య నారాయణకు బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తయింది. హైదరాబాద్‌లోని స్టార్ గచ్చిబౌలి ఆస్పత్రిలో ఆయనకు శనివారం బైపాస్ సర్జరీ చేశారు. మూడురోజుల క్రితం ఆయన విశాఖ నుంచి నేరుగా హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆస్పత్రిలో చేరిన ఆయనకు ముందుగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించారు. అనంతరం శనివారం ఉదయం పది గంటలకు ప్రారంభమైన సర్జరీ సాయంత్రం నాలుగు గంటల వరకూ జరిగింది. మంత్రి బొత్సకు చేసిన బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తయిందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన సుమారు పదిహేను రోజుల పాటు ఆస్పత్రిలోనే విశ్రాంతి తీసుకుంటా రని, అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉంటారని పేర్కొన్నారు.

## ప్రైవేట్ బస్సు ఢీ

>> మృతి చెందాడు. మరో అరవైమందికి పైగా గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం వెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాల, వాణియంబాడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని తిరు పత్తూరు జిల్లా కలెక్టర్ భాస్కర్ పాండియన్, ఎస్పీ అల్బర్ట్ జాన్, వాణియంబాడి ఎమ్మెల్యే సెంథిల్ కుమార్‌లు పరిశీలించారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగ్రాతుల్ని పరామర్శించారు. వాణియం బాడి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 3వ స్థానంలో ఎపి

>> పెంచడం, ప్రజలతో సన్నిహితంగా ఉండటం ఉత్తమ ఫలితాలనిచ్చిందన్నారు. గుడ్ గవర్నెన్స్‌కు ఇదీ చక్కటీ ఉదహరణ అన్నారు. గ్రామ స్వరాజమే లక్ష్యంగా మౌలికసదుపాయాలు కల్పించి దేశానికే సిఎం ఆదర్శమయ్యారన్నారు. 15వేలకు పైగా గ్రామ సచివాలయాలు, 10,778 రైతు భరోసా కేంద్రాలు, 10032 విలేజ్ క్లినిక్‌లు, 542 అర్బన్ హెల్త్ కేర్ సెంటర్లు గ్రామ స్వరాజ్యంలో సిఎం జగన్‌తెచ్చిన పెనుమార్పులని ఆయన పేర్కొన్నారు.

## త్వరలో కమిటీ

>> ఒకరినొకరు పోటీ పడుతున్నట్లు నటిస్తు న్నారు. ఈ రెండూ అవినీతి పార్టీలే' అని చెప్పారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలు కలిసి అవినీతి చేస్తున్నారని, అవకాశవాద రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించింది, పార్లమెంట్ సెంట్రల్ హాలులో అంబే డ్కర్ చిత్రపటంకూడా కాంగ్రెస్ పార్టీ పెట్టలేద న్నారు. అంబేడ్కర్‌కు భారతరత్నకూడా ఇవ్వలేదని, మేం వచ్చాక అంబేడ్కర్ ఫోటో పెట్టామని, భారతరత్న ఇచ్చామన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 13-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య మ.2.57
విశాఖ రా.3.22, వ.ఉ.8.34-10.12
దు.మ.12.14-12.59
2) మ.2.30-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** మౌఖిక ఒప్పందాలు జరుగవలసిన చోట అగ్రిమెంట్స్ జరుగుతాయి. ధనలాభ సూచన.

**వృషభం :** నష్టం రావలసిన చోట నష్టం రాకపోవడం మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**మిథునం :** టెండర్స్, కాంట్రాక్టర్స్ లభిస్తాయి. ఫోన్ సంభాషణలు అధికంగా సాగిస్తారు.

**కర్కాటకం :** మీకు రావలసిన ధనం కొంత మేరకు చేతికందుతుంది. శుభవార్తలను వింటారు.

**సింహం :** ఇతరులకు మీరు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకుంటారు. వ్యాపారస్తులకు అనుకూలం.

**కన్య :** ప్రైవేటు సంబంధమైన లీజులు లైసెన్సులు పొడిగింపబడతాయి. బుద్ధిబలంతో వ్యవహరిస్తారు.

**తుల :** ఆత్మీయవర్గ సహాయ సహకారాలు లభిస్తాయి. ఇచ్చి పుచ్చుకోవడంలో జాగ్రత్తలు అవసరం.

**వృశ్చికం :** ప్రచార సాధనాల వల్ల పరోక్షంగా లాభపడతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు :** అందరి నుండి సలహాలు తీసుకుంటారు. మీ మనస్సుకు తోచిందే చేస్తారు. ధనలాభం.

**మకరం :** ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**కుంభం :** ఏ విధంగా సాగుతాయో అనుకున్న పనులు లాభించే విధంగా సానుకూల పడతాయి.

**మీనం :** నత్త నడకన ఉన్న పనులలో వేగం కనబడుతుంది. రాజకీయ సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

తేది : 12-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
చతుర్ధశి మ.2.46, స్వాతి రా.2.51
వ.ఉ.7.37-9.18
దు.సా.4.01-4.47
శుభసమయం లేదు,
స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** ఉన్నత విద్యాభ్యాసానికి మార్గాలు సుగమం అవుతాయి. ఉపాధి మార్గాలు కలిసి వస్తాయి.

**వృషభం :** సంగీత సాహిత్యాలపట్ల శ్రద్ధను కనబరుస్తారు. ఆలోచనలలో స్పష్టత ఏర్పడుతుంది. ధనలాభం

**మిథునం :** రాజకీయ వ్యాపార రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. ఆర్థికంగా బాగుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడుపుతారు. యోగా చేయండి.

**సింహం :** ఒకానొక విషయంలో మీది కేవలం భ్రాంతేనని తేలిపోతుంది. ధనలాభ సూచన.

**కన్య :** దైవదర్శనం చేసుకుంటారు. విదేశీయాన వ్యవహారాలు సానుకూల పడతాయి. దైవదర్శనం

**తుల :** కఠినమైన మనస్తత్వం కలిగిన వారితో కలిసి పనిచేయవలసి వస్తుంది.

**వృశ్చికం :** అందరిలోనూ ప్రత్యేకతను సాధించుకోవాలనే మీ కోరిక నేడు నెరవేరే సూచనలున్నాయి.

**ధనుస్సు :** పరోపకార బుద్ధి కలిగి ఉండటం వలన మీ ఔన్నత్యం మరింతగా పెంపొందుతుంది.

**మకరం :** అలంకారసంబంధమైన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. శుభవార్తాశ్రవణం

**కుంభం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు. వాహన యోగం.

**మీనం :** క్రయవిక్రయాలలో లబ్ధిని పొందుతారు. బంధుమిత్రుల ప్రశంసలను అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రమోహన్ మృతికి గవర్నర్, సీఎం జగన్ సంతాపం

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్, సీఎం జగన్‌లు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. తెలుగులో అత్యధిక చిత్రాల్లో నటించిన చంద్రమోహన్ నటనకు నిర్వచమని ఏపీ గవర్నర్ రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఆయన మరణం చలనచిత్ర రంగానికి తీరని లోటన్నారు. సీఎం జగన్ వై వేదిక చంద్రమోహన్ ఆకస్మిక మృతిపై ట్వీట్ చేస్తూ ఇది ఆశనిపాతమన్నారు. 1000 వరకు చలనచిత్రాల్లో నటించిన చంద్రమోహన్ గొప్ప నటుడన్నారు. తెలుగులో ఇటువంటి నవరసాలను పండించగలిగిన నటుడు లేడంటే జీర్ణించుకోలేని పరిస్థితి అన్నారు. సమాచారశాఖ, సినిమాటోగ్రఫి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాల్ కృష్ణ చంద్రమోహన్ మృతి పట్ల తీరని లోటన్నారు. చంద్రమోహన్ మృతిపట్ల మంత్రులు ఆర్కే రోజా, జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపం తెలిపారు.

# ఒంటరిగా వెళ్లాను!

## పోలీసులు అడ్డుకోలేదు

## జనసేన, టిడిపి ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు

## డిసిసి అధ్యక్షుడు కామన ఫైర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** కేశవరం కుర్రవాని మెట్ట విషయం అటు వైసిపి, ఇటు టిడిపి, జనసేనలు హైడ్రామా చేస్తున్నారని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన మీడియా సభ్యులతో కేశవరం కుర్రవాని మెట్ట వద్దకు వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒక్కడినే ఒంటరిగా ఇక్కడికి వచ్చానని అయినా తనను పోలీసులు ఎవరూ అడ్డుకోలేద న్నారు. గత వారం రోజులుగా కేశవరం గ్రామంలో కుర్రవారి మెట్ట్టలో గ్రావెల్ దొపిడీ చేస్తున్నారన్నారు. రోజుకు 100 లారీలు గ్రావెల్ తవ్వకాలు జరిగి రవాణా జరుగుతుంటే కేవలం 20 లారీలు మాత్రమే జగనన్న కాలనీకి వెళు్తన్నాయని ఆయన వివరించారు. మిగిలిన 80 లారీలు జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయన్నారు. అక్కడ కాంట్రాక్టరు ఏర్పాటు చేసుకున్న చెక్‌పోస్టు సిబ్బందిని గ్రావెల్ తరలింపుపై ఆరా తీయగా 80 లారీలు చెల్లూరు గ్రామం తరలి వెళ్తున్నట్లు చెప్పారు. దీంతో ఆయన చెల్లూరు వెళ్ళి తనిఖీ చేశారు. అక్కడ కేవలం 28 లారీలు మాత్రమే అన్‌లోడ్ జరిగినట్లు తెలుస్తుందన్నారు. మిగిలిన 52 లారీలు ఎక్కడికి వెళ్లాయో అర్థం కాకుండా పోయందన్నారు. ఈ విధంగా రోజుకు లక్షలాది



రూపాయలు అక్రమంగా గడిసు్తన్నారని డిసిసి అధ్యక్షుడు వివరించారు. కేశవరం గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమ దొపిడీ అరికట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరానని ఆయన అన్నారు. ఇసుకమట్టి గ్రావెల్ దొపిడిలో ముగ్గ్గురు ఘనులే నని కామన వ్యాఖ్యానించారు.

ఎవరికి ఎవరు సాటికారని ముగ్గురు మహామేగాళ్ళని ఆయన అన్నారు. 2014 నుంచి నేటి వరకూ నియోజకవర్గంలో ఇసుక గ్రావెల్ మట్టి అక్రమ తవ్వకాలపై విచారణకు ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ విధంగా ప్రతీ ర్యాంపులోనూ ప్రతీ కొండపైన గుట్టపైన విచారణ జరిపితే మట్టిని ఇసుకను గ్రావెల్‌ను తిన్న వారెవరో ప్రజలకు విధితమవుతుం దన్నారు. కేశవరం నుండి గ్రావెల్ రవాణా చేసు్తన్న వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు చేసి ట్రాకింగ్ చేస్తే ఎక్కడ దిగుమతి జరుగుతుందో ప్రజలందరికీ తెలుస్తుందని పేర్కొన్నారు.

# కళ్యాణకట్టలో వేధింపులు మానుకోవాలి

## పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే పరిపాలన భవనం ముట్టడి: అఖిలపక్షంనేతలు



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించేందుకు కళ్యాణకట్టకు విచ్చేస్తుంటారు. వీరికి సేవలందిస్తున్న కల్యాణకట్టలోని క్షురకులను పలు రకాలుగా టిటిడి విజిలెన్స్ అధికారులు వేధిస్తుండటాన్ని కల్యాణకట్ట నాయీబ్రాహ్మణసంఘం, సిఐటియు తీవ్రంగా ఖండించింది. క్షురకులను ఇబ్బందిపెట్టడం, పలు రకాలుగా వేధింపులు మానుకోవాలని, కెఓడి పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే టిటిడి పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని పేర్కొన్నారు. కల్యాణకట్టలో క్షురకుల సమస్యలపై శనివారం తిరుపతి వేమనవిజ్ఞానకేంద్రంలో పలువురు వక్తలు రౌండ్‌టేబుల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తిరుమలలో పని చేసే కల్యాణకట్ట క్షురకులను టిటిడి అధికారులు, విజిలెన్స్ వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. కల్యాణకట్టలో 849మంది క్షురకులు పనిచేస్తున్నారని, కెఓడి పేరుతో 49మందికి డ్యూటీలు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడి బోర్డుసభ్యుడు యానాదయ్య మరికొందరు టిటిడి అధికారులకు అనుకూలంగా మాట్లాడటం దారుణమని విమర్శించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న ఈ రోజుల్లో మహిళలను చేతులతో తాకటం, బట్టలిప్పి తనిఖీ చేయడం సిగ్గుచేటని అన్నారు. క్షురకులను అదే పనిగా వేధిస్తున్నారని, దీన్ని మానుకోవాలన్నారు. తొలగించినపీస్‌రేట్ క్షురకులను విధుల్లోకి తీసుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే 21న ఆందోళన తీవ్రతరం చేస్తామని వక్తలు హెచ్చరించారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్మికుల, క్షురకుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి.నాగరాజు, శ్రీవారి కల్యాణకట్ట నాయీబ్రాహ్మణసంఘం కార్యదర్శి ప్రసాద్, రాష్ట్రపతి అవార్డుగ్రహీత రాధాదేవి, రాష్ట్ర క్షౌరవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగులప్ప, నాయీబ్రాహ్మణసంఘం నేతలు సదాశివం, బుజ్జి, రాము, సుధాకర్, సురేష్, శ్రీహరి, సుమతి, బాలసుబ్రమణ్యం, టి, సుబ్రమణ్యం, నాగవెంకటేశ్, వేణుగోపాల్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# బద్రినారాయణిగా పెద్దశేషవాహనంపై పద్మావతీదేవి



**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతికి సమీపంలోని తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారు కార్తీకబ్రహ్మోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం బద్రినారాయణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఏడుతలల పెద్దశేషవాహనంపై అమ్మవారిని ఆలయ అర్చకులు కొలువుదీర్చారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చి వాహనాన్ని ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. దేవలోకం వైకుంఠంలో ఆదిశేషుని శేషతల్పంపై కొలువుదీరిన వైనాన్ని గుర్తుచేస్తూ కార్తీక బ్రహ్మోత్సవాల్లో విహరించారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్‌గణేశ్, భక్తులు పాల్గొన్నారు. రాత్రి అమ్మవారు హంసవాహనంపై భక్తులను కటాక్షించారు.

# 13 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు : 15 వేల పాఠశాలలు విలీనం : ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు

**రాజవొమ్మంగి, నవంబర్ 11ప్రభాతవార్త:** రాష్ట్రంలో 13 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ ద్వితీయ జిల్లా కౌన్సిల్ సమావేశానికి వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 35 వేల ప్రాథమిక పాఠశాలల్లో 15 వేల పాఠశాలలు విలీనం చేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 11 పిఆర్సీ, ఏఐయర్లు, డిఏ, సరండర్ లీవులు కలిపి రూ.50 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు బకాయిలు ఉన్నాయన్నారు. ఆరేళ్ళుగా ఒక డియస్సీ కూడా వేయలేదన్నారు. యుపి స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్లు లేరన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులుతో బోధన చేయిస్తూ గొప్పగా చెబుతున్నారని ఆరోపించారు. అల్లూరి జిల్లాలో సబ్జక్టు టీచర్లు కొరత ఎక్కువగా ఉందన్నారు. పాఠశాల విద్యలో ఖాళీపోస్టులు ఎన్ని ఉన్నాయనే లెక్కలు సరిగా లేవన్నారు. సమగ్ర శిక్ష సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు లేవని వెల్లడించారు. కేంద్రప్రభుత్వ నూతన విద్యావిధానాన్ని రాష్ట్రం నెత్తన ఎత్తుకుని మోస్తుందన్నారు. పాఠశాలల భవనాలకు రంగులు, హంగులు తప్ప విద్యాప్రగతి లేదన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, అల్లూరి జిల్లా యుటిఎఫ్ అద్యక్షులు వై.విల్సన్‌బాబు, గౌరవ అద్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా సహ అద్యక్షురాలు ఎం.కవిత, జిల్లా సహాఅద్యక్షులు సి.హెచ్.నాగేశ్వరరావు, రాజవొమ్మంగి యంఇఒ.2 సూరయ్యరెడ్డి, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాద్యక్షులు అరుణ కుమారి, రాష్ట్రకౌన్సిలర్ మఠం ఉదయ్, సొర్లం రాజబాబు, హెచ్.ఎం గోపాలకృష్ణ, మండల యుటిఎఫ్ అద్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ పాల్గొన్నారు.





# నాణ్యతలో రాజీలేని ధోరణితో ఉత్పత్తులు

## సిఐఐ రాష్ట్రస్థాయి సదస్సులో వక్తలు

**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అనేక పేరెన్నికగల పరిశ్రమలు తమ ఉత్పత్తులనునాణ్యతతో కూడినవి తయారుచేసి, వినియోదారులకు అందించడంలో ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతను ఉనికిపుచ్చుకుని ముందుకు వెళుతున్నాయని పలువురు వక్తలు తెలిపారు. పలు పరిశ్రమాలు, వ్యాపారవేత్తలు తమ ఉత్పత్తుల తయారీలో పాటిస్తున్న నాణ్యతప్రమాణాలపై సిఐఐ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో రాష్ట్రస్థాయి 2023 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అపోలో టైర్స్ సంస్థ మొదటి స్థానం, శేషాద్రి క్వాలిటీ సర్కిల్ టీమ్ ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ సంస్థ రెండవస్థానం, అమరరాజా ఎనర్జీ, మొబిలిటీ లిమిటెడ్ మూడవస్థానంలో నిలిచాయి.

# గోదావరి వంతెన మరమ్మతుల పనులను పరిశీలించిన: కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త:** రాజమండ్రి రోడ్ కం రైలు వంతెన రహదారి మార్గంలో నిర్దేశించిన విధంగా వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం గోదావరి వంతెనపై చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి అధికారులు ఉదయం 9గంటల నుంచి గోదావరి వంతెన నుంచి వాహనాలను అనుమతించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత జరిగిన మరమ్మత్తు పనుల వివరాలపై సమాచారం తెల్సుకున్నారు. తదుపరి వంతెన రహదారి నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్లు వద్ద అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. లైట్ వెయిట్ వాహనాలు, మోటార్ సైకిళ్ళు, కార్లుతో పాటు లగేజీ గ్యారేజ్ లేని ఎపిఎస్ ఆర్టీసీ, టిఎస్ ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులేను అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా సంస్థలకు, డిపో మేనేజర్‌లకు ముందస్తు సమాచారం అందజేయాలని మాధవీలత పేర్కొన్నారు. రహదారి



మరమ్మతుల నేపథ్యంలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసు్తన్నారని అధికారులు తెలిపారు. చాగల్లుకి చెందిన చిరుద్యోగి సిహెచ్ జానీ మాట్లాడుతూ నెల పదిహను రోజుల పాటు మరమ్మతుల కోసం వాహనాలు ట్రాఫిక్ నియంత్రణ పాటించి, నేడు వాహనాల ట్రాఫిక్ అనుమతించడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరమ్మతు అనంతరం ప్రయాణం చాలా బాగుందని మెచ్చుకున్నారు. గతంలో గోతుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కానీ ఈ రోజు వంతెనపై ప్రయాణం చాలా బాగుందని తెలియజేశారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి డిఈ బివివి మధుసుధన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## నేడు గోవిందుని ఆలయంలో దీపావళి ఆస్థానం

**తిరుమల, నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం (నేడు)దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయం లోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. నేటి ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్ర దీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటా క్షిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మో త్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

### 17న నాగులచవితి

### ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ

కార్తీకమాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గవరోజు నాగులచవితి వేడుకలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసు కుని ఆలయ మాఢవీధుల్లో విహరించనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాధునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలసి విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 17వ తేదీ శుక్రవారం రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు పెద్దశేషవాహనం సేవ జరగనుంది.



## సిరులతల్లికి విశేష స్నపనతిరుమంజనం

**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో శనివారం మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవమూర్తికి విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయంలోని కృష్ణ స్వామి ముఖమండపంలో ప్రత్యేకంగా ఫలపు ష్పాలతో అలంకరించిన మండపంలో పాం చరాత్ర ఆగమశాస్త్రంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. కంకణభట్టర్ మణికంఠస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. ముందుగా విశ్వక్సేనా రాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర ,వ్యజన దర్పణాది నైవేద్యం ,ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, చం దనంతో స్నపనం నిర్వహించారు. శంఖ ధార, చక్రదార, సహస్రధార, మహాకుంభా భిషుకాలను జరిపించారు. **విశేషంగా ఏడురకాల మాలలు:** పద్మావతి అమ్మవారి తొలిస్నపన తిరు మం జనానికి తైత్తరీయ ఉపనిషత్తు, పురుష సూక్తం, శ్రీప్రశ్న సంహిత మంత్రాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కోక్రతువులో ఒక మాల లెక్కన ఏడు రకాల మాలలు అమ్మవారికి అలంకరిం చారు. గుమ్మడి గింజలు, గోల్డ్‌గ్రేప్స్, స్వీట్‌కార్న్, సంపంగి, వృచి, పింక్‌రోజ్ పెటల్స్, తామరపూల గింజలు, తులసి, రంగురాళ్ళతో కూడిన రోజామాలలు అమ్మవారికి అలంకరిం చారు.


**CSB Bank**

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal https://gold.samil.in on 20th November 2023 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 09-11-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | GUNTUR | RAVELA SYAM | 1435180 | 1 | 165116.9 | 35.6 |
| 2 | GUNTUR | KURUGUNTLA SURESH BABU KURAGUNTLA | 1435652 | 2 | 336845.24 | 72.8 |
| 3 | GUNTUR | PULIVARTHI LAKSHMI | 1436991 | 3 | 1290857.44 | 295 |
| 4 | GUNTUR | PAPPULA SWATHI | 2762584 | 1 | 2130004.87 | 496 |
| 5 | GUNTUR | PAPPULA PADMA | 3028962 | 1 | 2332803.73 | 586 |
| 6 | GUNTUR | BONTHU SIVA JYOTHI | 3056500 | 1 | 116095.62 | 25.1 |
| 7 | GUNTUR | KUNAM SUBBARAMI REDDY | 3265395 | 2 | 512188.6 | 114.9 |
| 8 | GUNTUR | KOMMAREDDY SANTHI KUMARI REDDY | 3290059 | 1 | 1776446.09 | 388.9 |
| 9 | GUNTUR | PARUCHURI VENKATESWARA RAO | 3342605 | 4 | 1608893.88 | 382.2 |
| 10 | GUNTUR | YAMPARALA ANKAMMARAO | 3974595 | 2 | 303937.71 | 66.2 |
| 11 | GUNTUR | MARASU VENKATESWARLU | 4102355 | 1 | 139939.01 | 31.7 |
| 12 | GUNTUR | PERLI VIJAY | 4116871 | 1 | 401032.5 | 92.3 |
| 13 | GUNTUR | TATIKONDA SAMBASIVARAO T | 4126653 | 1 | 424439.39 | 91.8 |
| 14 | GUNTUR | KOTALA SWATHI | 4138655 | 1 | 291712.52 | 63.1 |
| 15 | GUNTUR | SHAIK ABDUL RABBAN | 4145979 | 1 | 1027126.64 | 243.5 |
| 16 | GUNTUR | SYAMALA SUDHAKAR REDDY | 4153113 | 1 | 1501796.39 | 350 |
| 17 | GUNTUR | SYAMALA SAMBIREDDY S | 4191531 | 1 | 2030936.92 | 473 |
| 18 | GUNTUR | KULLARI RAGADEEPA | 4220925 | 3 | 1782685.78 | 386 |
| 19 | GUNTUR | BATHINI CHANDRA CHANDRA BABJI | 4244992 | 3 | 445141.41 | 103.5 |
| 20 | GUNTUR | ONTEDDU RAMA CHANDRA REDDY | 4283794 | 1 | 173051.78 | 37.8 |
| 21 | GUNTUR | BHAVANAM NAVYA | 4314998 | 1 | 867512.57 | 187.5 |
| 22 | GUNTUR | SREEDHARLA SUDHA | 4325744 | 1 | 186604.49 | 45 |
| 23 | GUNTUR | UPPADA BHAGYALAKSHMI | 4422054 | 1 | 458757.22 | 99 |
| 24 | GUNTUR | SHAIK NAGUR | 7153753 | 1 | 110364.83 | 25 |
| 25 | GUNTUR | SHAIK GUDU BASHA | 7249737 | 1 | 121762.07 | 28 |
| 26 | GUNTUR | SHAIK MAHAMMAD KHASIM | 7259374 | 1 | 125321.54 | 38.5 |
| 27 | GUNTUR | SURREDDY KOTIREDDY | 7281444 | 1 | 1340265.06 | 309.5 |
| 28 | GUNTUR | ANKIREDDY AMARA SRINIVASARAO | 7405485 | 3 | 502907.77 | 108.8 |
| 29 | GUNTUR | BAKKI RANJIT KUMAR | 7462531 | 2 | 664752.09 | 143.2 |
| 30 | GUNTUR | ALLAMSETTY KAMALA KAVYA | 7484486 | 2 | 440497.9 | 95.4 |
| 31 | GUNTUR | PULLAGURA SRI CHAND KRISHNA TEJA | 7501781 | 1 | 554336.44 | 120 |
| 32 | GUNTUR | CHAVALI SIREESHA | 7518101 | 1 | 100911.47 | 21.8 |
| 33 | GUNTUR | GUDE BHAGYALAKSHMI | 7580917 | 1 | 898252.96 | 195 |
| 34 | GUNTUR | NIMMALA SIRISHA | 7584989 | 1 | 43408.94 | 9.3 |
| 35 | GUNTUR | SHAKIL AHMED | 7586572 | 1 | 434750.76 | 94.2 |
| 36 | GUNTUR | PAPPU NARESH | 7607653 | 2 | 4210771.44 | 1025.5 |
| 37 | GUNTUR | KETHAVARAPU KIRAN | 7608324 | 1 | 96595.87 | 21 |
| 38 | GUNTUR | VEMAVARAPU SRINIVASA RAO | 7672714 | 1 | 71253.92 | 15.5 |
| 39 | GUNTUR | CHIRALA SRINIVASA RAO | 7678103 | 1 | 33281.05 | 7.2 |
| 40 | GUNTUR | PASUPULETI LURDHAMMA | 7685559 | 1 | 196512.89 | 42.6 |
| 41 | GUNTUR | GANDU SIVANAGU | 7694546 | 1 | 68161.25 | 14.8 |
| 42 | GUNTUR | PILLI DWARAKA RAO | 7701204 | 1 | 420356.27 | 97.8 |
| 43 | GUNTUR | KONDAVEETI DATTATREYULU | 7702703 | 1 | 74191.63 | 16 |
| 44 | CHILAKALURIPETA | MARUBOYANA NAGA RAJU | 4571627 | 1 | 69710.93 | 15 |
| 45 | CHILAKALURIPETA | SHAIK ALLA BAKSHHU | 4595813 | 1 | 97973.09 | 21.21 |
| 46 | CHILAKALURIPETA | MANGAMURI RAJESWRI | 4601971 | 1 | 104475.47 | 22.5 |
| 47 | CHILAKALURIPETA | GOPATHOTI SRAVANTHI | 4602942 | 1 | 70526.5 | 15.2 |
| 48 | CHILAKALURIPETA | KONDAMUDI SUMATHI | 4617882 | 1 | 149468.02 | 32.2 |
| 49 | CHILAKALURIPETA | SHAIK ASHA | 4620926 | 1 | 26757.28 | 7.5 |
| 50 | CHILAKALURIPETA | POTURAJU SIVA KRISHNA | 7640158 | 1 | 103252.11 | 22.3 |
| 51 | CHILAKALURIPETA | SHAIK ARIF | 7654714 | 1 | 34246.15 | 7.4 |
| 52 | CHILAKALURIPETA | KALAGOTLA NOORJAHAN | 7682041 | 1 | 994125.11 | 214.8 |
| 53 | CHILAKALURIPETA | POTHURAJU MALLESWARA RAO | 7686111 | 1 | 129409.58 | 28 |
| 54 | CHILAKALURIPETA | TULLURI RAJIYA | 7686957 | 5 | 2481215.74 | 537.1 |
| 55 | CHILAKALURIPETA | GOPIDESI HANUMANTHA RAO | 7695025 | 1 | 496532.27 | 107.9 |
| 56 | CHILAKALURIPETA | JAKKULA MARIYADASU | 7700213 | 1 | 228385.1 | 49.2 |
| 57 | ISUKAPALLE | SHEK ABDUL SATTAR | 7655060 | 1 | 596503.14 | 129 |
| 58 | ISUKAPALLE | KOKKILIGADDA VENKATA RAJU | 7679628 | 1 | 111117.19 | 24 |
| 59 | ISUKAPALLE | KOKKILIGADDA SRINIVAS | 7681357 | 1 | 250066.53 | 54.1 |
| 60 | ISUKAPALLE | TODETI RAVI KIRAN | 7683884 | 1 | 29690.11 | 6.4 |
| 61 | ISUKAPALLE | SANGAPU GOPI | 7686531 | 1 | 188670.39 | 40.8 |
| 62 | ISUKAPALLE | SHAIK ABDUL JABEER | 7687197 | 1 | 70433.06 | 15.3 |
| 63 | ISUKAPALLE | KANCHARLA KARTEEK | 7689541 | 1 | 101226.78 | 21.8 |
| 64 | ISUKAPALLE | MONDAY KIRAN KUMAR | 7691745 | 1 | 41902.68 | 9.1 |
| 65 | ISUKAPALLE | YOGESWARI KODALI | 7692862 | 1 | 142031.24 | 30.8 |
| 66 | ISUKAPALLE | KANAPARTHI VEERASWAMI | 7694997 | 2 | 288387.11 | 62.7 |
| 67 | ISUKAPALLE | DURUBANDA NAGARJUNA | 7695851 | 1 | 43764.67 | 9.45 |
| 68 | ISUKAPALLE | SHAIK KHAJAVALI | 7696717 | 1 | 151234.28 | 32.9 |
| 69 | ISUKAPALLE | PAMIDIPAMULA VENKATA VIJAY | 7696793 | 1 | 659354.42 | 142.7 |
| 70 | ISUKAPALLE | KANNA MANIKANTA | 7699519 | 1 | 729773.73 | 157.3 |
| 71 | ISUKAPALLE | KARRA RAVIKUMAR | 7699945 | 1 | 89524.7 | 19.3 |
| 72 | ISUKAPALLE | KANNA VEERA RAJU | 7700389 | 1 | 569786.27 | 122.8 |
| 73 | ISUKAPALLE | KUCHIPUDI RAJU | 7700437 | 1 | 91949.53 | 19.8 |
| 74 | ISUKAPALLE | YARRAMSETTY CHANDANA | 7701288 | 2 | 56111.07 | 12.1 |
| 75 | ISUKAPALLE | BUSSA RAJESH | 7703297 | 1 | 44015.38 | 9.5 |
| 76 | ISUKAPALLE | SANGAPU SRILAKSHMI SUJATHA | 7706265 | 1 | 174510.68 | 37.8 |
| 77 | KARLAPALEM | JANGA JYOTHIPRASAD | 4606372 | 2 | 398990.64 | 86.7 |
| 78 | KARLAPALEM | MALLARAPU RAJU | 7672097 | 1 | 17106.65 | 3.7 |
| 79 | KARLAPALEM | MANUKONDA VAMSI | 7673642 | 1 | 14382.92 | 3.1 |
| 80 | KARLAPALEM | PITTU CHANDRASEKHARREDDY | 7675423 | 1 | 11077.57 | 2.4 |
| 81 | KARLAPALEM | ATLA HARIKRISHNA REDDY | 7677562 | 1 | 24951.39 | 5.4 |
| 82 | KARLAPALEM | MARADANI RAVIVARMA | 7681243 | 1 | 316156.2 | 69.4 |
| 83 | KARLAPALEM | KUNCHALA NAGA MANIKANTA REDDY | 7684187 | 1 | 84507.96 | 18.2 |
| 84 | KARLAPALEM | CHIRALA BRAHMANANDA REDDY | 7686593 | 5 | 793734.32 | 171.5 |
| 85 | KARLAPALEM | MASIPOGU SWARUPA RANI | 7687391 | 1 | 115918.78 | 25 |
| 86 | KARLAPALEM | PANUGANTI HARANADH BABU | 7688076 | 2 | 410771.61 | 89.9 |
| 87 | KARLAPALEM | SHAIK FARJANA | 7689120 | 1 | 99280.32 | 26.1 |
| 88 | KARLAPALEM | DABBAKUTI SIVAIAH | 7692735 | 2 | 252641.8 | 54.9 |
| 89 | KARLAPALEM | SHAIK SALEEMA | 7692939 | 1 | 25828.32 | 5.6 |
| 90 | KARLAPALEM | DANDU VENKATA RAJU | 7694620 | 2 | 992174.31 | 215.7 |
| 91 | KARLAPALEM | UPPARATLA PUTLAMMA | 7695177 | 2 | 203765.32 | 44.37 |
| 92 | KARLAPALEM | AKKALA VARALAXMI | 7695326 | 1 | 252095.06 | 54.8 |
| 93 | KARLAPALEM | AGISETTI NAGAMALLESWARI | 7696217 | 1 | 142559.41 | 31 |
| 94 | KARLAPALEM | MALLARAPU UMA MAHESWARAO | 7696494 | 1 | 168819.79 | 36.7 |
| 95 | KARLAPALEM | UPPARATLA URLAIAH | 7699278 | 1 | 111469.78 | 24.3 |
| 96 | KARLAPALEM | NAGAMMA GAVINI | 7701421 | 1 | 229301.11 | 52.8 |
| 97 | KARLAPALEM | VISSA DHANALAKSHMI | 7702446 | 1 | 23671.41 | 5.15 |
| 98 | KARLAPALEM | MARPU SUDHAKAR | 7703176 | 2 | 169731.18 | 37.1 |
| 99 | KARLAPALEM | KATTI VARAPRASAD | 7703346 | 1 | 155661.03 | 34 |
| 100 | KARLAPALEM | GUDURU SRUJANA KUMARI | 7705955 | 1 | 41256.73 | 9 |
| 101 | RAVIPADU | JADA GIRIDHAR | 4603226 | 4 | 689333.64 | 148.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

GUNTUR | 12 November 2023

నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కాగా,10వ తేదీన ముగిసింది. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా ఈనెల 15వరకు ఉప సంహరణకు గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన,నామినేషన్ల ఉపసంహరణ,తర్వాత అభ్యర్థులు ఎంతమంది బరిలో ఉన్నారో తేల నుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులుకలిపి2,644 నామినేషన్లు దాఖలుచేశారు.బిఆర్ఎస్ తరపునముఖ్యమంత్రి కెసిఆర్ 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాలు పూర్తి చేశారు. బహిరంగ సభలన్నింటిలోనూ పాల్గొన్నారు.దీపావళిపండుగ తర్వాత రెండో విడత ప్రచారానికి షెడ్యూల్ కూడా విడుదల చేశారు. ఇందులో మరో 42 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు.అదీగాక బిఆర్ఎస్ అభ్యర్థుల మద్దతుగా మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావు చెరొక50 స్థానాల్లో ప్రచారంచేశారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ కూడా ప్రచారహోరు చేపట్టింది.రాష్ట్రంలో సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ,రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ ఎన్నికలప్రచారం చేస్తున్నారు.ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలప్రచారాలు ఉండటంతోకాంగ్రెస్ అగ్రనేతలు అక్కడికి వెళ్లి వస్తున్నారు. 15వ తేదీనుంచి 28వరకు కాంగ్రెస్‌అగ్రనేతలు రాష్ట్రంలోనే మకాంవేయనున్నారు. బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంచేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగారు. తాజాగా హైదరాబాద్‌లో బిజెపి బీసీ ఆత్మగౌరవ సభకు హాజరై బిజెపి అధికారంలోకి వస్తే బీసీని సిఎం చేస్తామని హామీఇచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ శనివారంనాడు పరేడ్‌గ్రౌండ్స్‌లో మాదిగల ఉపకులాల విశ్వరూపబహిరంగసభకు హాజరైప్రసంగించారు.ఎస్సీలలో ఏబీసీడి వర్గీకరణకుమద్దతు పలికారు.ఇదే సమయంలో కేంద్రహోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపిజాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా, పలువురు కేంద్రమంత్రులు,పలురాష్ట్రాల ముఖ్యమంత్రులుతెలంగాణ రాష్ట్రానికివచ్చి బిజెపిఅభ్యర్థులకుమద్దతుగా ఎన్నికలప్రచారం చేస్తున్నారు.

# జోరందుకున్న ఎన్నికల ప్రచార హోరు

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు మరో 18రోజులే గడువు ఉంది. కీలకమైన నామినేషన్ల దాఖలు ఘట్టం ముగియడంతో ఎన్నికల ప్రచారహోరు మరింత జోరందుకోనుంది. ఏకాదశి సందర్భంగా గురువారం ప్రధాన పార్టీలకు చెందిన చాలామంది అభ్యర్థులు (1133 మంది) నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరిరోజు భారీగా (శుక్రవారం ఒక్కరోజే 2327మంది) నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు. మొత్తం ఇప్పటివరకు 4355 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉద్ధండులైన వారు నామినేషన్లు వేయకపోవడం ఈసారి ఎన్నికల్లో చెప్పుకోదగ్గ విశేషం. మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గీతారెడ్డి, నాగం జనార్ధనరెడ్డి,చిన్నారెడ్డి,మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల బరి నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్నారు.ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నుంచి టీపీసీసీ చీఫ్ ఎ. రేవంత్ రెడ్డి కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో కేసీఆర్‌ను ఢీ కొంటున్నారు. బీఎస్పీచీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నుంచి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి, సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి బరిలో ఉండగా, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ కేసీఆర్ పోటీలో ఉన్న గజ్వేల్‌తో పాటు హుజూరాబాద్ నుంచి రంగంలో ఉన్నారు. కాంగ్రెస్,బిజెపి, బిఎస్పీ పార్టీలలో చివరి వరకు బీఫాంల విషయంలో స్పష్టత లేక కార్యకర్తలు,నేతల్లో గందరగోళం నెలకొంది. నామినేషన్ల చివరిరోజు చిత్రవిచిత్రాలు జరిగాయి. టికెట్లు ప్రకటించిన పలువురు అభ్యర్థులకు బి ఫామ్‌లు దక్కలేదు. టిక్కెట్టు దక్కినప్పటికి మరికొందరు అభ్యర్థులు బరిలో నుంచి తప్పుకున్నారు. సొంతపార్టీ టిక్కెట్టు దక్కని వారు అప్పటికప్పుడు ఇతర పార్టీల నుంచి బి ఫామ్‌లు తీసుకొని పోటీలో నిలబడటం ఇంకోవిశేషం. టిక్కెట్లు దక్కుతాయనే భరోసా ఉన్నప్పటికీ రాకపోవడంతో పలువురు అభ్యర్థులు కంటతడి పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేతపార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి టికెట్ ప్రకటించి తూడి మేఘారెడ్డికి బీ ఫాం అందజేశారు. అలాగే, వనపర్తి బీజేపీ టికెట్ ఆర్టీసీ నేత అశ్వత్థామ రెడ్డికి ప్రకటించారు. కానీ చివరి క్షణంలో ఆయనను తప్పించి అనుగ్నారెడ్డికి ఇచ్చారు. అలంపూర్ బీజేపీ టికెట్‌ను తొలుత మేరమ్మకు ప్రకటించి ఆ తరువాత రాజగోపాల్‌కు బీ ఫాం ఇచ్చారు.బెల్లంపల్లి టికెట్‌ను మాజీఎమ్మెల్యే శ్రీదేవికి కేటాయించారు. బీజేపీ అధిష్టానం మనసు మార్చు



కుని కొయ్యల ఏమాజీకి బీఫాం ఇచ్చారు. తర్వాత ఆ వెంటనే మళ్లీ శ్రీదేవినే పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. వేములవాడ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తొలుత ఈటల రాజేందర్ వర్గానికి చెందిన తులఉమను ప్రకటించారు. కానీ,నామినేషన్ల దాఖలుకు చివరి రోజయిన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తనయుడు వికాస్ రావుకు బీఫాం అందించి ఖంగు తినిపించారు. అదే విధంగా సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని పటేల్ రమేశ్‌రెడ్డి ఆశించారు. కానీ, అధిష్టానం మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కేటాయించడంతో రమేశ్‌రెడ్డితో పాటుమొత్తం కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించింది. పటాన్‌చెరు కాంగ్రెస్ టికెట్‌ను నీలం మధుకు ప్రకటించారు. కానీ, అక్కడ బీ ఫాం మాత్రం కాట శ్రీనివాసగౌడ్‌కు ఇచ్చారు. దీంతో నీలం మధు అప్పటికప్పుడు బీఎస్పీలో చేరి నామినేషన్ వేయడం విశేషం.మరోవైపు ఇందుకు భిన్నంగా టికెట్లు దక్కించుకుని స్వచ్ఛందంగా ఇతర నేతలకు బీ ఫాంలు ఇప్పించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీసురేశ్‌షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ టికెట్ ప్రకటించగా, ఆయన మాత్రం తనకు టికెట్ వద్దు బాబోయ్ అంటూ మరోనేత పట్లోళ్ల సంజీవరెడ్డికి బీఫాం ఇప్పించి త్యాగంచేశారు. అదేవిధంగా ఇంకో త్యాగధనుడు కూడా ఉన్నారు. చాంద్రాయణగుట్ట బీజేపీ టికెట్ ఊరడి సత్యనారాయణకు ఇవ్వగా పలుకారణాలవల్ల ఆయన తప్పుకుని కె.మహేందర్‌కు టికెట్ ఇప్పించారు. సంగారెడ్డి టికెట్‌ను ముందుగా బీజేపీ నుంచి రాజేశ్వర్ దేశ్‌పాండేకు ప్రకటించారు. కానీ, బీ ఫాం మాత్రం పులిమామిడి రాజుకు కేటాయించారు. తనకు సీటు ఇచ్చి బీఫాం ఇవ్వకపోవడంతో పార్టీ అధిష్టానంపై దేశ్‌పాండే ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి కన్నీరు పెట్టుకున్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్‌తోపాటు కామారెడ్డిలో పోటీ చేస్తున్నారు. ఈ మేరకు కామారెడ్డిలో నామినేషన్ల ఆఖరు రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పార్టీ నేతలతో కలిసి విఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్‌పత్రాలు అందజేశారు. పిసిసి అధ్యక్షుడి నామినేషన్ సందర్భంగా కామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీర్యాలీ నిర్వహించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి విఆర్వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మెదక్‌జిల్లా నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. నర్సాపూర్‌లో రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి అభివృద్ధి కొనసాగాలంటే కారుకు ఓటేయాలని కోరారు.యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న గొంగిడి సునీత... ఆలేరులో బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాస్యం వినయ్‌భాస్కర్... వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామపత్రాలు దాఖలు చేశారు. గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి సరిత నామినేషన్లు వేశారు. రంగారెడ్డిజిల్లా మహేశ్వరం అభ్యర్థి మంత్రిసబితాఇంద్రారెడ్డి నామినేషన్ సందర్భంగా భారీర్యాలీ నిర్వహించారు. ఖర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన సబిత,తీగల కృష్ణారెడ్డితో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ క్రమంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న మంత్రిప్రచారరథం దిగి వాహనాలను మళ్లించారు.నామినేషన్ గడువు ముగుస్తుండటంతో ఆమె వ్యక్తిగత సిబ్బంది దాఖలుచేశారు. సూర్యాపేటజిల్లా హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్‌నేతఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా మందుల సామేలు,కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి నామినేషన్ వేశారు.నల్లగొండ జిల్లా చండూరులో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థికోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నామినేషన్‌వేశారు. సనత్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థికోట నీలిమ నామినేషన్ సందర్భంగా మోండా మార్కెట్‌నుంచి సికింద్రాబాద్ మున్సిపల్ కార్యాలయంవరకు కాంగ్రెస్‌శ్రేణులు ర్యాలీ నిర్వహించారు.కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ దక్కకపోవటంతో ఆ పార్టీనేత జలగం వెంకట్‌రావుఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్‌నుంచి నామినేషన్ వేస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలో ఆపార్టీ కార్యకర్తలు భారీర్యాలీ నిర్వహించారు. శుక్రవారంనాడు బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ సిఎం కెసిఆర్ ఉదయంగజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డిలో నామినేషన్లు దాఖలు చేశారు.గజ్వేల్‌లో రెండుసెట్ల నామినేషన్లనుఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.కామారెడ్డిలో ఆర్డీవో కార్యాలయంలో కెసిఆర్ నామినేషన్ వేశారు. గురువారం ఉదయం సిరిసిల్లా జిల్లాకువ వెళ్లి సిరిసిల్ల అభ్యర్థిగా రాష్ట్రమంత్రి కెటిఆర్ నామినేషన్ దాఖలు చేశారు. సనత్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఎల్బీనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఈస్ట్‌జోన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలుచేశారు.సిద్ధిపేట బిఆర్ఎస్ అభ్యర్థిమంత్రి హరీశ్‌రావు నామినేషన్‌వేశారు.విద్యుత్‌శాఖ మంత్రిజగదీశ్‌రెడ్డిసూర్యాపేటలో నామినేషన్ వేశారు.నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నామినేషన్‌వేశారు.ఇటీవల ఎన్నికల ప్రచారంలో దుబ్బాక కత్తిపోటుకుగురై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు మంత్రి హరీశ్‌రావు సిద్ధిపేటలో నామినేషన్ దాఖలు చేశారు. ●

# సీట్ల కీచులాట!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలలో గెలుపు-ఓటమి సహజమే అయినా కొన్ని గెలుపులు, కొన్ని ఓటములు కొత్త వివాదాలను సృష్టిస్తుంటాయి. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనే తూకం వేయడంలో ఈ వివాదాలే ప్రధానపాత్ర పోషిస్తుంటాయి. మహారాష్ట్రలో గతవారం జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. ఎవరు గెలిచారు, ఎవరు ఓడారు అనేది పక్కన పెట్టి ఎవరికెన్ని సీట్లు వచ్చాయనే విషయంపై అక్కడ తగాదా నడుస్తోంది. అధికారులు చెప్పే మాటలను కూడా పట్టించుకోకుండా ఆయా పార్టీలు సవాళ్లు విసురుకోవడం ఆశ్చర్యం కలిగించే అంశం. సాధారణంగా ఏ పార్టీ బలం ఎంత? అని ప్రశ్నించుకున్నప్పుడు ఆ పార్టీలకు వచ్చిన సీట్లనే ప్రమాణంగా తీసుకొంటారు. ఓట్ల శాతం కంటె సీట్ల సంఖ్యకే ప్రాధాన్యమిస్తారు. ఒక్కొక్కసారి ఓట్ల శాతం అధికంగా కనిపించినా సీట్లు తక్కువగా వస్తాయి. ఓట్లశాతం తక్కువగా ఉన్నా సీట్లు అధికంగా రావడం కూడా ఒక్కొక్కసారి కనిపిస్తుంది. కానీ రెండుపార్టీలు ఒకే విధంగా ఒకే రకమైన ఓట్లు, సీట్లు పేర్కొనడంతో మహారాష్ట్రలో ఇప్పుడదో వివాదంగా మారింది. గతవారం జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో బిజెపి నాయకత్వంలోని 'మహా యుతి కూటమి' కాంగ్రెస్ నాయకత్వంలోని 'మహావికాస్ అఘడి' (ఎంవిఎ) ప్రధానంగా తలపడ్డాయి. మొత్తం 2359 గ్రామపంచాయతి సీట్లలో ఎంవైఎకు 1,138 రాగా, ఎంవిఎకు 1,312 సీట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అంటే మహా యుతికూటమి కంటె ఎంవిఎకు 174 సీట్లు ఎక్కువగా వచ్చాయన్న మాట. ఈ లెక్కల ప్రకారం కాంగ్రెస్ నాయకత్వంలోని ఎంవైఎదే మెజారిటీ అని చెప్పాలి. కానీ ఎక్కువ స్థానాలు లభించిన పార్టీగా కాంగ్రెస్ కంటె బిజెపి ముందు ఉండడంతో విజయం తమదే అని ఆ కూటమి ప్రకటించుకొంటోంది. బిజెపికి 743 సీట్లు రాగా కాంగ్రెస్‌కు 721 మాత్రమే వచ్చాయి. అయితే కూటమిగా కాంగ్రెస్ నాయకత్వంలోని ఎంవిఎకు వచ్చిన సీట్లే ఎక్కువ. దానితో ఇదొక కొత్త వివాదంగా మారింది. ముఖ్యమంత్రి షిండే నాయకత్వంలోని మహ యుతి కూటమిలో బిజెపి, శివసేన (షిండే వర్గం), ఎన్‌సిపి (అజిత్ పవార్‌వర్గం), శివసేన (యు బిటి) ప్రధానంగా ఉన్నాయి. షిండే నాయకత్వంలోని కూటమిలో బిజెపికి 743 సీట్లు రాగా, శివసేనకు 240 సీట్లు, అజిత్ ఎన్‌సిపికి 371 సీట్లు లభించాయి. కానీ బిజెపి గ్రూపు కాంగ్రెస్ గ్రూపులోని వివిధ పార్టీలకు చాలా తక్కువగా ఓట్లు వచ్చాయని చెబుతోంది. ప్రభుత్వం వారి చేతుల్లో ఉండడంతో వారు



ఏక్‌నాథ్ షిండే


చెప్పిందే ఫైనల్‌గా భావించాలని కూడా ఆ నాయకులు భావించడం గమనించవలసిన అంశం. వారి లెక్కల ప్రకారం శివసేనకు 102 సీట్లు, కాంగ్రెస్‌కు 167 సీట్లు, పవార్ ఎన్‌సిపికి 178 సీట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఈ లెక్కలను కాంగ్రెస్ పూర్తిగా తిరస్కరిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలు చూస్తుంటే రెండు కూటములు కూడా తమకే ఆధిక్యమని ఎవరికి తోచినట్లు వారు ప్రకటించడం కనిపిస్తుంది. 15 నెలల క్రితం ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని శివసేన-కాంగ్రెస్ కూటమి ప్రభు త్వాన్ని రెండుగా చీల్చినప్పుడు కొందరు ప్రాబల్యంగల ఎమ్మెల్యేలు షిండే వైపు రావడంతో థాకరే నాయకత్వంలోని శివసేన ఆ మేరకు బలహీనపడిందనే చెప్పాలి. ఆ చీలిక తర్వాత జరిగిన స్థానిక ఎన్నికలు ఇవే కావడంతో రెండు గ్రూపులు కూడా తమ సర్వశక్తులు సమీకరించి ఎన్నికల్లో తలపడ్డాయి. షిండే గ్రూపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే డిమాండ్ కూడా ఎక్కువే ఉంది. ఆ విషయం సుప్రీం కోర్టుకు ఎక్కింది కూడా. దీనిపై సుప్రీంకోర్టు స్పీకర్ నిర్ణయానికి వదిలివేస్తూ, త్వరగా తగిన నిర్ణయం తీసుకోవాలంటూ సూచన చేసింది. కానీ స్పీకర్ ఇంత వరకు నిర్ణయం తీసుకొనకపోవడంతో అది కూడా వివాదంగా మారింది. ఏ క్షణంలోనైనా స్పీకర్ నిర్ణయం తీసుకొని షిండే గ్రూపు ఎమ్మెల్యేలపై వేటు వేస్తే ప్రభుత్వం పడిపోవడం ఖాయం. ఆ ప్రమాదం లేకుండా ఉండేందుకే అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి గ్రూపును బిజెపి ఆకర్షించినట్లుగా కనిపిస్తుంది. అజిత్ గ్రూపు ఎంవైఎ కూటమిలోకి వచ్చినా గ్రామపంచాయతి ఎన్నికల్లో తగిన ప్రభావం చూపలేకపోయింది. కానీ ముఖ్యమంత్రి నాయకత్వంలోని శివసేన గ్రూపునకు కేవలం 102 సీట్లు మాత్రమే వచ్చాయి. కానీ అజిత్ శివసేనకు 371 సీట్లు రావడంతో తమ ఆధిక్యతను ఆ గ్రూపు బాహాటంగానే ప్రదర్శిస్తోంది. షిండే గ్రూపుపై అనర్హతవేటు పడితే అజిత్ శివసేన ఆ స్థానంలోకి రావచ్చని భావిస్తున్నారు. బిజెపి తర్వాత అజిత్ ఎన్‌సిపికే ఎక్కువ సీట్లు లభించినందున ముఖ్యమంత్రి అవకాశం కూడా ఆయనకే రావచ్చని తెలుస్తోంది. ఈ గ్రామపంచాయతి ఎన్నికలతో ఏ పార్టీ బలం ఏమిటో అందరికి అర్థమైంది గనుక త్వరలోనే పెను రాజకీయ మార్పులు సంభవించవచ్చని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఎలాంటి ప్రచారం చేసినా ఆధిక్యత తమదేననీ, పంచాయతి ఎన్నికలలో వచ్చిన ఫలితాలే త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కనిపిస్తాయనీ బిజెపి నేతలు అంటున్నారు. బిజెపి తప్పుడు లెక్కలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసగిస్తున్నదనీ, ఆధిక్యత తమదేననీ పిసిసి చీఫ్ నానాపటోల్ చెబుతున్నారు. ఫలితాలు వివాదాస్పదమైతే ప్రజలు సందిగ్ధానికి గురవుతారు గనుక, ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి అసలు గణాంకాలు వెల్లడి చేయవలసి ఉంది. ఎంవిఎ, ఎంవైఎ మధ్య ఉన్నపోరు అందరికి తెలిసినదే అయినా, ఈ విధమైన తగాదా మాత్రం అభిలషణీయం కాదని గ్రహించాలి. ●

# కొంత ఊరట!

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

పశ్చిమాసియాలో హమాస్-ఇజ్రాయెల్ మధ్య సాగుతున్న పోరు ప్రాంతీయ యుద్ధంగా పరిణమించకుండా ఆపలేమా? అమెరికాసహా పలు అగ్రరాజ్యాలు ప్రస్తుతం అహరహం ఈఅంశం మీదనే దృష్టిని కేంద్రీకరించాయి. అయితే ఈ యుద్ధాన్ని ఆపగలిగిన 'కీ' ఇప్పుడు హమాస్ వద్ద లేదు.నెతన్యాహు వద్దనే ఉంది. ఇప్పుడు వెనక్కి తగ్గితే, తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఒక్క ఆలోచనతోనే ఆయన ఈ యుద్ధాన్ని కొనసాగిస్తున్నట్లుగా కనిపిస్తుంది. నెల రోజుల క్రితం గాజామిలిటెంట్ల 'హమాస్' యుద్ధాన్ని ప్రారంభించిన నాటిపరిస్థితి వేరు, ఇప్పటి తీవ్రరూపం దాల్చిన పరిస్థితి వేరు. హమాస్, ఇజ్రాయెల్ దళాలు పోరును తీవ్రం చేసిన సమయంలోనే అంటే మూడు వారాల కిందట అగ్రరాజ్యాలు పూనుకొనిమధ్యవర్తిత్వం వహించి ఉంటే ఇంతటి హింసాత్మక పరిస్థితులు ఏర్పడి ఉండేవికాదేమో అనిపిస్తుంది.అమెరికా, బ్రిటన్ చైనా, రష్యా తొలుత చోద్యం చూశాయి. తర్వాత రెండు వైపులా ఎగదోశాయి. ఇప్పుడు విచారించి ప్రయోజనం లేదని తెలియడంతో నష్టనివారణ చర్యల ఆలోచిస్తున్నాయి.అయితే ఇప్పటికైనా మించిపోయింది లేదనే చెప్పాలి.జరగవలసిన అపారనష్టం జరిగిపోయింది.ఉభయ ప్రాంతాల్లోను ఎక్కడ చూసినా రక్తపు టేరులే, శిథిల భవనాలే. అందుకే కాబోలు! అమెరికా గతవారం కాస్తముందుకువచ్చి రోజుకు నాలుగు గంటలపాటు కాల్పుల విరమణ పాటించేలా ఇజ్రాయెల్‌ను ఒప్పించింది. వైట్‌హౌస్ ప్రతినిధి జాన్‌కిర్బి ఒకప్రకటన చేస్తూ రోజూ కొద్దిసేపు కాల్పులకు విరామం ఇవ్వడానికి నెతన్యాహు అంగీకరించారనీ,ఇది ఒక శుభసూచకమనీ అనడం గాజాప్రాంతీయులకు ఊరట కలిగించిందనే చెప్పాలి. అయితే ఈ ఒప్పందం అమలు జరుగుతుందా? అన్నది సందేహమే. ఎందుకంటే కిర్బి ఆ ప్రకటన చేసిన కొద్ది గంటలలోనే నెతన్యాహు ప్రతినిధి మరో ప్రకటన చేస్తూ తమసైన్యం నియంత్రణ పాటించాలంటే హమాస్ మిలిటెంట్లు ముందుగా బందీలందరిని విడుదల చేయాలని షరతు విధించారు. దీనిపై హమాస్ ప్రతిస్పందిస్తూ ఇజ్రాయెల్ వద్ద ఉన్న తమ బందీలను ముందుగా విడుదల చేయాలంటూ షరతు పెట్టారు.ఇప్పుడు విషయం బందీలవైపు వెళ్ల, కాల్పుల విరమణ పక్కకుమళ్లింది.ఈ పరిస్థితిలో పశ్చిమాసియాలో శాంతిగంటలు మోగుతాయా?అనే సందేహం కలుగుతోంది. ఉత్తర గాజాప్రాంతాన్ని ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే తమఅధీనంలోకి తీసుకొనడంతో,అక్కడఇంకా బతికి ఉన్నపౌరులు దక్షిణ గాజావైపు తరలిపోతున్నారు. నిజానికి అక్కడ కూడా సురక్షిత పరిస్థితి ఏమీ లేదు. ఉత్తరగాజాలో 80శాతం ఇళ్లు బాంబుదాడుల్లో నేలమట్టమైతే, దక్షిణ గాజాలో 45శాతం దాకా ధ్వంసమయ్యాయి.ఐక్యరాజ్యసమితి హ్యుమానిటేరియన్ కార్యాలయం ఉత్తర గాజాను 'భూమిపై నరకం'గా అభివర్ణించిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉన్నదో అర్థమవుతుంది. 'విరామం' ఇచ్చిన సమయంలో పౌరులు



బెంజిమెన్ నెతన్యాహు

దక్షిణ ప్రాంతానికి తరలిపోవచ్చనీ, బాంబుదాడులు ఆ సమయంలోజరగవనీ ఇజ్రాయెల్ అధికారులు ప్రకటించినప్పటికి, అది సక్రమంగా అమలు జరగడం లేదనే యుఎన్ అధికారులు పేర్కొంటున్నారు.పౌరులు దక్షిణ గాజాకు ప్రాణాలు అరచేతపెట్టుకొని పరుగులిడుతుండగా గత ఐదురోజుల్లో మూడుసార్లు బాంబులు పడ్డాయనీ,'విరామ' సమయంలో కూడా కొన్నిడజన్ల మంది మరణించారనీ వారుఅంటున్నారు. ఇక శిథిలాల కింద ఎన్నివేల మందిఉన్నారో అంతుచిక్కడంలేదు.అమెరికా మధ్యవర్తిత్వంలో కుదిరిన ఈ ఒప్పందం సరిగా అమలవుతున్నదో లేదో పర్యవేక్షించేవారు లేరు. అమెరికా ఒకసారి అటు,మరోసారి ఇటు మాట్లాడుతూ ఇజ్రాయెల్‌ను నొప్పించకుండా తప్పించుకొంటోంది. ఇది అదనుగా ఇరుగు పొరుగు దేశాల్లో మరికొన్ని మిలిటెంట్ గ్రూప్‌లు రెచ్చిపోవడం తాజాగా గమనించవలసిన అంశం. లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న మరో కీలక ఉగ్రసంస్థ హెజ్బుల్లా హమాస్ ఇజ్రాయెల్ సమరంలో తలదూర్చి కొత్త సమస్యలు సృష్టిస్తోంది. హమాస్‌కు మద్దతునిస్తున్నట్లుగా కనిపిస్తూ హెజ్బుల్లా రెచ్చిపోవడంతో ఇజ్రాయెల్ తన దళాలను లెబనాన్‌వైపు కూడా నడుపుతోంది.ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న హెజ్బుల్లా దళాలు ఇజ్రాయెల్‌లోకి కూడా ప్రవేశిస్తున్నాయి. సరిహద్దుల వద్ద జరిగిన పోరులో గత నాలుగు రోజుల్లో 60మంది మరణించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా సిరియాలోని మరోమిలిటెంట్ సంస్థతో కూడా ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నాయి. ఇలా యుద్ధాన్ని పెంచుకుంటూవెళ్తే అదిప్రాంతీయ యుద్ధంగాను, ఇంకా ముదిరితే ప్రపంచ యుద్ధంగా కూడా మారే ప్రమాదం కనిపిస్తోంది. రోజుకు నాలుగు గంటలు గాక, మూడు నాలుగు రోజులు వరుసగా కాల్పుల విమరణ పాటిస్తే పరిస్థితులు చాలావరకు అదుపులోకి వస్తాయని ఐక్యరాజ్యసమితి సూచిస్తోంది కానీ, దానిని పట్టించుకునే వారేలేరు.హమాస్‌మిలిటెంట్లు, దానిపై ఇజ్రాయెల్ ప్రతీకారచర్యల వద్ద పాలస్తీనాలోని మిగిలిన సాధారణ పౌరులు 'ఇంకా ఎందుకు ఇక్కడ ఉన్నామా?అని విచారిస్తున్నారు. దౌత్యపరంగా పాలస్తీనా, ఇజ్రాయెల్ అధినేతలు ముఖాముఖి చర్చలు జరపడం ఒక్కటే దీనికి సరైనపరిష్కారం.కానీ ఆ దిశగా జరుగుతున్నప్రయత్నాలేవీలేవు.పాలస్తీనా అథారిటీ అధీనంలోఉన్న వెస్ట్ బ్యాంకులో గాజాను తిరిగివిలీనంచేసి మొత్తం ప్రాంతాన్ని అబ్బాస్‌పర్యవేక్షణలోకి తేవాలనే ప్రతిపాదనకూడా ఉంది. ఇజ్రాయెల్‌కు హమాస్‌పైనే ఆగ్రహం కానీ అబ్బాస్‌పై కాదు.అందువల్ల ఆ ప్రతిపాదనకార్యరూపంలోకి వస్తే యుద్ధవిరమణకు అవకాశం ఏర్పడుతుంది. కనీసం ఈదిశగానైనా నెతన్యాహు ఆలోచించి అందుకు ఓరూట్ మ్యాప్‌ను రూపొందిస్తే పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్యమళ్లీ శాంతియుత పరిస్థితులు ఏర్పడవచ్చు. ఏదిఏమైనా బంతి ప్రస్తుతం నెతన్యాహు చేతిలోనే ఉంది. ఆయన తలుచుకొంటే మిగిలిన పాలస్తీనీయులైన ప్రాణాలు దక్కించుకొంటారు. ●

# ఊపిరిని ఉరికంబమెక్కిస్తున్న వాయుకాలుష్యం



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచం వివిధ రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చెందింది. సాంకేతిక పరిజ్ఞానం కొంగ్రొత్త పుంతలు తొక్కింది. సమాచార వ్యవస్థ విస్తృతంగా వ్యాప్తి చెందింది. విద్య, వైద్య ఆరోగ్యసదుపాయాలు అందరికీ అందుబాటులోకి వచ్చినా,వాటిని అందుకునే స్తోమత అందరికీ లేని మాట వాస్తవం. ముఖ్యంగా ప్రైవేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా, గగన కుసుమంలా మారిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. వైద్యరంగంలో ఎన్ని విప్లవాత్మక మార్పులొచ్చినా,వైద్యం శాఖోపశాఖలుగా విస్తరించినా, ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల సంఖ్య గణనీయంగా పెరిగినా, పెరిగిన ఆస్పత్రులతోపాటు రోగాలు కూడాపెరిగి, ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి.ఆర్థిక స్తోమత లేని వారు అరకొర వైద్యంతో ఆయువును అనంతవాయువుల్లో కలిపేస్తున్నారు.అయితే రోగాల సంఖ్య పెరగడానికి కారణమేమిటి?రోగాలకు చికిత్స అందించడం ఒక ఎత్తయితే రోగాలకుమూలకారణం అన్వేషించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం మరొక ఎత్తు. ప్రస్తుత రోగాలకు కారణమైన పరిస్థితులు అధ్యయనం చేసి, విశ్లేషిస్తే సకల సమస్యలకు వివిధ రోగాలకు మూలకారణం 'కాలుష్యం' అని అర్థమవుతుంది.ఇకనైనా మేల్కొనాలి. పర్యావరణ హితాన్ని కాంక్షించాలి. పర్యావరణానికి సకల జీవరాశుల మనుగడకు అత్యంత ప్రధానం. అలాంటి ప్రధానమైన పర్యావరణాన్ని మానవ దుష్కృత్యాలతో, స్వార్థ ప్రయోజనాల కోసం ప్రమాదంలో పడేయడం కూర్చున్న చెట్టు కొమ్మను నరుక్కోవడమే.కాలుష్యం పర్యావరణాన్ని ఛిద్రం చేస్తున్నది. కాలుష్య కారకాలవలన అనారోగ్య సమస్యలుఏర్పడుతున్నాయి.వాయుకాలుష్యం, జలకాలుష్యం జనజీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ముఖ్యంగా వాయుకాలుష్యం వలన అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ వంటి వాయువులు వాతావరణంలో పరిమితిని దాటి పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదలకు కార్బన్ డై ఆక్సైడ్ ప్రధాన కారణమవుతున్నది. బొగ్గు, సహజ వాయువు, చమురు వంటి శిలాజ ఇంధనాల వలన వివిధ జీవ వ్యర్థ పదార్థాల వలన సిమెంట్ పరిశ్రమ, విద్యుత్ ఉత్పత్తివలన, రవాణాకు వినియోగిస్తున్న వాహనాల నుండి వెలువడుతున్న హానికరమైన పదార్థాల వలన గాలి కాలుష్యం పెరిగిపోతున్నది. మిథేన్ నైట్రస్ ఆక్సైడ్, హైడ్రోక్లోరో ఫ్లోరో కార్బన్స్, హైడ్రోఫ్లోరో కార్బన్స్ వంటి గ్రీన్‌హౌస్‌వాయువుల వలన వాతావరణంలో తీవ్ర పరిణామాలు సంభవిస్తున్నాయి.రిఫ్రిజరేటర్లు ఎయిర్ కండిషనర్ల నుండి వెలువడే ఫ్లోరినేటెడ్ వాయువుల అత్యంత శక్తివంతమైన హరిత గృహవాయువులు. ఇవి వాయుకాలుష్యకారకాలు. మానవ జీవితంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. పరిశ్రమల నుండి, శిలాజ ఇంధనాల నుండి వెలువడుతున్న రసాయన కారకాలు వాయుకాలుష్యానికి కారణభూతమవుతున్నాయి. ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులు, గుండె సంబంధిత సమస్యలు, చర్మవ్యాధులు, కేన్సర్ వంటి రోగాలు, వాయుకాలుష్యం వలన తలెత్తుతున్నాయి.ఆస్తమా, బ్రోంకైంటీస్ వంటి వ్యాధులతో అనేక మంది బాధింపబడుతున్నారు.కేన్సర్ న్యుమేనియా వంటి వ్యాధులతో అనేక మంది నరకం చవిచూస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 99 శాతం మంది ప్రజలు వాయుకాలుష్య ప్రభావానికి గురవుతున్నారు. పరిసరాల వాయుకాలుష్యం వలన, గృహ సంబంధిత పరికరాల వలన వెలువడే హానికరమైన పదార్థాల వలన ప్రతియేటా ఆరున్నర మిలియన్ల మంది ప్రజలు అకాల మరణాలకు గురవుతున్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి.వర్తమానంలో ప్రజలు దుమ్ము ధూళి, వాహనాల నుండి వెలువడే కర్బన ఉద్గారాలు, జీవ వ్యర్థాలతో కలుషితమైన గాలిని పీల్చుకుని పలు అనారోగ్య సమస్యల బారినపడి, భవిష్యత్తును తలచుకుని భీతిల్లుతున్నారు. సహజ సిద్ధమైన జీవన విధానాన్ని వదలి, పలు రకాల ఇంధన వనరులను ఉపయోగిస్తూ ప్రపంచాన్ని ముందుకు తీసుకుపోతున్నామని భ్రమించిన మనకు ప్రస్తుత కాలుష్యపరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి.కాలుష్యానికి కేరాఫ్‌అడ్రస్‌గా మారినపెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాధారిత వాహనాలు వెలువరించే కలుషితాల వలన మనం పీల్చేగాలి స్వచ్ఛత కోల్పోయి విషతుల్యంగా మా



రింది. కనీసం దశాబ్దకాలం ముందైనా ప్రపంచం మేల్కొని ఉంటే ప్రస్తుతం నెలకొంటున్న అవాంఛనీయ వాయుకాలుష్య పరిణామాలకు ఆస్కారం ఉండేది కాదు.పర్యావరణ సంబంధిత సమస్యలే కాకుండా తరిగిపోతున్న సాంప్రదాయ ఇంధన నిక్షేపాలనుకాపాడుకుని ఉండేవారం. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో పయనించాలన్నా, అందరికీ ఉపాధి అవకాశాలు కావాలన్నా మనకు ఆయా దేశాల్లో పారిశ్రామిక,సాంకేతిక,రవాణా వ్యవసాయ సేవారంగాల్లో విప్లవాత్మక మార్పులు రావాలి. ప్రతీరంగాన్ని ముందుకు నడిపించడానికి ఇంధనం అవసరం.ఇంధన వనరులపైనే మన అవసరాలన్నీ ఆధారపడి ఉన్నాయి.ఈ అవసరాలను గుర్తించే మన శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు జరిపి మనకు విభిన్నరకాలైన ఇంధన వనరులను వినియోగంలోకి తెచ్చారు.వారి పరిశోధనల పర్యవసానమే అన్నిరంగాలు ముందంజలో దూసుకుపోతున్నాయి. రవాణా రంగం రకరకాలుగా మార్పులు చెంది ప్రజలకు చేరవయింది. ఒకటేమిటి సర్వవ్యవస్థలు ఇంధనం మీదనే నడుస్తున్నాయి. అయితే ఇలాంటి ఇంధనాల వాడకంవలన మనం పీల్చేగాలి విషతుల్యమై, నరకాన్ని చవిచూపిస్తున్నది.దీపావళి పండుగ సమయంలో మనం ఆనందంగా కాల్చేక్రాకర్స్ ప్రభావం మనఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తుంది. దీపావళి ఆనందం ఆ ఒక్క రోజుకే పరిమితమైనా క్రాకర్స్ కాల్చడం వలన ఏర్పడి వాయు కాలుష్య ప్రభావం చాలా రోజులవరకు ఉంటుంది.ప్రాణాధారిత వాయువు క్రాకర్స్ పొగలతో ప్రాణాంతకంగా మారుతుంది. క్రాకర్స్ వినియోగం అనంతరం వాటి అవశేషాల వలన ఏర్పడే విషప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.టాపాసులు కాల్చడం వలనవాయుకాలుష్యం, శబ్ధకాలుష్యం విపరీతమైన ప్రభావానికి గురిచేస్తున్నది. బాణాసంచా కాల్చడంవలన గాలి నాణ్యత తగ్గిపోవడం గమనించాలి. శ్వాసకోశ వ్యాధులకు ఊతమిస్తున్న టపాసులు,క్రాకర్స్‌ల విషయంలో ప్రభుత్వాలు విధించే నియమ నిబంధనలు పాటించడం వలనకాలుష్యాన్ని కొంతవరకు తగ్గించవచ్చు.డబ్ల్యుహెచ్ఓ అంచనాల ప్రకారం భారతదేశంలో యేటా1.2మిలియన్ల మంది ప్రజలు మృత్యువాతపడుతున్నారు. 2022వ సంవత్సరపు గణాంకాల ప్రకారం భారతదేశం అత్యంతకాలుష్యం గల ప్రపంచ నగరాల్లో 8వస్థానం ఆక్రమించింది. అంతకుముందు సంవత్సరంతో పోల్చి చూస్తే భారతీయ నగరాల్లో కాలుష్యం కొంతమేర మెరుగైనట్లు ఫలితాలు సూచిస్తున్నా, వాయుకాలుష్య ప్రభావం గణనీయంగా తగ్గించవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచం లోని 131దేశాల్లో వాయుకాలుష్యానికి సంబంధించిన సర్వే నిర్వహించగా, గాలి నాణ్యతా ప్రమాణం లోపించడంవలన సుమారు 20లక్షల మంది మరణించినట్లు తెలుస్తున్నది.పాకిస్థాన్‌లోని లాహోర్ వాయుకాలుష్యంలో మొదటిస్థానం, చైనాలోని హోటన్ నగరం రెండవస్థానం ఆక్రమించాయి.ప్రపంచంలోని 100అత్యంత కాలుష్యనగరాల్లో 65 నగరాలు భారతదేశానికి సంబంధించినవి కావడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం ఢిల్లీనగరాన్ని చుట్టుముట్టిన వాయుకాలుష్యం వలన ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్రరూపం దాల్చడానికి హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను విరివిగా దగ్ధంచేయడమే ప్రధాన కారణం. కర్బనఉద్గారాల వలనఏర్పడిన ఈ పరిస్థితులు చక్కబడాలంటే మేఘమథనమే సరైన చర్యగా ఢిల్లీప్రభుత్వం భావించింది. ఇందుకోసం కాన్పూర్ ఐఐటిబృందం ఢిల్లీలో తలెత్తిన కాలుష్య సమస్య నియంత్రణ కోసం కృషి చేస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లోని వివిధ నగరాలకుచెందిన ప్రజలు కూడా గాలిలో నాణ్యత లేకపోవడంవలన వాయుకాలుష్యానికి గురై అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊపిరి పీల్చుకోవడంలో నానా ఇబ్బందులుపడుతూ, శ్వాసకోశ సంబంధమైన రోగాలతో సతమతమవుతూ, వాయుకాలుష్యంతో శాపగ్రస్తుల్లా జీవితం గడుపుతున్న జనజీవితాలకు స్వాంతన లభించేదెప్పుడు?మిజోరం రాజధాని ఐజ్వాల్ అత్యంత స్వచ్ఛమైన వాయువుతో కాలుష్యరహిత నగరంగా పేరొందింది. భారతదేశంలో ఢిల్లీగ్రేటర్ నోయిడా,ఫరీదాబాద్‌లు తీవ్రమైనవాయుకాలుష్య పీడితనగరాలుగా పరిగణించబడగా, కర్ణాటకలోని కొన్ని నగరాలు వాయుకాలుష్యానికి దూరంగా ఉన్నాయి.మనం ఇప్పటి వరకు పరిశుభ్రమైన తాగునీరు ను కొనుక్కోవడం చూశాం.అయితే ఇదే తరహాలో మనం పీల్చేగాలిని కూడా కొనే రోజులు దాపురిస్తున్నాయి. ఇప్పటికే కొన్నిదేశాల్లో స్వచ్ఛమైన గాలిని సీసాల్లో నింపి విక్రయిస్తున్న విషయం వాస్తవం.ఇలాంటి పరిస్థితులకు ఆదిలోనే అడ్డుకట్టవేయాలి.వాయుకాలుష్యాన్ని అరికట్టే విషయంలో ప్రణాళికబద్ధంగా పనిచేయాలి. సాంప్రదాయ బద్ధంగా ఉపయోగించే బాణాసంచాకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలి.కౌన్సిల్ ఆఫ్ సైంటి ఫిక్ అండఇండస్ట్రీయల్ రీసెర్చ్ వారి సూచనలతో గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించడం ద్వారా వాయుకాలుష్యాన్ని కొంతవరకు నిలువరించవచ్చు. ●

# గుంటూరు వార్త

# విజ్ఞాన్స్‌లో వైభవంగా ఉద్భవ్-2023

పొన్నూరు, నవంబరు 11,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ ఉద్భవ్-2023 వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కైజెన్(కీ టు ఆంబీషియస్ అండ్ ఇంటెలెక్చుయల్ జోన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నోవల్టీ), డిపార్టుమెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ సౌత్ రిస్క్ హెడ్ ఎస్.సాయి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




అనంతరం సాయి సునీల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటిలోకి ఎకానమి పరంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదేనని చెప్పారు. మరికొన్ని రోజుల్లో ఎకానమీ కలిగిన దేశంగా నిలుస్తామని తెలియజేశారు. ఇదే వృద్ధి ఇలాగే కొనసాగితే అతి త్వరలోనే మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమానికి మరో అతిథిగా హాజరైన ఆటిట్యూడ్ పాజిటివ్ బిహేవియర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ డీవీ రమణమూర్తి, టెక్ మహీంద్రా హెచ్ఆర్, విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థి బి.అఖిల ,ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలవెల్లువ కాదు.. పాపాల వెల్లువ: మనోహర్

తెనాలి, నవంబర్ 11, ప్రభాత వార్త : పాలవెల్లువ పాపాల వెల్లువ అని తేటతెల్లమవుతుందని సంబంధిత పశు సంవర్ధకశాఖ మంత్రి ప్రెస్‌మీట్ పెట్టి వాస్తవాలు వివరించకుండా ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసే విధానం గమనిస్తే ఎంత పెద్ద బారీ స్కాము జరిగిందో అర్ధమవుతుందని జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ చేయూత పథకంపై ఆధారాలతో సహా జరిగిన అవినీతిని బయటపెట్టిన నేపథ్యంలో 10రోజుల తరువాత సంబంధిత పశుసంవర్ధకశాఖ




మంత్రి పెస్‌మీట్ పెట్టి వాస్తవాలు వెల్లడించకుండా ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం అర్ధరహితమన్నారు. సాక్షాత్తు శాసన సభలో 3లక్షల92వేల911పశువులు కొనుగోలు చేశామని ప్రగ్భాలు పలికి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అమూల్ డైరీకి రోజూ 2లక్షల75వేల లీటర్ల పాలు పాల వెల్లువ పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని మంత్రి చెప్పిన సమాధానం వారు చేసిన అవినీతికి అర్ధం పడుతుందన్నారు. పాలవెల్లువ పథకం ప్రారంభంలో వారు ఇచ్చిన పశువులకు రోజుకు 22లక్షల లీటర్ల పాలు సేకరించడం జరుగుతుందని గొప్పలు చెప్పారని మరి 2లక్షల75వేల లీటర్లు పాలు సేకరించడం వెనుక ఆంతర్యం ఏమిటన్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఉన్నది 8వేలు పశువులు అనడానికి ఇదో నిదర్శనం అన్నారు. ఈనెల 14నుండి ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పేరుతో చేసిన అవినీతి కుంభకోణాలను రోజుకొకటి బయటపెడతామని సిద్దంగా ఉండాలని మనోహర్ హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, స్థానిక నాయకులు పసుపులేటి మురళీకృష్ణ, హరిదాసు గౌరీశంకర్, షేక్ జాకీర్ హుస్సేన్ తదితరులున్నారు.

## సందడిగా 2,5,10కె రన్ పోటీల ప్రారంభం

తెనాలి, నవంబర్ 11, ప్రభాత వార్త : బాల్యం నుండి విద్యార్దులను చైతన్య పరిచే కార్యచరణకు సెయింట్‌జాన్స్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు అద్దం పడతాయని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. స్థానిక నాజరుపేటలోని సెయింట్‌జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన 2,5,10కె రన్ పోటీలలో సబ్ కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయస్సు వారీగా మూడు విభాగాల పోటీలు నిర్వహించే తీరు అభినందనీయమని అన్నారు. ఉదయం 6గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల నుండి 60సంవత్సరాల వయస్సు వారు సైతం పోటీ దృక్ఫంతో పాల్గొన్నారు. విజేతలైన విద్యార్ధినీ, విద్యార్దులకు సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూరజ్‌మోహన్, డైరెక్టర్ ఎన్.అరుణ, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 'భవిష్యత్‌కు గ్యారెంటీ'బాండ్లు పంపిణీ

తెనాలి, నవంబర్ 11, ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలకు అనుగుణంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి భవిష్యత్‌కు గ్యారెంటీ బాబు షూరిటీ బాండ్లను పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం 12వ వార్డులో శాఖమూరి నారాయణ ప్రసాద్, మల్లవరపు విజయ్‌ల ఆధ్వర్యంలో సూపర్ 6పథకాల ప్రాధాన్యతను వివరిస్తూ భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. శాఖమూరి నారాయణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి సమ న్యాయం లేదని, అరకొర పథకాలు అమలు చేస్తున్నామని ప్రచారమే కాని మరోవైపు అందిన కాడికి దోచేస్తున్నారని ఆరోపించారు. దుర్గాబాయి, బావన, వాణి, పాలడుగు ప్రణీత్, కంచర్ల



## రజకుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

తెనాలి, నవంబర్ 11, ప్రభాత వార్త : రాష్ట్ర జనాభా దమాషా ప్రకారం రజకులకు సమన్యాయం చేస్తూ రాజకీయ పదవుల్లో అవకాశం కల్పించాలని రజకులను ఎస్సీలుగా గుర్తించాలని రజకుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునే దిశగా నాగార్జున యూనివర్శిటీ ఎదుట లక్ష మంది రజక సంఘీయులతో నిర్వహించనున్న రజక ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పాతపాటి అంజి బాబు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో శనివారం రజక ఆత్మగౌరవ సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 26వ తేది సాయంత్రం 6గంటలకు బహిరంగ సభను నిర్వహించనున్న నేపథ్యంలో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్.ఎస్.అధ్యక్షులు పోతార్లంక ప్రసాద్, కార్యదర్శి టి.శ్రీనివాస్, 24వ వార్డు కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య, 38వ వార్డు కౌన్సిలర్ వీర్లపాటి విజయలక్ష్మి, మార్కెట్ యార్డు డైరెక్టర్ దరణికోట నాగమల్లేశ్వరి, మేడిపల్లి ప్రభాకర్, మునిపల్లె వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అద్వితీయ నటనకు అరుదైన రూపం చంద్రమోహన్

గుంటూరు విద్య,నవంబర్ 11,ప్రభాతవార్త : విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతి తెలుగు సినిమాతల్లికి తీరని లోటని నగరంలోని పలు సాంస్కృతిక,కళా సంస్థలవారు సంతాపాన్ని ప్రకటించారు.కథానాయకుడితో పాటు అన్నీ రకాల విభిన్న పాత్రలను పోషించిన అరుదైన నటుడు చంద్రమోహన్ అని కృష్ణంరాజు కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు జొన్నలగడ్డ శ్రీరామచంద్రశాస్త్రి సంతాపాన్ని ప్రకటించారు.1978లో తమ సంస్థ చంద్రమోహన్‌ను గుంటూరులో సత్కరించిందని తెలిపారు.తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంతవరకు చంద్రమోహన్ తాను పోషించిన పాత్రల ద్వారా సజీవంగా నిలిచిపోతారని ఈవివి యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి పేర్కొన్నారు .చంద్రమోహన్ ప్రతి పాత్రలోనూ ప్రత్యేకతను చూపిస్తూ తెలుగు ప్రజల హృదయాల్లో ప్రత్యేకస్థానాన్ని సంపాదించారని అక్కినేని అభిమాన సంస్థల అధ్యక్షుడు పరమాత్ముని సూరిబాబు అన్నారు.


గుంటూరులో జరిగిన కార్యక్రమంలో వేదికపై చంద్రమోహన్ (ఫైల్)

## భక్తులకు అలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు

పెదకాకాని,నవంబర్11ప్రభాతవార్త: పెదకాకానిశ్రీ మల్లేశ్వరస్వామివారి దేవస్థానములో నవంబర్14నుండి డిసెంబర్12తేదివరకు కార్తీకమాస పర్వదినము సందర్భంగా భక్తులకు శ్రీస్వామివారి దర్శినము త్వరగా దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూలైన్లు, భక్తులకు త్రాగునీరు,మజ్జిగ మరియు పాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుచున్నామని,భక్తుల రద్దీ దృష్ట్యా,శాంతి భద్రతలు నిమిత్తం పోలీసుశాఖవారిని ,అగ్నిమాపకశాఖ,పంచాయితీశాఖ వారిని మరియు ఆరోగ్యశాఖల సిబ్బంది సేవలు వినియోగించు కొనుట జరుగుననితెలిపారు.కావున భక్తులందరూ కార్తీకమాస పర్వదినముల నందు శ్రీస్వామివారిని శ్రీభ్రమరాంబ అమ్మ వారిని అత్యంతభక్తి శద్ధలతో దర్శించుకొనవలసినదిగా సహాయకమీషనరు శ్రీనివాసరెడ్డి,పాలకమండలి ఛైర్మన్ శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినార్కు.



# వరికెపూడిశెలతో చిరకాల వాంఛ నెరవేరనుంది

## సీఎం జగన్ సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారంపూడి, నవంబరు 11 ప్రభాతవార్త: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వరికెపూడిశెల ప్రాజెక్టు చిరకాల వాంచ నెరవేరనుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా ఆవరణలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వరికెపూడిశెల ప్రాజెక్టు పనులను ప్రారంభించనున్నారని మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో నిర్వహించనున్న సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గ్రామగ్రామాన పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శంకుస్థాపనకే పరిమితమైందని, నేడు సీఎం జగన్మోహనరెడ్డి పనులు ప్రారంభించి పూర్తి చేస్తారన్నారు. వెల్దుర్తి, బొల్లాపల్లి, దుర్గి మండలాల ప్రజలు సాగు, తాగునీటి కష్టాలు తీరతాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, నియోజకవర్గ నాయకులు శ్రీనివాసశర్మ, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల పార్టీ కన్వీనరు కొంగర సుబ్రహ్మణ్యం, సర్పంచ్ ప్రమీలాబాయితేజానాయక్, షేక్ అక్బర్‌జానీబాషా, బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, చీతిరాల వెంకటకోటేశ్వరరావు, గాడిపర్తి పూర్ణయ్య, పంగులూరి రామకృష్ణయ్య, ఒగూరి రామయ్య, అల్లు వెంకటేశ్వరరెడ్డి, రామడుగు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాకాని శివయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య

పెదకాకాని,నవంబర్11ప్రభాతవార్త: కాకాని శివయ్యను పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకటరోశయ్య శనివారం దర్శించుకున్నారు.ఆలయ సహాయకమీషనర్ శ్రీనివాసరెడ్డి శాసనసభ్యులురోశయ్య కి అలయ అర్చకస్వాములు,వేదపండితుల ద్వారా వేదమంత్రోఛ్చారనంతో సాదరస్వాగతము పలికినారు.అలయ ప్రదక్షణ అనంతరము శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వర స్వామివార్లకు ప్రత్యేకఅభిషేకాలు,కుంకుమ పూజ, రాహుకేతుపూజలు,నవగ్రహపూజలు జరిపించారు, అనంతరము వేదపండితుల అశ్వీరవచనము తర్వాత కిలారి రోశయ్యకి శ్రీస్వామివారి శేషవస్త్రముల తో సత్కరించి.శ్రీస్వామివారి ప్రసాదములను సహాయ కమీషనర్శ్రీనివాసరెడ్డి అందజేసినారు. దర్మ కర్తలమండలి సభ్యులు తోటరవీంద్ర పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ:

పెదకాకాని,నవంబర్11ప్రభాతవార్త: పెదకాకానిలోని గ్రంధాలయలో 56వ జాతీయగ్రంధాలయ వారోత్స వాలకి సంబంధించిన గోడపత్రికను పెదకాకాని గ్రామసర్పంచి గోళ్ళ స్వరూపారాణి చేతులమీదగాఆవిష్కరించడం జరిగింనది.ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి మాట్లాడుతూ పెదకాకాని గ్రంధాలయంలో వారోత్స వాలను నవంబర్14నుండి 20తేదివరకు నిర్వహంచడం జరుగుతుం దని.ఈ వారోత్స వాల వేడుకల్లో బాలలదినోత్స వం,దేశభక్తిగేయాల పోటీలు, పుస్తక ప్రదర్శన,వ్యాసరచన పోటీలు ,చిత్రలేఖన .సెమినార్లు మరియు మహిళా సాధికారిత పై చర్చ కీడాపోటీలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రంధాలయ ఉద్య మంలో పాల్గొన్న ప్రముఖులకు సన్మానం, చదువు మాకిష్టం కార్యక్రమంపై అవగాహన .గ్రంధాలయవారోత్స వాల ముగింపు కార్యక్రమంలో బహుమతిప్రధానం చేయిటం జరుగుతుందని.ఈకార్యక్రమంలో బాలబాలికలు,విద్యార్ధులు పాల్గొవాలని కోరారు.



## ఆక్స్‌ఫోర్డ్‌లో గణిత అష్టావధానం

గుంటూరు విద్య,నవంబర్ 11,ప్రభాతవార్త : స్థానిక నెహ్రూనగర్‌లోని ఆక్స్‌ఫోర్డ్ హైస్కూల్లో విద్యార్థులను గణిత మేధావులుగా మార్చే "గణిత అష్టావధానం" నిర్వహించారు.హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న నాగుల సతీష్ గణిత అష్టావధానం అద్భుతంగా ప్రదర్శించారు.విద్యార్థులు అడిగిన స్క్వేర్‌రూట్,తేది ఇచ్చి అది ఏ వారమో చెప్పడం తదితర అంశాల్లో అవలీలగా సమాధానం చెప్పాడు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న హైకోర్టు న్యాయవాది వి.నాంచారయ్య మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులను ఎంతోమందిని తయారు చేయాలని,మనదేశం విజ్ఞానపరంగా ఇంకా ముందుకు తీసుకెళ్ళే బాధ్యత యువత మీద ఉందన్నారు.గణిత అష్టావధానం ప్రదర్శించిన నాగుల సతీష్ ను హైస్కూల్ కరస్పాండెంట్ డి.శ్రీనివాసరెడ్డి,ముఖ్యఅతిధి సమక్షంలో దుశ్శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అలరించిన శాస్త్రీయ సంగీత అంత్యాక్షరి

గుంటూరు కల్చరల్,నవంబర్ 11,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శనివారం సాయంత్రం గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత అంత్యాక్షరి జరిగింది. కార్యక్రమాన్ని సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ముఖ్యఅతిధిగా న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి సభాధ్యక్షతన కార్యక్రమం జరిగింది.శాస్త్రీయ సంగీత అంతాక్షరిలో రాగం గ్రూప్‌లో పిఎల్ జయంతి,మహతి,తానం గ్రూప్‌లో జె.శ్రావణి,ఎస్.అనఘా పల్లవి గ్రూప్ వై.రాజ్యలక్ష్మి పి.ఏ.సత్యశ్రీ హర్షిణి పాల్గొన్నారు.న్యాయ నిర్ణేతలుగా సంగీత సుధానిధి మోదుమూడి సుధాకర్ మరియు అంబికా సుధాకర్,విజయవాడ పాల్గొన్నారు. కళాకారులను అతిధులను,పి.లలిత,ఏ.మంగాదేవి,మాధవీ కృష్ణ,మాధవపెద్ది విజయలక్ష్మి ఘనంగా సత్కరించారు.67





## ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ విస్తృత సమావేశం

గుంటూరు విద్య,నవంబర్ 11,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ సర్వసభ్య సమావేశం శనివారం ఆంధ్రక్రైస్తవ కళాశాల్లో ఏఈఎల్‌సీ అధ్యక్షులు మోడరేటర్ బిషప్ డాక్టర్ కె.ఎఫ్.పరదేశీబాబు ఆధ్వర్యంలో జరిగింది.నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చస్ ఇన్ ఇండియా పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆర్థోడాక్స్ మరియు ప్రొటెస్టెంట్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చస్ ఇన్ ఇండియా ఉపాధ్యక్షుడు రెవ.పి.శ్యామ్యూల్,జనరల్ సెక్రటరీ డాక్టర్ అసిర్ ఎబినేజర్,ట్రెజరర్ రెవ.జాషువా పీటర్‌లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని క్రైస్తవ సంఘాల సమస్యలపై విస్తృతంగా చర్చించారు.గతనెల అక్టోబర్ 13న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తో జరిగిన క్రైస్తవ ప్రతినిధుల సమావేశం వివరాలను తెలియజేశారు.ఏపి సిసి జనరల్ సెక్రటరీ డాక్టర్ జీఎస్ సుధీర్ క్రైస్తవ సంఘాల సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఏపి సిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా ఏఈఎల్‌సీ మోడరేటర్ బిషప్ రెవ.డాక్టర్ కె.ఎఫ్.పరదేశి బాబు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా ఐసిఎం సంఘాల అధ్యక్షుడు బిషప్ నక్క జాన్,ఎస్‌బి రాజు జనరల్ సెక్రటరీగా,సిఎస్ఐ ట్రస్టు అసోసియేషన్ సభ్యులు డాక్టర్ గోవాడ సుధీర్,జయరావు ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు.సమావేశంలో సిఎస్ఐ రైట్ రెవ.జార్జ్ కొర్నేలియాస్,రెవ.పుష్పలత ,వరప్రసాద్,మెట్రోపాలిటన్ చర్చెస్ బిషప్ ఎబినేజర్,బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా లీలా బోస్,ఆంధ్రక్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,నవంబర్ 11,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతిఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం జీర్ణకోశవ్యాధులు-చికిత్స అంశంపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.నవంబర్ 12వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన కార్యాలయంలో జరుగుతుందని,ఈ ఆరోగ్యసభకు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ఎంఎస్ఆర్ హర్షవర్ధన్ ప్రధనవక్తగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ సభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం: అన్నాబత్తుని

తెనాలి, నవంబర్ 11, ప్రభాత వార్త : స్వాతంత్రోద్యమంలో తన ఉనికిని చాటుకుని మహాత్మగాంధీ ఆశయాలతో ముందుకు నడిచిన మహనీయులు భారత తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ విద్యాశాఖకు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శనివారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 135వ జయంతిని జాతీయ విద్యా దినోత్స వంగా జరుపుకుంటున్న నేపధ్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే శివకుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి అబ్దుల్ ఆజాద్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.



## విద్యారంగ ఉన్నతికి పాటుపడిన ఆజాద్

తెనాలి, నవంబర్ 11, ప్రభాత వార్త : మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలికమైన మార్పులను తీసుకువచ్చి విద్యా రంగానికి మెరుగైన సేవలు అందించారని ఆయన సేవా దృక్పదాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు మహ్మద్ ఖుద్దూస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం భారతరత్న డాక్టర్ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాసర్, షేక్ ఇరఫాన్, మొహిద్దీన్, రబ్బాని, నాగూర్, మస్తాన్, సిల్వర్ జిలాని, సలీమ్, జాఫర్, మగ్బుల్, మండల పార్టీ అద్యక్షులు కేసన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 'కావూరి మృతి పార్టీకి తీరని లోటు'

పొన్నూరు, నవంబరు 11,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కావూరి శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కావూరి శ్రీనివాసరావు హఠాన్మరణ వార్త వినగానే ధూళిపాళ్ళ దొప్పలపూడి వెళ్ళి శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులక ప్రగాఢసానుభూతి తిలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. నరేంద్రకుమార్ వెంట పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.




## 'ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీదే అగ్రస్థానం'


పొన్నూరు, నవంబరు 11,ప్రభాతవార్త: ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు సుఖంగా, సురక్షితంగా చేరవేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థదే అగ్రస్థానమని వైకాపా ఓసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి అన్నారు. ఇటీవల ఆర్టీసి వివిధ పండులను పురస్కరించుకొని ప్రత్యేక బస్సు సర్వీసులను నడపడం అభినందనీయమన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రయాణీకులను వివిధ పుణ్యక్షేత్రాలకు చేర్చేందుకు ఆర్టీసి తీసుకొంటున్న నిర్ణయాలను ప్రయాణీకులు స్వాగతిస్తున్నారన్నారు. అందులో భాగంగా శ్రీశైలానికి బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. వినుకొండ నుంచి వెల్లటూరు, వెంకటరెడ్డిపల్లి,రాచకొండ, పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం మీదుగా నూతనంగా బస్సు ఏర్పాటు చేయడం పట్ల గోవిందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసి డిపో మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉదయం ఆరుగంటలకు వినుకొండలో బయలుదేరి మధ్యాహ్నం 12గంటలకు శ్రీశైలం చేరుకొంటుందన్నారు. 12.45కి శ్రీశైలంలో బయలుదేరి రాత్రి 7.30గంటలకు వినుకొండ చేరుకొంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నా సుబ్బారావు, పులిపాటి రామారావు, రెడ్డి నగేష్, చింత ఆదిరెడ్డి, గ్రంధిశిల హనుమంతరావు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యకాంతుల దీపావళి

కొల్లిపర,ప్రభాతవార్త: చీకట్లు పారదోలి వెలుగులు నింపే ముచ్చటైన మూడు రోజుల పండుగ దీపావళి..దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం..దీపావళి సందర్భంగా ఇళ్ళల్లో,వ్యాపార కేంద్రాలలో భక్తి శ్రద్ధలతో లక్ష్మీపూజ నిర్వహిస్తారు.ఈ పర్వదినం సౌభాగ్యానికి, సౌశిల్యానికి, సౌజన్యానికి ప్రతీక..దీపం పరబ్రహ్మ స్వరూపమని వేదాల్లో వర్ణించబడింది..మనో వికాసానికి,ఆనందానికి,సద్గుణ సంపత్తికి నిదర్శనంగా బావిస్తారు..మండలంలోని గ్రామాల్లో శనివారం బోగి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. టపాసుల ధరలు గత ఏడాది కంటే భారీగా పెరిగాయి.నిన్న మొన్నటి వరకు వాతావరణంలో మార్పులు వలన అప్పుడప్పుడు చిరుజల్లులు పడుతున్నప్పటికీ వ్యాపారస్తులు వెనుకాడకుండా మండలంలోని పలు గ్రామాల్లో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసారు.వ్యాపారులు కొందరు శివకాశీ నుంచి,మరి కొందరు విజయవాడ నుంచి బాణా సంచా తీసుకొచ్చారు.అయితే గత ఏడాది కంటే వ్యాపారం చాలా వరకు తగ్గిపోయిందని వ్యాపారులు తెలియజేసారు.దీపావళి ముందు రోజు సాయంత్రానికి బాణాసంచాలో సగం వరకు అమ్ముడు పోయేదని,ఇప్పుడు 30 శాతం బిజినెస్ కూడా లేదని పేర్కొంటున్నారు.దీపావళి పర్వదినం సందర్భంగా శనివారం మండల కేంద్రం కొల్లిపరలో సాయంత్రం సమయంలో ప్రధాన రహదారి కొంత రద్దీగా కనిపించినా గతంలో ఉన్నత జోష్ మాత్రం కనిపించలేదు..హైస్కూల్ సెంటరులో ప్రమిదలు,పండుగ సామాగ్రి విక్రయిస్తున్నారు.





**బంతిపూలకు డిమాండ్ :** దీపావళి పూజలు,ఇళ్ళ అలంకారంలో బంతిపూలను విస్తృతంగా వాడతారు.దీంతో ఈ పూలకు బారీగా డిమాండ్ పెరిగింది.సాధారణ రోజుల్లో కిలో రూ.30 నుంచి రూ.40 లకు లభించే పూల ధర రూ.80 కు చేరుకుంది.

**టపాసులు కాల్చేటపుడు జాగ్రత్తలు పాటించాలి-ఎస్ఐ రవీంద్రరెడ్డి:** కొల్లిపర మండల ప్రజలు సుఖశాంతులతో ఆనందమైన దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని ఎస్ఐ రవీంద్రరెడ్డి అన్నారు.సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవటంలోనే మనిషి మనుగడకు సార్ధకత లభిస్తుందన్నారు.పండుగలోని విశిష్టతను గుర్తిస్తూ సమాజంలోని చీకటిలాంటి దురాగతాలను,అనాచారాలను నిర్మూలించటానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. పండుగ సమయంలో బాణాసంచా కాల్చేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలని,పెద్దలు వారిని గమనిస్తుండాలని సూచించారు.



## మంత్రి రజనీ దీపావళి శుభాకాంక్షలు



చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపావళి అంటేనే వెలుగుల పండుగ అని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని సూచించేదే దీపావళి అని, ఈ దీపావళి సందర్భంగా ప్రజలకు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు ప్రకాశించాలని మనసారా కోరుకుంటున్నట్లు మంత్రి విడదల రజిని తెలిపారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజలకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దీపావళి ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలోని చీకట్లను పోగొట్టి చల్లని వెలుగులు నింపే చంద్రబాబు పాలన రాబోతుందని అని ఆకాంక్షించారు. నరకాసురవధతో జనమంతా సంబరాలు చేసుకుంటే నేడు జగనాసుర వధ జరిపి ప్రజాపాలన సాకారం చేసుకుందాం అని ప్రత్తిపాటి తెలిపారు.

## 'కిలారు రాజేష్‌ను హతమార్చాలని జగన్ ప్రభుత్వం కుట్ర'

చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు రాజేష్‌ను చంపేందుకు జగన్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. ఓటమి భయంతో కుంగిపోతున్న జగన్ ప్రభుత్వం విపక్ష నాయకలను అడ్డుతొలగించుకోవడానికి ఇంతటి దారుణానికి ఒడిగడుతుందని ఆయన ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం, ఎపి పోలీసుల తీరు చూస్తుంటే కిలారు రాజేష్ ప్రాణాలకు రక్షణ ఉన్నట్లు కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రవాదుల కార్యకలాపాల నియంత్రణకు వాడాల్సిన కౌంటర్ ఇంటిలిజెన్స్ పోలీసులతోపాటు కిరాయి మూకలను రంగంలోకి దింపటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తుందని ప్రత్తిపాటి మండిపడ్డారు. లేదంటే స్కిల్ కేసులో కిలారు రాజేష్‌ను నిందితుడిగా చేర్చలేదంటూనే ఆయనను నీడగా వెంటాడాల్సిన అవసరం ఏమొచ్చిందిని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కౌంటర్ ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్‌తోపాటు హైదరాబాద్‌లో రాజేష్‌ను వెంబడించిన మరో ముగ్గురు ఎవరోకూడా జగన్ ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజేష్ కదలికలను ఎందుకు ఫోటోలు తీస్తున్నారో కూడా చెప్పాలని, ఇలా రాష్ట్రం మొత్తంతోపాటు హైదరాబాద్, ఇతర నగరాలలో ఎంతమంది తెలుగుదేశం నేతలపై నిఘా పెట్టారో వెల్లడించాలని ప్రత్తిపాటి నిలదీశారు. స్కిల్ కేసు విషయంలో ఎపిసిఐడి తీరు మొదటినుంచి అనుమానస్పదంగా ఉందన్నారు. చంద్రబాబను అరెస్ట్‌చేసిన తరువాత హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టిన ఎపిసిఐడి ఆ కేసుల గురించి, చంద్రబాబు గురించి, కిలారు రాజేష్, లోకేశ్ గురించి ఏవేవో మాట్లాడారని అన్నారు. కిలారు రాజేష్ విదేశాలకు పారిపోయాడని అన్నారు. ఆయన ఖాతానుంచి డబ్బులు మళ్లాయని కూడా ఆరోపించారు. ఏ తప్పు చేయలేదు కాబట్టే తాను ఎక్కడికి పారిపోలేదని, ఎక్కడా దాక్కోలేదని, అప్పుడే కిలారు రాజేష్ సిఐడికి లేఖ రాశారని అన్నారు. ఆ తరువాత అదే సిఐడి పోలీసులు స్కిల్ కేసులో రాజేష్ నిందితుడు కాదని, సాక్షిగా విచారిస్తామని హైకోర్టులో చెప్పారు. సిఆర్‌సిసి సెక్షన్ 160కింద రాజేష్‌ను సాక్షిగా హాజరుకావాలని అన్నారు. తీరా విచారణకు హాజరయ్యాక అక్కడ సంబందలేని ప్రశ్నలు అడగటం ఒకటైతే, ఇంటిలిజెన్స్ డిజి నేరుగా పిలిపించి బెదిరించడం దారుణమని అన్నారు. అది చాలదన్నట్లు సాక్షిగా పిలిచామని చెప్పి సిఐడి వెబ్‌సైట్‌లో రాజేష్‌ను నిందితుడిగా చూసి లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారని అన్నారు. ఇదే విషయంపై రాజేష్ హైకోర్టును ఆశ్రయిస్తే సారీ తప్పయిపోయిందని అంటున్నారు, సిఐడి న్యాయవాదులు, పోలీసులు, సిఐడి తీరు చట్టబద్ధమైన దర్యాప్తు సంస్థల మాదిరిగా లేదని ప్రత్తిపాటి అన్నారు. వైఎస్ జగన్ ప్రవైటు సైన్యాన్ని మించి సిఐడి ప్రవర్తిస్తుందని అన్నారు. కిలారు రాజేష్‌పై కానీ, రాష్ట్రంలో ఒక్క టిడిపి నాయకుడికి గాని ఎలాంటి హని జరిగినా దానికి పూర్తి భాద్యత ఈ ప్రభుత్వం, పోలీసులదేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పార్టీ తరుపున కిలారు రాజేష్‌కు పూర్తిస్థాయిలో అండగా ఉంటామని ప్రత్తిపాటి వివరించారు.

## 'చంద్రబాబు రావాలి-పేదల ఇళ్లల్లో కొత్త వెలుగులు నిండాలి'

చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు సిఎం అయితేనే పేదల ఇళ్లలో కొత్త వెలుగులు నిండుతాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని 12వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ



సందర్భంగా వార్డులో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను వార్డులో ఇంటింటికి పంచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనకు, నేడు 52 నెలలుగా జగన్ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. నాడు అభివృదికి జోడు గుర్రాలైతే నేడు అవినీతి అరాచకం, జంట కవలలుగా భయానక వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నదని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపి మేనిఫెస్టోతో ప్రజల భవిష్యత్ బంగారుమయం అవుతుందని ప్రత్తిపాటి అన్నారు. వైసిపి ప్రభుత్వం వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని, వైసిపిని ఇంటికి సాగనంపకపోతే పేదలందరూ నిరుపేదలుగా మారే ప్రమాదం ఉందన్నారు. పేదల తలరాతలు మారాలన్నా, అన్ని వర్గాల వారికి రక్షణ ఉండాలన్నా ఇంటింటికి సురక్షితమైన తాగునీరు, ప్రతి రైతుకు ఏడాదికి రూ20వేలు ఆర్ధిక సహయం, మహిళలకు నెలకు రూ1500 స్త్రీనిధి, కేటగిరిలను బట్టి రూ10వేలు ఫించన్లు ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3వేలు సాయం, ఇవన్నీ అందాలంటే చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలసిందేనని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్లు

చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన అన్నక్యాంటిన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. శనివారం స్థానిక గడియారస్థంభం



సెంటర్, ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద ఎర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా నిత్యం ఎంతోమంది నిరుపేదలు, యాచకులు, కార్మికులు ఆకలి తీర్చుకుంటున్నారు. శనివారం రెండు అన్నక్యాంటిన్ల ద్వారా 600మందికి భోజన సదుపాయం కల్పించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆన్నక్యాంటిన్ల వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందిస్తున్నారు. శనివారం రెండు అన్నక్యాంటిన్ల వద్ద తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు సేవలు అందించారు.

## పూర్ణచంద్రరావుకు పరామర్శ



చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు జలసూత్రాపు పూర్ణచంద్రరావు ఆరోగ్య నిమిత్తం నరసరావుపేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ఆసుపత్రికి వెళ్లి పూర్ణచంద్రరావును పరామర్శించి, ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఉన్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ రూ60వేలు విరాళం



చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: గ్యార్మీ పండుగ పురస్కరించుకొని పట్టణంలో జరిగే పలు కార్యక్రమాలకు రూ60 వేలు నిర్వాహకులకు జ్ఞానేశ్వర ఫౌం డేషన్ చైర్మన్ షేక్‌జాన్‌సైదా శనివారం అందించారు. కాగా పట్టణంలోని సుభానీనగర్, మద్దినగర్‌లలో గార్మీ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి విరాళం అందించినట్లు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'మౌలానా అబ్దుల్ కలాం దేశ సేవలో ఆదర్శనీయం'

నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : మౌలానా అబ్దుల్ కలాం దేశ సేవలో ఆదర్శనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలోనూ, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనూ మౌలానా అబ్దుల్ కలాం 135వ జయంతిని నిర్వహించారు. ఈ



సందర్భంగా పార్టీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఆజాద్ సేవలు ఎనలేనివన్నారు. ఎన్నో సంస్కరణలు విద్య వ్యవస్థలో తీసుకువచ్చారని తెలిపారు. తొలి విద్యాశాఖామంత్రిగా దేశానికి ఎన్నో విశేషమైన సేవలు అందించారని తెలిపారు. దేశంలో ఆయన పేరుతో ఎన్నో విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా జాతీయ విద్య దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం భారతరత్న ఇచ్చి సత్కరించిందన్నారు. హిందూ ముస్లిం వర్గాలలో మత సామరస్యాన్ని పెంపొందించేందుకు, వారిలో ఐక్యతను పెంచేందుకు ఆజాద్ ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధే టిడిపి ధ్యేయం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించుకోవాలని, అదే పార్టీ ధ్యేయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని 12వ వార్డు అరండల్‌పేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు



తెలిపారు. ప్రజల అభ్యున్నతి కోసమే తాను పాటుపడతానన్నారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. అధికారపార్టీ నాయకులకు అవినీతిపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు. ప్రజల రుణం తీర్చుకోవడం కోసమే రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు. ప్రజలే తన కుటుంబసభ్యులుగా ముందుకు వెళ్తున్నానని తెలిపారు. దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని భావించే పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబునాయుడు 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్నారని, వారి స్ఫూర్తితోనే రాజకీయాలలోకి వచ్చానన్నారు. చంద్రబాబు అమరావతి వంటి సంపదను సృష్టించారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిని చేసేందుకు తిరిగి తెలుగుదేశాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 'బ్రాహ్మణులను అవమానించడం తగదం'

నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : బ్రాహ్మణులను అవమానించడం తగదని బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా అధ్యక్షులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ బాధ్యత గల పదవిలో ఉన్న జూపూడి ప్రభాకర్ బ్రాహ్మణులను అవమానించే విధంగా మాట్లాడారని తెలిపారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రభాకర్ వంటి వారు మాట్లాడే వ్యాఖ్యలు వైకాపాకు నష్టమన్నారు. బహిరంగ సభలలో, సమావేశాలలో మాట్లాడేటప్పుడు ఇతర మతాలను గౌరవించాలన్నారు. నాయకులు కులాలను కించపరిస్తే వ్యక్తిగతంగా మాట్లాడిన వారికి, ఆ పార్టీలకు నష్టమని తెలిపారు. జూపూడి ప్రభాకర్ బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు.

## ఏఐటియుసి జిల్లా మహాసభ

నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ స్థానిక ఎన్‌జిఓ హోంలో శనివారం నిర్వహించారు. సి.హెచ్.ఎల్.కాంతారావు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర సమితి గౌరవాధ్యక్షులు కామ్రేడ్ వి.రాధాకృష్ణమూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27,28 తేదీలలో విజయవాడ జింకానా గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమానికి కార్మికులు, ప్రజా సంఘాల



నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై చేస్తున్న దాడులను తిప్పి కొట్టాలన్నారు. కేంద్రంలో కార్మికుల పని గంటలు పెంచి 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. కార్మికులకు పని భద్రత లేకుండా చేసిందన్నారు. 8 గంటల పని దినాన్ని కాపాడుకోవడానికి ఏఐటియుసి పోరాటం చేస్తుందన్నారు. సమ్మె హక్కులపై దాడులు చేయడం దారుణమన్నారు. విద్యుత్ చట్టాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు బిజెపి వైఖరిని విమర్శించారు. సభకు కె.బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షునిగా కె.వెంకట్రావు, జిల్లా కార్యదర్శిగా కాసా రాంబాబు, 57 మందితో కౌన్సిల్, 19 మందితో కార్యవర్గం, 17 మందితో ఆఫీస్ బేరర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మారుతీవరప్రసాద్, సి.హెచ్.ఎల్.ప్రతాప్, వందనం, హుస్సేన్, రామకృష్ణ, సాంబయ్య, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, శ్రీను పాల్గొన్నారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలి



నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. చెడుపై మంచి గెలుపుకు నిదర్శనంగా దీపావళిని జరుపుకుంటామన్నారు. చీకట్లను పోగొట్టి చల్లని వెలుతూరును పంచే విధంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు, విమర్శలు, అబద్దాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇంటింటికి వెలుగులు నింపే దీపావళి సంక్షేమ పథకాలతో కొనసాగాలంటే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాపాలన కొనసాగాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు.

## రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబే : నాగోతు శౌరయ్య

నకరికల్లు, నవంబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడేనని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుత వైకాపా పాలన పూర్తి దోపిడిమయంగా మారిందన్నారు. పేదల బతుకు భారంగా ఉందన్నారు. అధికారపార్టీ నాయకులు మాత్రమే గత నాలుగున్నరేళ్ళ కాలంలో బాగు పడ్డారన్నారు. అభివృద్ధి, అక్రమాలు మినహా అభివృద్ధి, సంక్షేమం



శూన్యమన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో మాత్రమే యువతకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువత పక్క రాష్ట్రాలకు తరలిపోయారని తెలిపారు. పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదన్నారు. యువతకు భవిష్యత్తు ఇవ్వమంటే చేపల కొట్లు, మటన్ కొట్టులు పెట్టుకోమని సలహా ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు.

## శైవక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు

నరసరావుపేట టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త : నరసరావుపేట డిపో నుండి కార్తీకమాసం పర్వదినాలలో శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శనివారం తెలిపారు. పంచారామాలు అయినటువంటి సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, వేమవరం, అమరావతిలకు బస్ సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. ఒకే రోజు అనగా ఆదివారం రాత్రి బస్సు సర్వీసులు బయల్దేరి వెళ్తాయన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థికి ఆర్యవైశ్యనిధి ఆర్థికసాయం



చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణమండపంలో శనివారం ఆర్యవైశ్య విద్యానిధి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఆర్థికంగా వెనెకబడిన విద్యార్ధి గంగిశెట్టి శేషసాయికి రూ 15వేలు ఆర్థిక సహయాన్ని విద్యానిధి కమిటి సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు, కార్యదర్శి మాజేటి నరేంద్ర, పొట్టి బదరీనాద్ పాల్గొన్నారు.

## టిడిపి సూపర్‌సిక్స్ పథకాల రిజిస్ట్రేషన్ సభ్యులకు శిక్షణ

నాదెండ్ల, నవంబర్11, ప్రభాతవార్త: ఐటిడిపి మండల అధ్యక్షుడు చుండు అనీల్ భవిష్యత్‌కు గ్యారెంటీలో భాగమైన టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు అమలకు సంబందించిన రిజిస్ట్రేషన్ చేయుటకు ముందుకు వచ్చిన తెలుగు యవతకు శిక్షణనిచ్చారు. శనివారం మండలంలోని టిడిపి కార్యాలయంలో



జరిగిన సమావేశంలో తెలుగు యవత యూనిట్ ఇన్‌చార్జి నడింపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యలో బూత్ పరిధిలోని ప్రజలకు టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు ప్రచారం చేసేందుకు మొత్తం 2 టీమ్‌లతో 20మంది స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేయటకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారయణ వారిని అభినందించారు. అదేవిధంగా ప్రజలనుండి రిజిస్ట్రేషన్‌లు చేయుటకు ముందుకు ఆసక్తి చూపించారు. గత రెండు రోజులుగా షుమారు 300 కుటుంబాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించారు.

## క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలించిన రూరల్‌సిఐ

చిలకలూరిపేట, నవంబర్11, ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ సిఐ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని చిలకలూరిపేట నుండి నరసరావుపేట వెళ్లే మార్గంలో కుప్పగంజి వాగు దగ్గర రోడ్డు ప్రమాదంలో ఒక



వ్యక్తి గాయాలపాలయ్యారు. ఆదే సమయంలో అటువైపుగా వెళుతున్న రూరల్ సిఐ అశోక్‌కుమార్ గమనించి వెంటనే 108కి ఫోన్‌చేసి సమాచారం అందించారు. రోడ్డుపై అచేతనంగా పడిఉన్న వ్యక్తిని తలకు తగిలిన గాయాన్ని చేతి రుమాలుతో మూసివేసి రక్తస్రావం కాకుండా కాపాడారు. రహదారి అంబులెన్స్ వచ్చేదాక ఆగి దగ్గర ఉండి అంబులెన్స్‌లో ఎక్కించి దగ్గరలో ఉన్న ఆసుపత్రికి త్వరగా తీసుకువెళ్లమని అంబులెన్స్ డ్రైవర్‌కు సూచించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అదే సమయంలో వీరితోపాటు యడ్లపాడు రూరల్ ఎస్ఐ, చిలకలూరిపేట రూరల్ ఎస్ఐలు కూడా ఉండి సహయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ అశోక్‌కుమార్‌ను, ఎస్ఐలను పలువురు అభినందించారు.

కార్తీకమాసంలో 19వతేదీ, 26వతేదీ, డిసెంబర్ 3వ తేదీ, డిసెంబర్ 10వ తేదీలలో బస్ సర్వీసులు నరసరావుపేట డిపోలో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి సోమవారం భక్తులు ఐదు క్షేత్రాలు దర్శించుకునే విధంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. అల్ట్రా డీలక్స్ బస్సులో ఒక్కొక్కరికి రూ.1300లు మాత్రమే టిక్కెట్ ధర ఉంటుందన్నారు. ఇతర వివరాలకు : 7382896041 నెంబర్‌ను సంప్రదించాలని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ఈ సందర్భంగా తెలియజేశారు.

## 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నరసరావుపేట టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు స్థానిక గ్రంథాలయ అధికారిణి రాధ తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, జనరల్ క్విజ్, పద్యాల పోటీ, రంగోళి, ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. వారోత్సవాలలో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తామన్నారు. వారోత్సవాల సందర్భంగా దీర్ఘకాలంగా ధరావత్తుదారుల నుండి తిరిగిరాని పుస్తకాలు వాపస్ చేస్తే అపరాధ రుసుం నుండి మినహాయింపు ఇస్తామని గ్రంథాలయ అధికారిణి యడ్లపాటి రాధ తెలియజేశారు.

## 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు


నరసరావుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త : ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు ఉప్పలపాడు శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి పాశం నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, జనరల్ క్విజ్, పద్యాల పోటీ, రంగోళి, ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో విజేతలైన వారికి వారోత్సవాల ముగింపు రోజైన 20వతేదీన విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తామన్నారు. పాఠశాలల విద్యార్థులు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

## 'ఓటమి భయంతోనే వైకాపా బస్సు యాత్ర'



పెదకూరపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త : ఓటమి భయంతోనే వైకాపా నాయకులు సామాజిక బస్సు యాత్ర చేపట్టారని టిడిపి బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏ ఒక్క బిసి సామాజిక వర్గానికైనా, దళితులకైనా ఒక్క రూపాయి నిధులు ఇచ్చారా అని అన్నారు. కనీసం కార్పొరేషన్ ఛైర్మన్‌లకు కుర్చీలైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలలో గాని దళితులలో గాని కుల వృత్తుల వారికి అనేక సౌకర్యాలు కల్పించారన్నారు.

## ఏఐటియుసి నూతన కార్యవర్గ ఎన్నిక



సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఎన్‌జిఓ ఆఫీస్ ఆవరణలో శనివారం పల్నాడు ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేటలో భారీ కార్మిక ప్రదర్శన, ప్రతినిధుల మహాసభ జరిగింది. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికను ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి ప్రకటించారు. సత్తెనపల్లి ఏరియాకు చెందిన కంభాల శ్రీనివాస్ పల్నాడు జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడుగా, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డిఆర్ మస్తాన్, కట్టా మంజుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల అభినందన తెలిపిన వారిలో ఏపియస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు బి.ఎల్లమంద, రమణారెడ్డి, మస్తాన్‌వలి, ఏపియస్ ఆర్టీసీ హయ్యర్ బస్ యూనియన్ నేతలు ఇసిరెడ్డి అంజిరెడ్డి, ఏపి ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు జొన్నలగడ్డ నాగయ్య, పోకల శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.యిర్మీయా, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, సహాయ కార్యదర్శి వల్లెం లక్ష్మి చెన్నకేశవ, కెనాల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.శంకరరావు, పి.సాంబశివరావు, యస్.కె.జానీ, జన విజ్ఞాన వేదిక సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు ఏడుకొండలు, సిపిఐ నాయకులు మన్నెం నరసింహారావు, తోట రామ తిరుపతిరావు, శ్రీహరి, ఏఐవైఎఫ్ నేత కంభాల ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య

పెదకూరపాడు, నవంబర్ 11 ప్రభాతవార్త : అప్పులబాధ తాళలేక కౌలు రైతు గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పెదకూరూపాడులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ పూర్ణచంద్ర కుమారుడు బెల్లంకొండ రమేష్ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటాడు. పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండేవాడని, అయితే గత నాలుగు సంవత్సరాలుగా పొలం సేద్యంలో ఆశించిన ఫలితం దక్కకపోగా అప్పులపాలై, ఆ అప్పులను ఎలా తీర్చాలో అర్థం కాక మనస్థాపానికి గురై శుక్రవారం గడ్డి మందును సేవించగా చుట్టుపక్కల వారు గమనించి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం సత్తెనపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మంగళగిరిలోని ఎన్నారై హాస్పటల్‌లో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. హాస్పటల్ వారు అందించిన సమాచారంతో స్థానిక పోలీసులు హాస్టటల్‌కు వెళ్లి పంచనామా చేసి పోస్ట్‌మార్టం నిమిత్తం గర్నమెంట్ హాస్పటల్‌కు తరలించారు. పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా పక్కాల జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త : ప్రముఖ న్యాయవాది, సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలతో ఆయనను ముంచెత్తారు. శనివారం నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో జరిగిన ఆయన జన్మదిన వేడుకలలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, పూర్వ శాసనసభ్యులు



యర్రం వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని ముందుగా పక్కాల సూరిబాబు చేత కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గజ మాలలు వేసి అభినందనలు తెలియజేశారు. అలాగే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు వల్లంధర్ల సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, వైస్ ఛైర్మన్లు షేక్.నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు పల్స్ ఆక్సీమీటర్స్ అందజేత

సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో వారి మిత్రులు కిరణ్ నరసరావుపేట వారి సహకారంతో శనివారం రూ.10 వేల విలువ చేసే పల్స్ ఆక్సీ మీటర్స్ అందించారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ హాస్పటల్ అభివృద్ధి కొత్త రామకృష్ణ ఎంతో సహకారం



అందించారని ఎప్పుడు ఏ చిన్న అవసరమైనా స్పందించి హాస్పటల్ అభివృద్ధిలో తనవైన ముద్ర వేసుకున్నారని అభినందించారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ హాస్పటల్ ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు సహకారంతో హాస్పటల్ దిన దినాభివృద్ధి చెందుతున్నదన్నారు. త్వరలో హాస్పటల్లో ల్యాబ్ కి సంబంధించి మిషనరీ కూడా అందుబాటులోకి తీసుకువచ్చి మంత్రి అంబటి రాంబాబుచే ప్రారంభింపజేస్తామన్నారు. తాము అడగగానే స్పందించి సహకారం అందించిన మిత్రులు కిరణ్ కు అభినందనలు తెలిపారు. హెడ్ నర్స్ వెంకటేశ్వరమ్మ, చంద్ర, రాధ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల విస్తృత సమావేశం

సత్తెనపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్ లో గల కన్నా క్యాంప్ కార్యాలయంలో శనివారం ముప్పాళ్ళ మండల తెలుగుదేశంపార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో టిడిపి ఇన్ చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీలోని సూపర్ సిక్స్ పథకాలైన మహాశక్తి, అన్నదాత, పూర్ టు



రిచ్, యువగళం, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం ఈ పథకాల వల్ల బాబుతోనే మన భవిష్యత్తుకు గ్యారంటీ అని గ్రామాల్లోని ప్రజలకు వివరించే విధంగా కార్యకర్తలందరూ పని చేయాలన్నారు. ఈ కార క్రమంలో ముప్పాళ్ళ మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముప్పాళ్ళ మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

దుర్గి, నవంబర్ 11, ప్రభాతవార్త : 56వ గ్రంథాలయ వారోత్స వాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దుర్గి గ్రంథాలయశాఖ పులిబండ్ల వేణుగోపి తెలిపారు.14వ తేదీ గ్రంథాలయ వారోత్స వాల ప్రారంభ వేడుకలు, జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించటం జరుగుతుందన్నారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శ, వ్యాసరచన పోటీలు, గ్రంథాలయాలు- వాటి ఆవశ్యకత జూనియర్స్ విభాగంలో ప్రజాస్వామ్యం ఓటువిలువ, సీనియర్స్ విభాగంలో జరుగుతాయన్నారు.16వ తేదీన చిత్రలేఖన పోటీలు, 19వ తేదీన ప్రకృతి పర్యావరణం జూనియర్స్ విభాగంలో, జాతియోద్యమ నాయకులు, సీనియర్స్ విభాగంలో. 17వ తేదీన డిబెట్ పోటీలు సమాజంపై సాంకేతిక ప్రభావం జూనియర్స్ విభాగంలో, మాదక ద్రవ్యాలను కలిగే దుష్ప్రభావాలు సీనియర్స్ విభాగంలో. 18వ తేదీన క్విజ్‌పోటీలు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో జరుగుతాయన్నారు. 19వ తేదీన ముగ్గుల పోటీలు, 20వ తేదీన గ్ర ంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్రమం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందచేయటం జరుగుతుందన్నారు. ఈ పోటీలు జూనియర్స్ విభాగంలో 5,6,7 తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటలకు, సీనియర్స్ విభాగంలో 8, 9, 10 తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి ఇంగ్లీషు, తెలుగు మీడియాలలో నిర్వహిస్తామన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులను మాత్రమే అనుమతించటం జరుగుతుందన్నారు. గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా దీర్ఘకాలంగా ధరావత్తు దారులనుంచి తిరిగిరాని పుస్తకములు నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా తీసుకొనబడునని గ్రంథాలయ అధికారి తెలిపారు.

# మానవ సేవే మాధవ సేవ

పొన్నూరు, నవంబరు 11,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకొనేందుకు ముందుకు రావాలని మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు అన్నారు. స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిన మాట్లాడుతూ వృద్ధులకు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం జనవరి



నుంచి రూ.3వేలు ఫించన్ ఇస్తుందన్నారు. పేదలను, మధ్యతరగతి ప్రజలకు అవసరమైన పథకాలను రూపొందించి అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరు సంపాదించిన సొమ్ములో కొంత సేవా కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గేరా సుబ్బయ్య, పఠాన్ బాబూఖాన్, మొల్లా కరీమ్, నాగళ్ళ శ్రీనివాస్, దొంతిబోయిన నాగేశ్వరరావు, చింతలపూడి మురళీకృష్ణ, షేక్ నాజర్, సయ్యద్ సంధాని తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి వలసల పరంపర: వేగేశన

బాపట్ల,నవంబర్11,ప్రభాతవార్త : అధికార పార్టీ వైసిపి పాలన పై వ్యతిరేకతతో,టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో వైసిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీలో కి చేరుతునా న్నరని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీకార్యాలయంలో నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం బుద్ధాం



గ్రామానికి చెందిన ఎస్టీ యానాది కాలనీ వాసులు వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారిని వేగేశ నరేంద్రవర్మ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర భ్ంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రాన్నున ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక వి ధానాలను అనుసరిస్తున్న వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బుద్ధంగ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు నర్రా వెంకటస్వామి,కాకర్లపూడి భాస్కర్‌రాజు అధ్వర్యంలో పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరిన యానాది కాలనీ వాసులకు వేగేశ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్రా ఏడుకొండలు,కొమరగిరి సూరిబాబు,అంకమ్మ,ఇండ్ల వెంకటేశ్వర్లు,మన్నెం రామారావు,శేసూరి రాఘవ,పులి వెంకటేశ్వర్లు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 'నవరత్నాలు' పేరుతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

బాపట్ల,నవంబర్11,ప్రభాతవార్త : నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను వైసిపి పార్టీ నవమోసాల పాలు చేసిందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరేంద్రవర్మ మాట్లాడుతూ ధరలు,పన్నులు,చార్జీలు,అప్పులు,బాదుడుతో 52 నెలల వైసిపి పాలనలో ఒక్కో కుటుంబం పై అదనపు భారం మోపారన్నారు. విద్యుత్ చార్జీల భారం రూ. 57వేల కోట్లు మోపారని అయినా ప్రజలకు కరెంటు కొతలు తప్పటం లేదన్నారు. నాసిరకం మద్యం పోసి 35లక్షల మందిని రోగాలకు గురిచేసారన్నారు. అందులో 30వేల మంది ప్రాణాలు పోవడం వలన వారి భార్యల మాంగళ్యాలు



మంట కలిసాయన్నారు.ఈ ఆర్యో విపత్తును కప్పిపుచ్చుకునెందుకు ఆరోగ్య సురక్ష అని జగన్నాటకాలుడతున్నారన్నారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి నాలుగు రెట్ల ఇసుక రేట్లు పెంచి భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125రకాల వృత్తుల వారి వ్యాపారాన్ని దెబ్బతీసారన్నారు. 30 లక్షల భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. అమ్మవడికి రూ.13వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70వేలు కొట్టేస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1.14,000కోట్లు దారి మల్లించారన్నారు. అన్నా క్యాంటిన్,పసుపు ,కుంకుమ,నిరుద్యోగబృతి, పండుగ కానుకలు వంటి 120 సంక్షేమ పదకాలు రద్దు చేశారని ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,ఖాసీం, గుడిపల్లి సాంబశివరావు,,బాజి,చెన్నుపాటి కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర ప్రాంతాల పరిశీలన

బాపట్ల,నవంబర్11,ప్రభాతవార్త : బాపట్ల పట్టణంలోని యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పీ వెంకటేశులు మాట్లాడుతూ బాపట్లజిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిని ప్రాంతాలను



పరిశీలించారు.పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన చీల్‌రోడ్డు జంక్షన్‌ను బాపట్ల ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కే.సుధాకర్ తో క లిసి స్వయంగా పరిశీలించారు.అ ప్రదేశంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రో డ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవల్సి న జాగ్రత్తలు,చర ్యలను గురించి వివరించారు.

## 'మౌలానా అజాద్ సేవలు నిరూపమానం'

బాపట్ల,నవంబర్11,ప్రభాతవార్త : దేశంలో విద్యారంగం అభివృద్ధికి మౌలానా అబుల్ అజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని బాపట్ల శాసనసభ ్యలు కో నా రఘుపతి అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం అవరణలో శనివారం అబుల్‌కలాం అజాద్ జయంతి కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోనా రఘుపతి



మాట్లాడుతూ మౌలానా అజాద్ సేవలు నిరుపమానమైనవి అని అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో జాతి కోస ం విశేషంగా కృషి చేశారనా న్నరు. భారత దేశ తొలి విద్యాశాఖామంత్రిగా పనిచేసి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. ఆయనజన్మధినోత్స వాన్ని జాతీయ విద్యాధినోత్స వంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ముస్లీంల అభ్యున్నతి,దేశ ప్రజల ఐక్యతకు ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించిందన్నారు. మౌలానా అజాద్ పేరిట ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో అప్పటి అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత దేశం అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో జి.రవీందర్,కలెక్టర్ ఏవో కె.గోపికృష్ణ,వక్ఫ్ బోర్డు కమిటి అధ్యక్షులు షేక్ జిలాని,ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్‌హుస్సే న్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పటిష్టమైన విద్యావ్యవస్థకు పునాదులు వేసిన ఆజాద్

బాపట్ల,నవంబర్11,ప్రభాతవార్త : దేశంలో పటిష్టమైన విద్యావ్యవస్థకు పునాదులువేసిన మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని జిల్లా కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ అధ ్యక్షులు పఠాన్ రాజేష్ అన్నారు. ఆజాద్ 135వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక స్థానిక అంబేద్కర్ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు గంటా అంజిబాబు అదేశాల మేరకు మౌలానా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉన్నత చదువుల కోసం విదేశాల్లోని విద్యార్థులు భాతరదేశానికి వచ్చి చదువుకోవాలని కలలుగన్నారు.ఈనాటి ఐఐటికి ఆనాడే రూపకల్పన చేసి భారతదేశంలో ఉన్నత చదువుల కోసం విదేశాల నుండి విద్యార్థులను ఈ దేశం వచ్చేందుకు ఆనాడే రూపకల్పన చేసిన గొప్ప విద్యాసంస్కరణకర్త ఆజాద్ అన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో క్విట్ ఇండియా, ఖిలాఫత్ సహాయ నిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం వంటి ఉద్యమాల్లోపాల్గొన్న గొప్పదేశభక్తుడు అన్నారు. దేశ విభజన సమయంలో ఆయన తీవ్ర మనస్థాపం చెందారన్నారు. హిందు, ముస్లింల ఐక్యతకు ఆజాద్ ఎంతగానో



కృషిచేశారన్నారు. దేశంకోసం తన సర్వసా ్వన్ని త్యాగంచేసిన గొప్ప దేశభక్తుడు అని అన్నారు. 1992 లో భారత రత్న పురస్కారాన్ని పొందారన్నారు. ఆజాద్ పలు పత్రికలుప్రారంభించి విజ్ఞాన పరిమళాలను వెదజల్లారన్నారు. ఆయన జీవితం నేటియువతకు స్ఫూర్తిదాయకం కావాలని ఆయన కోరారు.భారత దేశం తోలి విద్యాశాఖామంత్రిగా 11 సంవత్స రాలు పనిచేసి విద్యాశాఖలో అనేక సంస్కరణలనుతీసుకువచ్చారన్నారు.దేశ భవిష్యత్ అనేది తరగతి గదుల్లోనే రూపొందించబడుతుందనే సూక్ష్మాన్ని గ్రహించిన వ్యక్తి మౌలానా అజాద్ అ కాలంలోనే ఐఐటి వంటి చదువులకు నాంది పలికిన ఆయన అశయాలను బాపట్లజిల్లాలో ,నియోజకవర్గంలో గ్రామాల్లోకూడా విస్తరింపజేస్తూ కాం గ్రెస్‌పార్టీ అనునిత్యం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దోనేపూడిరవి,నక్కల రాంబాబు,బక్కారోశయ్య,శీలం సాగర్,తదితరులు పాల్గొనా న్నరు.

## రహదారులకు మరమ్మతులు



మాచర్ల, నవంబర్ 11 ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 15వ తేదీన మాచర్ల పట్టణానికి విచ్చేయనుండడంతో ఆర్అండ్‌బి శాఖ అధికారులు రహదారులకు మరమ్మతులకు చేపట్టారు. ఇప్పటి వరకు గుంతలమయంగా దర్శనమిచ్చిన రహదారులు రూపురేఖలు మారనున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారి అయిన రింగురోడ్డు సెంటర్ నుంచి బస్టాండ్ వరకు రహదారి గుంతల మయంగా మారింది. శనివారం అధికారులు ఆ గుంతలను పూడ్చే పనిలో పడ్డారు. కంకర, తారు పోసి గుంతలను పూడ్చి మరమ్మతులు నిర్వహించారు.

## ఉన్నత స్థానాలకు చేరుకోవాలి: జున్నా శ్రీనివాసరెడ్డి



మాచర్ల, నవంబర్ 11 ప్రభాతవార్తః విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో చక్రధర్ డిగ్రీ, పీజీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు జరిపారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసిస్తేనే మంచి మార్కులతోపాటు మంచి ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. తద్వారా కళాశాలకు, తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన వారవుతారన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, కళాశాల డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, లయన్స్ గవర్నర్స్ అడ్వయిజర్ చుండూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు



మాచర్ల, నవంబర్ 11 ప్రభాతవార్తః మాస శివరాత్రిని పురస్కరించుకొని పట్టణంలోని రామప్పస్వామి శనివారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలతోపాటు బిల్వ పత్రాలతో ప్రత్యేక అభిషేకాలు జరిపారు. అలాగే ఆలయంలో పలు రకాల హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యలమంద, సత్య నారాయణ, చంద్రశేఖరరావు, వెంకటరత్నం, అంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండె సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలిః డాక్టర్ రామకోటయ్య

మాచర్ల, నవంబర్ 11 ప్రభాతవార్తః గుండె సంబంధిత సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్



రామకోటయ్య అన్నారు. పట్టణంలోనీ వీఎల్ దత్తు ఆడిటోరియంలో రోటరీక్లబ్, కేసీపీ ఆధ్వర్యాన నిర్వహించిన గుండె ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుండె సంబంధిత సమస్యలు వచ్చినప్పుడు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. వెంటనే వైద్యుడిని సంప్రదించి తగు చికిత్స తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో విజయవాడకు చెందిన హెల్ప్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు. పలు వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. సుమారు 250 మంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసీపీ మేనేజర్ వెంకటరమణ, చిన్ని సత్యనారాయణ, పఠాన్ నాగూర్‌వలి, పందిరి నరసింహారావు, తుమ్మల సత్యప్రసాద్, మస్తాన్‌వలి, చందోలు నాగేశ్వరరావు, తిర్లిక శ్రీనివాసరావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర, సిడిమాను ఉత్సవం



గురజాల, నవంబర్ 11 ప్రభాతవార్తః పట్టణంలోని గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ జాతర, సిడిమాను ఉత్స వాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన కార్యక్రమాలను సిద్ధం చేశారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సిడిమాను ఉత్స వం జరపనున్నారు. వేలాదిగా భక్తులు ఈ సిడిమాను ఉత్స వంలో పాల్గొననున్నారు. దేవాలయాన్ని ఇప్పటికే రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు. కన్నుల పండువగా అమ్మవారి జాతర జరిపేందుకు ఆలయ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పొన్నూరు, నవంబరు 11,ప్రభాతవార్త: సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో ఈ నెల 27,28,29తేదీలలో జరిగే మహా కుంభాభిషేక మహోత్స వాన్ని విజయవంతం చేసేందుకు ధర్మకర్తల మండలి సభ్యులు, మహాకుంభాభిషేక నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు సమన్వయంతో పనిచేయాలని ధర్మకర్తల మండలి డైరెక్టర్ కిలారి లక్ష్మీ సరస్వతి సూచించారు. స్థానిక దేవాలయం శనివారం మహా కుంభాభిషేక మహోత్స వానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ సరస్వతి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, ఈ ప్రాంత అంతా సుభిక్షంగా ఉండాలని,



ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ చేసే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మహా కుంభాభిషేక కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై శ్రీ భావదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు. మహా కుంభాభిషేక మహోత్స వ నిర్వహణ కమిటి సభ్యుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే మహా కుంభాభిషేక మహోత్స వానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొనాలని కోరారు. వివరాలకు కమిటి సభ్యులను సంప్రదించాలని కోరారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో పాల్గొనేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రూ.10,116/- చెల్లించిన దంపతులను మూడు రోజులపాటు జరిగే హోమ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, సభ్యులు పల్లికల శ్యామ్, సీహెచ్ఎల్ఎన్ ప్రభాకర్, అర్చకస్వామి పరాశరం రఘునాథబాబు, కొల్లిపర రమేష్‌బాబు, మండ్రు అనిత, కొల్లిపర శ్రీనివాస్ తదితరులున్నారు.

# సందడి చేయబోతున్న 'టైగర్3'

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ జంటగా పలు చిత్రాల్లో నటించి ఇంఇయన్ సిల్వర్‌స్క్రీన్‌పై మోస్ట్ సక్సెస్‌ఫుల్ జోడీగా పేరు సంపాదించుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఏది.. దీపావళి ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు.. తొలిసారి ఈ జోడీ నటించిన టైగర్ 3 దీపావళికి సందడి చేయనుంది.. తమ అభిమానులు, సినీ ప్రేక్షకులనే కాదు. యావత్ ప్రపంచానికి వీరు తమఅద్భుతమైన ప్రదర్శనతో మెప్పించబోతున్నారు. ఈసందర్భంగా సల్మాన్‌ఖాన్ మాట్లాడారు. దీపావళి పండగకి సినిమా రిలీజ్ కావటం అనేదిఎంతో ప్రత్యేకమైంద న్నారు.. ఎందుకంటే ఆరోజుల్లో విడుదలయ్యే చిత్రాలను ప్రేక్షకులు ఆస్వాదించటానికి ఎక్కువగా



ఇష్టపడతారు.. అలా దీపావళి రోజున విడుదలైన నా చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోయాయని అన్నారు.. అయితే నాకు, కత్రినాకు ఈ దీపావళి పండుగ మరెంతో ప్రత్యేకం అన్నారు. ఎందు కంటే ఇప్పటి వరకు మేం కలిసి నటించిన ఏసినిమా కూడ దీపాశలికి రిలీజ్ కాలేదన్నారు.. తొలిసారి టైగర్ 3 రిలీజ్ కానుంది.. కాబట్టి మేం ఎంతో ఆనందంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నామన్నారు.. దీపావళి అంటే వ్యక్తులే కాదు. కుటుంబాలు కూడ ఒక చోటికి చేరుతాయి.. నాకు కావాల్సిన వారితో దీపావళి పండుగను సెలబ్రేట్ చేసుకోవటానికి ఇష్టపడతానని అన్నారు. అలాగే నా కుటుంబ సభ్యులందరితో కలిసి టైగర్ 3 సినిమాను చూస్తానని, అందరూ ఈ సిని మాను బిగ్‌స్క్రీన్‌పై చూసి అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్‌నుపొందుతారని భావిస్తున్నానని అన్నారు. కత్రినా కైఫ్ మాట్లాడుతూ, దీపావళి పండుగ అంటే అందరికీ ప్రత్యేకమైందని, అయితే ఏఈడా నాకు మరింత ప్రత్యేకం అన్నారు. టైగర్ 3 రిలజ్ అవుతుందని అన్నారు. చెడుపై మంచి ఎలా విజయం సాధించిందనే విషయాన్ని ఇందులో చూపించామని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి రోజునే టైగర్ 3 రిలీజ్ కావటం ఆనందంగా ఉందన్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై మనీష్ శర్మ దర్శకత్వంలో ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ భారీ చిత్రం దీపావళి సందర్భంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.

# ధనుష్ ప్రధాన పాత్రలో ఇళయరాజా బయోపిక్

వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో ఇటు దక్షిణాది ప్రేక్షకులనే కాదు. ఉత్తరాది ప్రేక్షకులకు సైతం సుపరిచితుడయ్యారు ధనుష్... ఈ వెర్సటైల్ స్టార్ మరో సెన్సేషనల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఆమూవీ ఏదో కాదు. మాస్ట్రో ఇళయరాజా బయోపిక్.. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంగీత జ్ఞానిగా తనదైన ముద్ర వేసుకున్న ఈయనపై సినిమా రానుండటం అనేది సంగీతాభి మానులతో పాటు ఇళయరాజా అభిమానులను, సినీ ప్రేక్షకులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తింది... ఈచిత్రాన్ని కనెక్ట్ మీడియా, మెర్క్యురీ గ్రూప్ సంస్థలు కలిసి రూపొందించనున్నాయి... ఈనిర్మాణ సంస్థల కలయికలో తొలి చిత్రంగా రూపొందనున్న ఈ బయోపిక్ షూటింగ్ అక్టోబర్ 2024లో ప్రారంభమై 2025 మధ్యలో విడుదల కానుంది.. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా అనేక మెగా బడ్జెట్ చిత్రాలను కనెక్ట్ మీడియా , మెర్క్యురీ గ్రూప్ కలిసి సంయుక్తం గా నిర్మించబోతున్నాయి.. సౌత్ సినీ ఇండస్ట్రీని దృష్టిలో పెట్టుకుని కనెక్ట్ మీడియా సహకారంతో మెర్క్యురీ మూవీస్ అనేక ప్రత్యేక యూనిట్‌ను మెర్క్యురీ గ్రూప్ ఇండియా ఆవిష్కరించింది.. ఇకపై సరికొత్త సినిమాలను, కంటెంట్‌ను అందించేందుకు సిద్ధమైంది.. దక్షిణాదిలోని సినిమా,



ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీకి క్లాస్ గ్లోబల్ ప్రాక్టీస్‌లు, స్ట్రక్చర్డ్ స్టూడియో ప్రొడక్షన్‌లో అత్యుత్తమంగా తీసుకురావటంతో కొత్త శకానికి నాంది పలికినట్టు అవుతుంది. వీరి కలయిక రాబోయే దశాబ్దంలో గణనీయమైన వ్యాపార వృద్ధిని అందిస్తుంది.. దీన్ని ఇలంపరితి గజేంద్రన్ ముందుండి నడిపించనున్నారు. మెర్క్యురీ గ్రూప్ సిఇఒ, ఎండి శ్రీరామ్ భక్తిశరణ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రాంతీయ కథలకు ఎక్కువంగా డిమాండ్ ఉందని, ప్రాంతీయ కథలతో సినిమాలు తీసేనత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు. మాకు ఇంటర్నేషనల్ వైడ్‌గా వ్యాపారం చేసిన అనుభవం ఉందని, ఇక ముందు లోకల్, ప్రాంతీయ కథలను అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తామని తెలిపారు. కనెక్ట్ మీడియాతోఏర్పాటు చేసిన ఈ వెంచరన మీద మాకు ఎంతో నమ్మకం ఉందని, కనెక్ట్ మీడియా మాకు విశ్వసనీయ భాగస్వామి మాత్రమే కాకుండా వినోద పరిశ్రమపై స్పష్టమైన బలమైన అవగాహన కలిగిఉందన్నారు.. పరిశ్రమలోని ఇతర విభాగాలవారితోనూ వివిధ వాటాదారులతో మంచి సంబంధాలు కూడ ఉన్నాయన్నారు.

# కొత్త నటీనటులతో నూతన చిత్రం

నిహారిక కొణిదెల సమర్పణలో సందీప్ సరోజ్ , యశ్వంత్ పెండ్యాల , త్రినాధ్ వర్మ, ప్రసాద్ బెహరా ,ఈశ్వర్ రచిరాజు తదితరులు నటీనటులుగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్పి , శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న చిత్రం పూజా కార్య




క్రమాలను హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరిగింది.. తొలి సన్నివేశానికి హీరో వరుణ్‌తేజ్ క్లాప్ ఇచ్చారు. నాగబాబు కెమెరా స్విచ్చాన్ చేశారు. వెంకీ కుడుముల గౌరవ దర్శకత్వం వహిం చారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్క్రిప్టును నిహారిక కొణిదెల, డైరెక్టర్ యధువంశీ సహా యూనిట్ సభ్యులకు అందజేశారు. నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ, మా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఇప్పటి వరకు వెబ్‌సిరీస్‌లు, షార్ట్‌ఫిలింస్ మాత్రమే చేస్తూ వచ్చామని, తొలిసారి ఫీచల్ ఫిల్మ్ స్టార్ట్‌చేశామని తెలిపారు. మాతోపాటు శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ వారు కలిసి ఈసినిమాను నిర్మిస్తున్నారని తెలిపారు. చాలా హ్యాపీగా ఉందన్నారు.

# కొత్త భామల లక్కీహీరో!



ఇండస్ట్రీలో కొత్త భామలకు లక్కీహీరోగా ఆయన పేరొందారు.. తెలుగు సినిమా రంగంలో ఎన్నోవిలక్షణమైన పాత్రలు పోషించిన నటుడు, కథానాయకుడు మల్లంపల్లి చంద్రశేఖరరావు ఉరఫ్ చంద్రమోహన్...175 చిత్రాల్లో హీరోగా, ఇతర పాత్రలతో మొత్తంగా 932 చిత్రాల్లో ఆయన నటించి తెలుగుప్రేక్షకుల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నసీనియర్ నటుడు.. 1966లో రంగులరాట్నం చిత్రంతో సినీ కెరీర్ ఆరంభమైంది.అప్పటినుంచి సహనాయకుడిగా కథానాయకుడిగా, హాస్యనటుడిగా, క్యారెక్టర్ నటుడుగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలకు జీవం పోశారు. ప్రధానంగా కామెడీ పాత్రల ద్వారా చంద్రమోహన్ చిరకాలం గుర్తుంటారు. సిరిసిరిమువ్వలో జయప్రద, పదహారేళ్ల వయసు చిత్రంలో శ్రీదేవి, తమ నటన జీవితం ప్రారంభంలో



చంద్రమోహన్‌తో నటించి తర్వాత తారాపథంలో ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఆయన నటించిన ఆఖరి చిత్రం 2017లో వచ్చిన ఆక్సిజన్ సినిమాలో నటించారు.
చంద్రమోహన్ కృష్ణాజిల్లాకు చెందిన పమిడిముక్కల గ్రామంలో 1942 మే 23న మల్లంపల్లి వీరభద్రశాస్త్రి, శాంభవి దంపతులకు జన్మించారు. ఆయన అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్‌రావు, ఆయన వ్యవసాయ కళాశాల, బాపట్లలో బిఎస్సీ పూర్తిచేసి, కొంతకాలం ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసుకు పయనమయ్యారు. హీరోగా రంగుల రాట్నం (1966) చిత్రంతో మొదలుపెట్టి, హాస్యనటుడిగా మారి తర్వాత కాలంలో క్యారెక్టర్ నటుడిగా తెలుగు చిత్రసీమలో స్థిరపడ్డారు,. చంద్రమోహన్ నటించిన కొన్ని చిత్రాలు

సుఖదు:ఖాలు, పదహారేళ్ల వయసు, సిరిసిరిమువ్వ, సీతామాలక్ష్మి మొదలైనవి హిట్ అందుకున్నాయి..ఆ కాలంలో ఆయనతోఎందరో కథానాయికగా నటించి అగ్రస్థానాన్ని చేరుకునాననరు. శ్రీదేవి, మంజుల, రాధిక, జయప్రద, జయసుధ, ప్రభ, విజయశాంతి, తాళ్లూరి రామేశ్వరి మొదలైన వారు ఈ కోవకు చెందినవారే.. చంద్రమోహన్ భార్య జలంధర రచయిత్రి. కొన్నికథా సంకల నాలను ఆమె వెలువరించారు.

**పురస్కారాలు:** 2005లో అతొనొక్కడే సినిమాతో ఉత్తమ క్యారెక్టర్ నటుడుగా నందిపురస్కారం అందుకున్నారు. 2021 తెలుగు బుక్‌ఆఫ్‌రికార్డ్స్ గుర్తింపుపొందారు. తొలిసారిగా 14దేశాల నుంచి రచయితలు చంద్రమోహన్ నటించిన సుమారు 108 చిత్రాలపై విశ్లేషణ చేయగటం గమనార్హం. చంద్ర మోహన్ తెలుగు చిత్ర సీమలో గొప్ప నటుడైతే.. ఆయన భార్య జలంధర ప్రముఖ రచయిత్రి.. దాదాపు100కి పైగా కథలు,పలు నవలలు రాశారు. సాహిత్య పురస్కారాలను కూడ ఆమె అందుకున్నారు. వివాహం తర్వాత కూడ ఇద్దరి ప్రయాణాలు ఎంతో సాఫీగా సాగాయి... రంగాలు వేరైనా ఒకే తాటికిందకి వచ్చేవి కావటంతో ఏనాడూ ఎలాంటి మనస్పర్ధలు చోటు తావులేదు.. ఆలు మగల జీవితం ఎంతో సంతోషంగా సాగింది. అంతేకాదు ఆదర్శ దంపతులుగా జీవిత సాఫల్య పురస్కారం కూడ అందుకున్నారు. జలంధర బిఎ ఎకనామిక్స్ చేశారు. ఈ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. మధుర మీనాక్షి, మాధవి ఉన్నారు.. సాహిత్య,నటనా రంగంలో భార్యభర్తలు ఉన్నా పిల్లల్ని మాత్రం సినిమా రంగంవైపు తీసుకురాలేదు.. సినిమా అనేది కుటుంబంలో తనతోపాటు ముగిసిపోవాలని చంద్రమోహన్ అనేవారు.. పిల్లల్ని తీసుకు రావటం ఇష్టం లేదని ఓ సందర్భంలో ఆయన వ్యాఖ్యానించారు. దీంతో ఇద్దరు పిల్లలు చదువుల తర్వాత మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. మీనాక్షి అమెరికాలో సైకాలజిస్టు కాగా, మాధవి చెన్నైలో వైద్యవృత్తిలో ఉన్నారు. కళాతపస్వి కె.విశ్వనాథ్ చంద్రమోహన్‌కు దగ్గర బంధువు అవుతారు.. చంద్రమో హన్ సినిమాల్లోకి రావటానికి ఒకవిధంగా విశ్వనాథ్ కార ణం.. ఆ తర్వాత ఆయన ఎదుగుదలలో విశ్వనాథ్ ఉన్న సంగతి తెలిసిందే.



**కళాతపస్వి కె.విశ్వనాథ్ చంద్రమోహన్‌కు దగ్గర బంధువు అవుతారు.. చంద్రమో హన్ సినిమాల్లోకి రావటానికి ఒకవిధంగా విశ్వనాథ్ కారణం.. ఆ తర్వాత ఆయన ఎదుగుదలలో విశ్వనాథ్ ఉన్న**




ప్రత్యేకించి మొదట్లో విశ్వనాథ్ సినిమాలతోనే చంద్రమోహన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. ఇదేవిషయాన్ని చంద్రమోహన్ చాలా సార్లు గుర్తుచేసుకునేవారు. అలాగే ప్రస్తుతం నిర్మాతగా రాణిస్తున్న శివలంక కృష్ణప్రసాద్ చంద్రమోహన్‌కు స్వయానా మేనల్లుడు..

**సినీ ప్రముఖుల సంతాపం**

చంద్రమోహన్ మృతిపట్ట ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ సంతాపం తెలిపారు. పౌరాణిక చిత్రాలు, కుటుంబ కథాచిత్రాలు, తన హాస్యనటనతో తెలుగు ప్రేక్షకులను చంద్రమోహన్ ఆకట్టుకున్నారని గుర్తుచేసు కున్నారు. చంద్రమోహన్‌తో పాటు పలు చిత్రాల్లో నటించానని, ఆయన మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు లోటు అని పేర్కొనాననరు. చంద్రమోహన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్, రవితేజ, నాని, విక్టరీ వెంకటేష్, కె.రాఘవేంద్రరావు తదితరులు చంద్ర మోహన్‌తో ఉన్న అను బంధాన్ని గుర్తుచేసుకుని ఆయన పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే పలువురు నటీనటులు చంద్రమోహన్ ఇంటికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. సోమవారం చంద్ర మోహన్ అంత్య క్రియలు జరుగుతాయని ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

— కె.సురేష్‌బాబు

**చంద్రమోహన్ నటన సజీవం: ఎపి మా వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా**

చంద్రమోహన్ నటనసినీ చరిత్రలో ఎప్పటికీ సజీవమే నని, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకుడు, దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. లెజండరీ నటుడుచంద్రమోహన్ సంతాప సభను తెనాలిలోని ఎపి మాకార్యాలయంలో నిర్వహించారు. నటుడు వేమూరు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోదిలీజ్ రాజా మాట్లాడుతూ, పదహారేళ్ల వయసు చిత్రంతో శ్రీదేవి నటిగా ఎదగటానికి చంద్రమోహన్ నటించిన అమాయకుడు పాత్ర ఎంతగానో దోహదపడిందన్నారు.. చంద్ర మోహన్ మరణంపట్ల ఎపి మా తీవ్రం సంతాపం వ్యక్తం



చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమలో మాఎపి సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్, నటుడు అమీర్‌చౌదరి, రాయుడు, మా ఎపి సభ్యులు బెల్లంకొండ వెంకట్, షేక్ రఫీ, ఆలియా, సెల్వ అరుణకుమారి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ట్రెడిషనల్ దుస్తుల్లోనూ. సెగలు

'అతిలోకసుందరి' శ్రీదేవి తనయురాలు జాన్వీకపూర్ ప్రత్యేకతల గురించి చెప్పాల్సినపనిలేదు. నటిగా మంచి మార్కులను అనతికాలంలోనే అందుకుంది.. ఇక అల్ట్రామోడ్రన్ డిజైన్స్ అయి నా, ట్రెడిషనల్ దుస్తుల్లోనైనా అమ్మడు సెగలు పుట్టిస్తుంది... అందులోనూ వీరందరిలో కొలు వు దీరిందంటే? ఆ బ్యూటీని మాటల్లో వర్ణించటం సాధ్యం కానిది.. తాజాగా ఈ భామ వంగపువ్వు రంగు చీరలో తళకులీనింది.చీర, రవికలో జాన్వీ అందాల విందు పీక్స్‌లో ఉంది. వంగపువ్వు రంగు చీర, రవికలో వయ్యారి భామ ఒదిగిపోయింది. 360 డిగ్రీల్లో అమ్మడుఅందాల ఆవిష్కరణ చూస్తే చీరలోనే ఇంత సాధ్యమా? అన్పించేలాుంది.. ఇక అమ్మడు వీపునిండుగా పుట్టుమచ్చలు అంతే హైలెట్ అయ్యాయి.

# 'సత్యభామ' టీజర్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌నరోల్‌లో నటిస్తున్న సినిమా సత్యభామ.. ఈచిత్రంలో ఆమె పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ క్యారెక్టర్‌లోనటిస్తున్నారు. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబి తిక్క ,శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈసినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. దీపావళి కానుకగా సత్యభామ టీజర్‌ను రిలీజ్ చేశారు.. టీజర్ చాలా ఆసక్తికరంగా సాగింది. ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేక పోతుంది పోలీసు ఆఫీసర్ సత్యభామ... అప్ప టి నుంచి ఆమె గిల్టీ ఫీలింగ్‌తో బాధపడుతూ ఉంటుంది. పై అధికారులు సత్య ఈ కేసు నీచేతుల్లోలేదు అని చెబితే. కానీ ఆ ప్రాణం నా



చేతుల్లోనే పోయింది.సార్ అంటుంది.. సత్య అమాయకురాలైన యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది సత్యభామ.. ఈ వేటను మన ఇతిహాసాల్లో నరకాసుర వధ కోసంయుద్ధ రంగంలో అడుగుపెట్టిన సత్యభామ సాహసంతో పోల్చుతూ ప్లే అయ్యే బ్యాక్‌గ్రౌండ్‌న సాంగ్ ఆకట్టుకుంది.. ఈ కేసును క్లోజ్ చేసేది లేదన్న సత్యభామ.. యువతి హత్యకు కారణమైన హంతకులను చట్టం ముందు నిలబెట్టిందా? లేదా? అనే అంశాలతో టీజర్ సాగింది..

# 'అజాగ్రత్త' పోస్టర్, 'బైరా దేవీ' టీజర్

కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి సతీమణి, కన్నడ పాపుల్ నటి రాధికా కుమారస్వామి పుట్టినరోజు సందర్భంగా ఆమె నటిస్తున్న కొన్ని సినిమాల అప్‌డేట్స్ వచ్చాయి.. అజాగ్రత్త, బైరాదేవీ చిత్రాల నుంచి అప్‌డేట్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. అజాగ్రత్త సినిమాను శశిధర్



తెరకెక్కిస్తున్నారు. శ్రీ దుర్గా పరమేశ్వరి ప్రొడక్షన్‌లో రవిరాజ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో ఈ మూవీని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీస్తున్నారు.. ది షాడోస్ బిహైండ్ ది కర్మ అనేది ఈచిత్రానికి ట్యాగ్‌లైన్.. యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈచిత్రంలో బాలీవుడ్ స్టార్లు సైతం నటిస్తున్నారు.. వారి పేర్లు త్వరలోనే ప్రకటించ బోతున్నారు. రాధికా కుమారస్వామి బర్త్‌డే సందర్భంగా ఆమెపాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఏడు భాషల్లో రిలీజ్ చేవారు. దీపావళికి తగ్గట్టుగానే ఈ పోస్టర్ ఉంది.. చీర కట్టులో రాధిక, వెనకాల ఆ దీపాలు పండుగ వాతా వరణాన్ని ప్రతిబింభించేలా ఉంది. ఇక బైరాదేవీ విషయానికొస్తే., టీజర్ ఆసక్తికరంగా ఉంది.. కష్టాల్లో ఉన్న ప్రజలనుకాపాడే అఘోరాగా రాధిక కన్పించారు. పోలీసు క్యారెక్టర్‌లోరమేష్ అరవింద్ నటించారు. ఈమూవీని రాధిక తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. శ్రీ జై ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. రవిరాజ్, యాదవ్‌లు ఈసినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. రంగయాణ రఘు, రవి శంకర్, స్కంద అశోక్, అను ముఖర్జీ, మాళవిక అవినాష్, సుచేంద్ర ప్రసాద్ వంటివారు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.. కేకే సెంథిల్ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అత్యంత భారీఎత్తున ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

# గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఉధృతం

## మరో ఇద్దరు హమాస్ కీలక కమాండర్లు హతం



**జెరూసలేం, నవంబరు 11:** గాజాలో దాడులను కొనసాగిస్తోన్న ఇజ్రాయెల్ సైన్యం తాజాగా మరో ఉగ్రవాదుల స్థావరంపై దాడి చేసింది. ఈ దాడుల్లో గతనెల 7న ఇజ్రాయెల్‌పై దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు హతమయ్యారు. హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలో భీకర దాడులకు పాల్పడుతోంది. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7 నాటి దాడుల్లో పాల్గొన్న హమాస్ నక్బా యూనిట్ లోని ఉగ్రవాదుల్ని ఇజ్రాయెల్ రక్షణ దళం హతమార్చింది. మృతి చెందిన వారిలో నక్బా యూనిట్ కమాండర్ అహ్మద్ మూసా, పశ్చిమ జబాలియాలోని ఉగ్రవాదుల బృందానికి కమాండర్‌గా వ్యవహరిస్తున్న ఒమర్ అల్హంది ఉన్నట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఇజ్రాయెల్ నిఘా విభాగం దిశానిర్దేశంతో ఈ దాడులు చేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌పై దాడికి సిద్ధమవుతోన్న 19 మంది ఉగ్రవాదులపై శుక్రవారం రాత్రి ఐడిఎఫ్‌కు చెందిన 252వ డివిజన్ సైనిక బృందం దాడి చేసింది. అలాగే, సముద్ర తీరంలో 20 రాకెట్ లాంచర్లున్న కంటైనర్‌ను తమ 401వ ఆర్మోర్డ్ బ్రిగేడ్ కంబాట్ యూనిట్ గుర్తించి, ధ్వంసం చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా గాజా స్ట్రిప్‌లో ఆరోగ్యవ్యవస్థ కుప్పకూలుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. అక్కడి 36 ఆస్పత్రులు నిరుపయోగంగా మారాయని వెల్లడించింది. ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఐరాస భద్రతా మండలిలో మాట్లాడుతూ గాజాలో పరిస్థితుల్ని వివరించారు. 'క్షతగాత్రులు, రోగులతో ఆస్పత్రుల కారిడార్లు నిండిపోతున్నాయి. శవాగారాల్లోకి మృతదేహాలు వస్తూనేఉన్నాయి. అనస్థీషియా లేకుండా శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిరాశ్రయులైన వేలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. అక్కడి ఆరోగ్య వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోతోంది. ప్రస్తుతం ఏదో ఒకవిధంగా గాజాలోని ప్రజల ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన సాయాన్ని కొనసాగిస్తున్నాయి' అని టెడ్రోస్ తెలిపారు.

**గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అంధకారమయం**

గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్ షిఫా వద్ద ఇజ్రాయెల్ హమాస్ మధ్య భీకర పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయి రోగులు అవస్థలు పడుతున్నారు. ఉత్తర గాజాలో భీకరంగా భూతల దాడులు సాగిస్తున్న ఇజ్రాయెల్ దళాలు.. ఈ ప్రాంతంలోని అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రిని చుట్టుముట్టాయి. హాస్పిటల్‌వద్ద హమాస్ ఉగ్రవాదులతో ఐడిఎఫ్ తీవ్రంగా పోరాడుతోంది. బాంబులతో విరుచుకుపడుతోంది. దీంతో అల్‌షిఫాఆస్పత్రి అంధకారంలో చిక్కుకుపోయిందని వైద్యులు వెల్లడించారు. ఇంధనంలేక చివరిజనరేటర్ కూడా నిలిచిపోవడంతో ఓ పసికందు సహా ఐదుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఈ ఆస్పత్రివద్ద వేలమంది పౌరులున్నారు. హమాస్ ప్రధాన కమాండ్‌సెంటర్ ఈ ఆస్పత్రి కింద ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం ఇటీవల వెల్లడించింది. ఇక్కడ సామాన్య పౌరులను హమాస్ మానవ కవచాలుగా వాడుకుంటోందని ఆరోపించింది. ఈ క్రమంలోనే ఆస్పత్రివద్ద దాడులను మరింత పెంచింది. 'ప్రస్తుతం ఇక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెడికల్ పరికరాలు కూడా అందుబాటులో లేవు. రోగులు, ముఖ్యంగా ఇంటెన్సివ్ కేర్‌లోఉన్నవారు ఒక్కొక్కరుగా ప్రాణాలు విడుస్తున్నారు.'అని అల్ షిఫాఆస్పత్రి డైరెక్టర్ మహ్మద్ అబు సెల్మియా ఫోన్‌లోచెప్పినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇంధనం లేకపోవడంతో చివరి జనరేటర్ కూడా పనిచేయడం ఆగిపోయింది. దీంతో ఐసియులో ఉన్న ఐదుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని అబ్బాస్ తెలిపారు.

# మా కుటుంబంలో 68 మందిని కోల్పోయా

## పాలస్తీనా శరణార్థి ఆవేదన

**మసాచుసెట్స్, నవంబరు 11 :** హమాస్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు గాజాలో ఇజ్రాయెల్ దళాలు జరుపుతున్న భీకర దాడుల్లో వేలాది మంది పాలస్తీయులు ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ దాడుల్లో తాను 68 మంది కుటుంబ సభ్యులను కోల్పోయానని అగ్రరాజ్యంలో శరణార్థిగా ఉన్న ఓ పాలస్తీనా మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. గాజలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని మసాచుసెట్‌ససెనేటర్ ఎలిజబెత్ వారెన్ ముందు విలపించారు. మసాచుసెట్స్ సెనెటర్ ఎలిజబెత్ ఇటీవల బాస్టన్‌లోని ఓ రెస్టారంట్‌కు వెళ్లారు. అక్కడ సెనెటర్‌ను గుర్తించిన ఓ మహిళ ఆమె వద్దకు వెళ్లి తాను పాలస్తీనా శరణార్థినంటూ పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత గాజాలో నెలకొన్న పరిస్థితి గురించి ఎలిజబెత్‌కు వివరించే ప్రయత్నం చేశారు. నేను గాజా నుంచి వచ్చిన శరణార్థిని మీ ప్రాంతంలోనే ఉంటున్నా. గత మూడు వారాలుగా జరుగుతున్న ఇజ్రాయెల్-హమాస్ పోరులో మా కుటుంబానికి చెందిన 68 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం ఆగేవరకు ఇంకా ఎంత మంది చనిపోతారో తెలియదు. కాల్పుల విరమణ కోసం మీరు పిలుపు నివ్వడానికి ఇంకా మా కుటుంబంలో ఎన్ని ప్రాణాలు పోవాలి? అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాస్టన్‌లో పాలస్తీనా సంతతివారు అధికంగా ఉన్నారు. ఇటీవల కూడా సెనెటర్ ఎలిజబెత్ హాజరైన ఓ కార్యక్రమం వద్ద పాలస్తీనాకు మద్దతుగా కొందరు నిరసన వ్యక్తం చేశారు. గాజాలో కాల్పుల విరమణ జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో సామాన్యపౌరులు మరణించడంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మానవతా దృక్పథంతో గాజాలో కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌ను పలు దేశాలు అభ్యర్థిస్తున్నాయి. అయితే, ఇజ్రాయెల్ మాత్రం కాల్పుల విరమణ ప్రసక్తే లేదని తేల్చి చెబుతోంది. హమాస్ వదనద ఉన్న బందీలను విడిచిపెట్టేదాకా ఈ దాడులు ఆగబోవని ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో అడుగుపెట్టిన ఇజ్రాయెల్ దళాలు.. భీకరంగా భూతలదాడులు చేస్తున్నాయి. హమాస్ సొరంగాలను లక్షనయంగా దాడులకు పాల్పడుతున్నాయి.

# సిసోడియాకు ఆరు గంటల బెయిలు

## భార్యను చూసి తిరిగి జైలుకు వెళ్లిన ఆప్ నేత

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఎనిమిది నెలలుగా తీహార్ జైల్లో వున్న ఆప్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా శనివారం ఆరు గంటల బెయిలుపై విడుదలయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి సీమను చూసేందుకు అనుమతించాలని సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌ను పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ సిటీ కోర్టు ఆయనకు ఆరు గంటల పాటు ఇంటికి వెళ్లేందుకు తన భార్యను చూసేందుకు ప్రత్యేకంగా అనుమతిని ఇచ్చింది. పోలీసు బందోబస్తుతో సిసోడియాను ఆయన ఇంటికి తీసుకువెళ్లి ఆరు గంటల తరువాత తిరిగి తీహార్ జైలుకు తరలించాలని కోర్టు ఆదేశించింది. దీంతో తీహార్ జైలు అధికారులు శనివారం ఉదయం పది గంటల సమయంలో సిసోడియాను జైలు నుంచి బందోబస్తుతో ఆయన ఇంటికి తరలించారు. అనంతరం ఆయన తన భార్య సీమను పరామర్శించి ఆరోగ్యం గురించి వాకబు చేశారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లో వున్న తరువాత తిరిగి జైలు అధికారులతో కలిసి జైలుకు వెళ్లారు. గత ఫిబ్రవరి నెల నుంచి సిసోడియా తీహార్ జైల్లో రిమాండు ఖైదీగా వుండడం తెలిసిందే. సిసోడియా జైలుకు వెళ్లాక ఆయనభార్య ఆ రోగ్యం క్షీణించింది. గతంలో తన భార్యనుచూసేందుకు కోర్టు అవకాశం ఇచ్చినా సమయం కుదరక పోవడంతో వీలుకాలేదు.

# 14 గంటల్లో 800 భూ ప్రకంపనలు!

## ద్వీపదేశం ఐస్‌ల్యాండ్‌లో ఎమర్జెన్సీ ప్రకటన



**ఐస్‌ల్యాండ్, నవంబరు 11:** మన ప్రపంచ చరిత్రలో ఎన్నో విపత్తులు సంభవించాయి. భారీ భూకంపాలు, ప్రళయాలువంటివి చాలా చోటుచేసుకున్నాయి. కానీ, కేవలం 14 గంటల వ్యవధిలోనే 800 భూకంపాలు సంభవించడాన్ని ఎప్పుడైనాచూశారా? ఈ విపత్కర పరిణామం ఐరోపాకు చెందిన ద్వీప దేశం ఐస్‌లాండ్‌లో వెలుగుచూసింది. ఉదయం నుంచి సాయంత్రంవరకు వరుస భూప్రకంపనల కారణంగా ఆ ప్రాంతం వణికిపోయింది. ఈ దెబ్బకు ఎంతో ఆస్తినష్టం జరిగింది. దీంతో.. మరో దారి లేక ఆదేశం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. తొలుత శుక్రవారం తెల్లవారుజామున ఐస్‌లాండ్‌లో భూమి కంపించింది. ఇక అప్పటి నుంచి ఈ ప్రకంపనాల పర్వం కొనసాగింది. శుక్రవారం సాయంత్రం రాజధాని నగరం రెక్జావిక్‌కు 40 కిలోమీటర్ల దూరంలో రెండు బలమైన ప్రకంపనలు సంభించాయి. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపాల తీవ్రత 5.2గా నమోదైంది. ఈ దెబ్బకు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాంతో.. అధికారులు ఆ ప్రాంతంలో రాకపోకల్ని నిలిపివేశారు. ఈ నేపథ్యంలోనే.. 'జాతీయ పోలీసు చీఫ్ పౌర రక్షణ కోసం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు' అని సివిల్ ప్రొటెక్షన్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాదు.. మరింత పెద్ద భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, ఫలితంగా భారీవిస్ఫోటనానికి దారి తీయొచ్చని కూడా హెచ్చరించింది.

రానున్న రోజుల్లో అగ్నిపర్వత విస్ఫోటం సంభవించే ప్రమాదం ఉందని ఐస్‌లాండ్ వాతావరణ విభాగం కూడా అంచనా వేసింది. దాదాపు ఐదు కిలోమీటర్ల లోతులో శిలాద్రవం భూగర్భంలో పేరుకుపోయిందని, అది ఉపరితలం వైపు కదలడం ప్రారంభిస్తే, అగ్నిపర్వత విస్ఫోటనానికి దారితోయొచ్చని పేర్కొంది. అయితే.. శిలాద్రవం పైకి చేరడానికి రోజుల సమయం పడుతుందని, కాబట్టి ఆలోపే తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించింది. మరోవైపు.. గ్రిండావిక్ ప్రాంతంలోనూ భూకంపం రావడంతో.. అక్కడ నివసిస్తున్న 4 వేల మంది ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పరిస్థితులు గంభీరంగా ఉన్నప్పటికీ.. ప్రజల ప్రాణాల్ని రక్షించాలన్న ఉద్దేశంతో అధికారులు తరలింపు కార్యక్రమం చేపట్టారు.

ఇదిలా ఉండగా.. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో ఉన్న ఈ ఐస్‌లాండ్‌లో భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటాలు చోటుచేసుకోవడం సాధారణమే. అక్కడ 33 క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలున్నాయి. 2010లో ఈ ద్వీపానికి దక్షిణాన ఉన్న ఐజాఫ్జల్లాజోకుల్‌లో అగ్నిపర్వతం వద్ద భారీ విస్ఫోటనం సంభవించడంతో.. 1,00,000 విమానాల్ని రద్దు చేశారు. దాంతో 10 మిలియన్‌ల మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. అక్టోబరు నెల ఇప్పటి దాకా (40 రోజులు) ఈ ద్వీప దేశంలో 24 వేల భూకంపాలు నమోదయ్యాయంటే.. అక్కడి పరిస్థితులేమిటో మీరే అర్థం చేసుకోండి. అయితే.. 14 గంటల వ్యవధిలో ఇలా 800 సార్లు భూప్రకంపనలు సంభవించడం మాత్రం ఇదే తొలిసారి.

# 51 ఘాట్‌లలో 24 లక్షల దీపాలు

## ప్రపంచ రికార్డుకు సిద్ధమైన అయోధ్య



**అయోధ్య, నవంబరు 11:** లక్షలాదిదీపాల వెలుగులో ఈ సాయంత్రం అయోధ్య నగరి ధగధగలాడనుంది. సరయూనదీ తీరంలో 24 లక్షల దివ్వెలతో అంగరంగవైభవంగా 'దీపోత్సవ్'ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యధిక దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు నమోదు చేసేందకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యనగరం సిద్ధమైంది. ఏటా సరయూ నదీ తీరాన దీపావళికి ఒకరోజుముందే నిర్వహించే 'దీపోత్సవ్' కార్యక్ర మాన్ని శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. సరయూ తీరం లోని 51ఘాట్‌లలో ఒకేసారి 24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. ఈ సాయంత్రం 6.30గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ నదీతీరంలో సరయూ హారతి నిర్వహించనున్నారు. ఆ తర్వాత నది ఒడ్డున 'దీపోత్సవ్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 వేలమంది వాలంటీర్లు24 లక్షల దీపాలను వెలిగించనున్నారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల బృందం హాజరై డ్రోన్ కెమెరాతో దీపాలను లెక్కించనుందని అధికారులు వెల్లడించారు. అయోధ్య రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నవేళ.. ఈఏడాది ఈ దీపోత్సవ్ మరింత ప్రత్యేకత సంతరిం చుకుంది. 50దేశాలకు చెందిన రాయబారులు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్ర మానికి హాజరుకానున్నారు. దీపోత్సవ్‌కు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీపోత్సవం అనంతరం ప్రత్యేక లేజర్‌షో ఏర్పాటు చేశారు. 2017లో యూపీలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏటా అయోధ్యలో ఈదీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

# ఢిల్లీలో భూకంపం

**న్యూఢిల్లీ, నవంబరు 11:** ఢిల్లీలో మరోసారి భూమి కంపించింది. శనివారం ఢిల్లీలో 2.6 తీవ్రతతో మధ్యాహ్నం 3.36 గంటలకు భూకంపం సంభవించింది. నార్త్ డిస్ట్రిక్ట్‌లో భూమికి 10 కిలోమీటర్ల దిగువన భూకంప కేంద్రం ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు ఎలాంటి నివేదికలు అందలేదు. ఇటీవల కాలంలో దేశరాజధాని ఢిల్లీలో పలుమార్లు భూమి కంపించింది.

హిమాయాలు, ముఖ్యంగా నేపాల్ ప్రాంతంలో భూకంపం సంభవించినప్పుడల్లా ఢిల్లీలో ప్రకంపనలు ఏర్పడ్డాయి. కొద్ది రోజుల క్రితం నేపాల్‌లోని పశ్చిమ ప్రాంతంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఆ సమయంలో ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశంలో ప్రకంపనలు వచ్చాయి.

# తెలంగాణ బరిలో 4798 మంది అభ్యర్థులు

## మొత్తం 5716 నామినేషన్లు, పలువురు అదనపు సెట్లు దాఖలు

### కెసిఆర్ బరిలో ఉన్న గజ్వేల్‌లో 145 మంది, కామారెడ్డిలో 92 మంది పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు11:** రాష్ట్రంలో నామినేషన్ల దాఖలు ఘట్టం ముగిసింది. దీంతో ఇప్పటి వరకు 4798 మందిలో బరిలో దిగినట్లు రికార్డులో తేలింది. పలువురు అదనపు సెట్లు దాఖలు చేయడంతో మొత్తం 5716 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల పత్రాలను స్వీకరించారు. మధ్యలో ఆదివారం రోజు నామినేషన్లు స్వీకరించలేదు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పోటీ చేస్తున్న గజ్వేల్‌లో 145 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిఎం పోటీ చేస్తున్న కామారెడ్డిలో 92 మంది పోటీ చేస్తున్నారు. మంత్రి కెటిఆర్ పోటీ చేస్తున్న సిరిసిల్లలో 36 మంది బరిలో ఉండగా, మంత్రి హరీశ్‌రావు పోటీ చేస్తున్న 62 మంది బరిలో ఉన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్‌లో 23 మంది పోటీ చేస్తున్నారు. మొత్తం రాష్ట్రంలో అత్యల్పంగా నారాయణపేటలో 13 మంది పోటీ చేస్తున్నారు. ఏకాదశి సందర్భంగా గురువారం ప్రధాన పార్టీలకు చెందిన చాలా మంది అభ్యర్థులు (1133 మంది) నామినేషన్ వేయగా మిగిలిన వారందరూ చివరి రోజు భారీగా (శుక్రవారం ఒక్కరోజే 2327మంది) నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈనెల 13న నామినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, తర్వాత అభ్యర్థులు ఎంత మంది బరిలో ఉన్నారో తేలనుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలు చేశారు.

# గాజాపై దాడులు ఆపాలన్న మెక్రాన్..

## తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్

**పారిస్,నవంబరు 11 :** గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడిని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఖండించారు. దీనిని ఇజ్రాయెల్ సీరియస్‌గా తీసుకుంది. ప్రపంచ దేశాలు ఖండించాల్సింది తమ చర్యల్ని కాదని బదులిచ్చింది. ఇజ్రాయెల్-హమాస్ పోరుతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గాజాపై ఇజ్రాయెల్‌చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ పిలుపు నిచ్చారు. ఓ అంతర్జాతీయ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విధంగా స్పందించారు. దీనిపై ఇజ్రాయెల్ నుంచి ఘాటు స్పందన వచ్చింది. 'ఈ దాడుల ఏమాత్రం సమర్థనీయం కాదు. కాల్పుల విరమణ ఇజ్రాయెల్ ప్రయోజనం చేకూర్చుస్తుంది. ఉగ్రవాద చర్యలను ఫ్రాన్స్ ఏమాత్రం సహించదు. ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉంది. అదే సమయంలో ఆ దేశం గాజాలో బాంబు దాడులను అపాలని మేం కోరుతూ ఉన్నాం' అని మేక్రాన్ అన్నారు. కాల్పుల విరమణ కోసం యూఎస్, బ్రిటన్ కూడా తమతో కలసి వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. గాజాలోని పరిస్థితులపై పారిస్‌లో మానవతా సదస్సు జరిగిన నేపథ్యంలో మేక్రాన్ నుంచి ఈ స్పందన వచ్చింది. అయితే మేక్రాన్ ఇచ్చి పిలుపుపై ఇజ్రాయెల్ తీనరవంగా బదులిచ్చింది.

ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్‌ను కాదు. హమాస్ చర్యల్ని ఖండించాలి. హమాస్‌ఈ రోజు గాజాలో పాల్పడిన నేరాలు.. రేపు పారిస్, న్యూయార్క్‌లోనూ జరగొచ్చు అని ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే. ఇజ్రాయెల్ భీకర దాడులతో ఎంతోమంది పాలస్తనీయులు ప్రాణాలు కోల్పోయారని, అక్కడి ప్రజలను రక్షించడానికి, మానవతా సాయం అందించడానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. భారత్-అమెరికా రక్షణ, విదేశాంగ మంత్రుల ఐదో విడత 2+2 చర్చలు శుక్రవారం ఢిల్లీలో జరిగాయి. ఈ క్రమంలో బ్లింకెన్ స్పందించారు. ఈ చర్చల అనంతరం ఇరు దేశాల మంత్రులు సంయుక్త ప్రకటన విడుదలచేశారు. 'ఉగ్రవాదం పోరు విషయంలో ఇజ్రాయెల్‌కు బాసటగా నిలుస్తున్నాం. పౌనేలపే రక్షించే విషయంలో అంతర్జాతీయ మానవతా చట్టానికి కట్టుబడాలి. బందీలను వెంటనే విడుదల చేయాల్సి' అని ప్రకటనలో పేర్కొన్నారు.

# బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో ఉరివేసుకుని చనిపోయిన అక్కాచెల్లెళ్లు

**లక్నో,నవంబరు 11:** ఆగ్రాలోని జాగ్నేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో ఇద్దరు సోదరీమణులు శుక్రవారం అర్ధరాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యకు ముందు అక్కాచెల్లెళ్లు ఆశ్రమంలోని వాట్సాప్ గ్రూప్‌లో సూసైడ్ నోట్‌లు పంపారు. తమ ఆత్మహత్యకు నలుగురు ఉద్యోగులను బాధ్యులను చేశారు. మెసేజ్ చూసి కుటుంబ సభ్యులు ఆశ్రమానికి చేరుకున్నారు. అప్పటికే అక్కాచెల్లెళ్లిద్దరి మృతదేహాలు సీలింగ్ ఫ్యాన్‌ల హుక్స్‌కు వేలాడుతూ కనిపించాయి. జగ్నేర్ నివాసితులైన ఏక్తా, శిఖా చాలాకాలంగా బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉంటున్నారు. నాలుగేళ్ల క్రితం జగ్నేర్‌లోని బసాయి రోడ్డులో బ్రహ్మకుమారి ఆశ్రమం నెలకొల్పిన తర్వాత అక్కడే నివాసం ఉంటున్నారు. అయితే, రాత్రి 11.18 గంటలకు రూపవాస్‌కు చెందిన బ్రహ్మకుమారి ఆశ్రమం తన సోదరీమణులు వాట్సాప్‌లో సూసైడ్ నోట్ పంపినట్లు ఏక్తా, శిఖాల సోదరుడు సోను పోలీసులకు తెలిపారు. ఏక్తా, శిక్షా పంపిన సూసైడ్ నోట్‌తో భయపడిన కుటుంబసభ్యులు ఆశ్రమానికి పరుగులు తీశారు. అక్కాచెల్లెళ్లిద్దరూ ఉరివేసుకుని ఉండటం చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు.

# కల్తీ మద్యం తాగి 19 మంది మృతి

**చండీగఢ్, నవంబరు 11 :** హరియాణాలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది. కల్తీ మద్యం సేవించి తాజాగా 19 మంది మృతి చెందడంతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు ప్రధాన నిందితులుగా గుర్తిస్తూ 7 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కల్తీ మద్యం సేవించి తాజాగా 19 మందిమృతి చెందడం రాష్ట్ర రాజకీ యాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనకు ప్రధాన నిందితులుగా గుర్తిస్తూ 7 మందిని పోలీ సులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం .. యమునానగర్‌లోని మండేరి,పంజేటో కా మజ్రా,ఫ్రూస్ గడ్, సరస్ గ్రామాలు, పొరుగున ఉన్న అంబాలా జిల్లా గ్రామాల్లోని పలు షాపులకు కల్తీ మద్యం సరఫరా చేశారు. అది తాగిన 19 మంది తీవ్ర అస్వస్థకుగురయ్యారు. వారిని సమీపం లోని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

# రాజస్థాన్‌లో నాలుగేళ్ల చిన్నారిపై ఎస్సై అత్యాచారం




**జైపూర్, నవంబరు 11:** రాజస్థాన్‌లో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటు చేసుకుంది. న్యాయం కోసం వచ్చిన వారికి రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారే నీచానికి పాల్పడ్డాడు. చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తే వక్ర బుద్ధి చూపించాడు. నాలుగేళ్ల బాలికపై ఓ పోలీస్ అఘాయిత్యానికి పాల్పడిన అమానుషం వెలుగు చూసింది. దౌసా జిల్లాలోని లాల్‌సోట్ మండలం రాహువస్ పోలీస్ స్టేషన్‌లో భూపేంద్రసింగ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన ఇంటి సమీపంలో నివసిస్తున్న నాలుగేళ్ల బాలికను మాయ మాటలు చెప్పి గదిలోకి తీసుకెళ్లాడు. అక్కడ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. అనంతరం బాలిక ప్రవర్తనలో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు ఆమెను నిలదీయగా జరిగిన విషయాన్ని వివరించింది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, స్థానికులంతా రాహువస్ పోలీస్‌స్టేషన్ ఎదుట పెద్దఎత్తున గుమిగూడి ఎస్సైకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడిని పోలీస్ స్టేషన్ వద్దే చితకబాదారు.

ఈ ఘటనపై ఎస్పీ రామచంద్ర సింగ్ మాట్లాడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. బిజెపి రాజ్యసభ ఎంపి కిరోడి లాల్ మీనా కూడా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లాల్‌సోట్ బాలికపై పోలీస్ అత్యాచారం ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. అశోక్ గహ్లోత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగా పోలీసులు నిరంకుశంగా మారుతున్నారని విమర్శించారు.

# దాల్ సరస్సులో అగ్నిప్రమాదం..

## ఐదు హౌస్ బోట్‌లు దగ్ధం

**శ్రీనగర్, నవంబరు 11 :** ప్రముఖ ప్రాంతం దాల్ సరస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. ఓహౌస్ బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన సరస్సులోని ఐదు హౌస్‌బోట్‌లు కాలి బూడిదయ్యాయి. ఘాట్ నంబరు 9 వదనద నిలిపి ఉన్న హౌస్‌బోట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఓ బోట్‌లో మంటలు వేగంగా వ్యాప్తి చెంది. పక్కనే ఉన్న మరికొన్ని పడవలకు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదు హౌస్‌బోట్‌లు పూర్తిగా దగ్ధ కాగా.. పలు పడవలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో పడవలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఆస్తి నష్టం రూ.కోట్లలోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. విద్యుద్ఘాతం కారణంగానే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారుల భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

## 17న కులగణనపై ఉభయ గోదావరి జిల్లాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం: కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** నవంబర్ 17వ తేదీ శుక్ర వారం రాజమహేంద్రవరంలో నిర్వహిసు _్తన్న కుల గణనకు సంబంధించిన ఉభయ గోదావరి జిల్లాల ప్రాంతీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిసు _్తన్నటు ్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 5 జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీ ్సలు, ఎమ్మెల్యేలు, జడ్పి చైర్మన్‌లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మేధావి వర్గం, తదితరులతో సమావేశం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని హోటల్ మంజీరా నందు నవంబర్ 17వ తేదీ శుక్రవారం సాయంత్రం 3గంటల నుంచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిసు _్తన్న దృష్ట్యా తప్పక హాజరై తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రాంతీయ స్థాయిలో సమావేశం నిర్వహిసు _్తన్నట్లు తెలిపారు. కులగణనపై సూచనలు సలహాలు ఇచ్చే వ్యక్తులు, ప్రతినిధులు ముందస్తుగా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు సమావేశంలో ప్రసంగించడానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కుల గణన ప్రక్రియ ఫలవంతం అయ్యే విధంగా తమ విలువైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉభయ తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధి లోని పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్లు , స్థానిక సంస్థల ప్రతినిధులు, వివిధ కులాలకు , తెగలకు చెందిన సంఘ నాయకులు, ప్రతినిధులు, వివిధ కులాల కార్పొరేషన్‌లకు (56) చెందిన చైర్మన్లు, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక వర్గాల మేధావి వర్గంకు చెందిన వ్యక్తులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని వారి విలువైన సూచనలు ఇవ్వడం కోసం సమావేశాన్ని నిర్వహిసు _్తన్నట్లు తెలిపారు.



క్రీడాకారుల గౌరవవందనం స్వీకరిస్తున్న కమిషనర్ సురేష్‌కుమార్

## పాఠశాల క్రీడలకు ప్రాధాన్యం: కమిషనర్ సురేష్‌కుమార్

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 11, ప్రభాతవార్త** :రాష్ట్రంలో పాఠశాల క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని సమగ్రశిక్ష ద్వారా క్రీడలకు రూ.7కోట్లు నిధులు మంజూరు చేసినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. పాఠశాల క్రీడాసమాఖ్య 67వ రాష్ట్రస్థాయి 14సంవత్సరాలలోపు బాలబాలికల హ్యాండ్‌బాల్, 14, 17, 19 సంవత్సరాలలోపు బాలికల సెపక్ తక్రా పోటీలను శనివారం ఉదయం విజయవాడలోని కెబిసి బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సురేష్‌కుమార్ క్రీడాకారుల నుండి గౌరవవందన స్వీకరించారు. ఈసందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ అంతరజిల్లాల క్రీడాపోటీల్లో పాల్గొనే విద్యార్ధులకు యూనిఫాం, రవాణా భత్యాలు, భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని మహిళా వ్యాయామోపాధ్యాయులను జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శిగా నియమించేందుకు 33శాతం రిజర్వేషన్ కల్పించమని చెప్పారు.ప్రతిపాఠశాల నుండి కనీసం ఒక్క విద్యార్ధి అయినా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేలా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. విద్యా ర్ధులకు క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కల్పలత మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనపరచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని గుర్తు చేసారు. విద్యార్ధిదశ నుండి క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకుని మంచి క్రీడా కారులుగా తయారు అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏఎస్పీడి డాక్టర్ కెవి.శ్రీని వాసులురెడ్డి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల డిఈఓలు సివి.రేణుక, తాహెరాసుల్తాన్, స్కూల్‌గేమ్స్ కార్య దర్శి జి.భానుమూర్తిరాజు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దీపం పరబ్రహ్మ స్వరూపంగా ఆరాధించే హిందువులకు విశిష్టమైన దీపావళి పండుగ సందర్భంగా జనసేన పక్షాన, తన పక్షాన ప్రజలకు పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. చీకటి నుంచి వెలుగుల వైపు నడిపించేది దీపజ్యోతి..అటువంటి ఈ దీపాల పండుగ ప్రజలందరికీ సౌభాగ్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్టు దుష్టశిక్షణ, శిష్ట రక్షణ సారమే హిందూ పండుగల పరమార్ధమన్నారు. దుర్మార్గుడైన నరకాసురని అంతంతో కలిగిన సంతోషానికి ప్రతీకగా మనం దీపావళిని జరుపుకుంటున్నామని పవన్ గుర్తుచేశారు. ప్రజలను పట్టి పీడించే ఆధునిక నరకాసురుల బెడద తొలగిపోవాలని, ప్రజలు నిర్భయంగా నిర్బితితో నడయాడే మంచిరోజులురావాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్టు పవన్‌కళ్యాణ్ ప్రకటనలో తెలిపారు.

# కవులు,కళాకారులకు ప్రభుత్వం అండ

## ఏపీ సాహిత్య అకాడెమీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పిల్లంగోళ్ళ

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** కవులు,కళాకారులు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని ఏపీ సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మిపిల్లంగోళ్ళ స్పష్టం చేసారు.సాహిత్య,కళా, సామాజిక సేవా రంగాల్లో ప్రతి ఏటా వివిధ ప్రాధాన్యతా దినాల్లో భారీ నగదు ప్రోత్సహం అందజేస్తుందన్నారు..తెలుగు,.మాతృభాషా దినోత్సవం,ఉగాది, సంక్రాంతి,పలువురు ప్రసిద్ధ కవుల జయంతి సందర్భాల్లో సీఎం జగన్ ప్రోత్సాహంతో అవార్డులను అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ రూ.10లక్షల వరకు వైఎస్సార్ జీవనసాఫల్య నగదు పురస్కారాలను అందిస్తున్నారన్నారు. విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో ఏపీ సాహిత్య అకాడమి సహకారంతో జాతీయ క్రైస్తవసాహిత్య అకాడమి సర్వమత సేవా,కళా,సాంస్కృతిక మహోత్సవాన్ని. జాతీయ విద్యాదినోత్సవాన్ని నిర్వహించాయి.ఏపీ మేథావుల ఫోరం అధ యక్షుడు,ఎన్‌సీఎల్ఎ ప్రధాన కార్యదర్శి జి.విజయకుమార్ అధ్యక్షతన ఈ సందర్భంగా జరిగినసభలో పిల్లంగోళ్ళ ప్రసంగించారు. కవులు, కళాకారులు కులమతాలకతీతంగా సామాజికన చైతన్యం కలిగించాల్సిన అవసరం సమకాలీన వ్యవస్థలో ఉందన్నారు.సమాజ అభ్యుదయం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడంతో పాటుగా,సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. జాతీయ క్రైస్తవ సాహిత్య అకాడమి అధ్యక్షుడు మట్టా ప్రభాత కుమార్ ఆధ్వర్యంలో పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి ఆంధ్రా, తెలంగాణ ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 30మంది కవులు,రచయితలు, సామాజిక సేవకులను కార్యక్రమంలో ఘనంగా సత్కరిం చారు.ప్రసిద్ధ కవులు బంగారురాజు కంఠ, కొమ్మవరపు విల్సన్‌రావు, శిఖాకాష్,సరికొండ నరసిం హరాజు,ఐఆర్ఎస్ అధికారి జల్లి విద్యాధరరావు, వి.ఉమామహేశ్వరి, ఐఅండ్‌పీఆర్ ఏడి స్వర్ణలత, తదితరులు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఏపీఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్ట ్టర్‌బాబు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా, పర్యాటక,సాంస్కృతికశాఖా మంత్రి ఆర్కే రోజ సందేశాలను పంపించారు.



జాతీయ క్రైస్తవ అకాడమీ పురస్కార గ్రహీతలతో ఏపీ సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పిల్లంగోళ్ళ

# మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట

≫ రెండు రంగాల ఇంద్ర ధనస్సు అంటారు.మన దేశంలో అనేక మతాలు,కులాలు ఉన్నాయన్నారు. అన్ని ఉన్నా అందరం ఇంద్ర ధనస్సు అన్నారు. మైనార్టీ,మేజార్టీ వర్గాల సమన్వయంతో ఉంచడం వైఎస్ రాజశేఖరరెడ్డి,జగన్ లక్ష్యం అన్నారు.53 నెలల కింద రాష్ట్రంలో ప్రభుత్వ విధానంలో ఎన్నడులేని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు,అగ్రవర్గ పేదలను నా అంటూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారు.ప్రతి అక్కచెల్లెమ్మ 2.40లక్షల కోట్లు డిబిటీ ద్వారా అందించామన్నారు.గతం ప్రభుత్వం ఇదేందుకు చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ పాఠశాలలు, కళాశాల్లో అబ్దుల్ కలాం అజాద్ స్ఫూరితో ప్రాథమిక విద్య నుంచి వర్సిటీ విద్య వరకు అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. విద్యావ్యవస్థలో అబుల్ కలాం అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎన్నో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థలను అబుల్ కలాం హయాంలో స్థాపించారన్నారు.ఆయనను గౌరవిస్తూ తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చదువు మనిషి జ్ఞానాన్ని ఇస్తుందన్నారు.విద్యార్ధులకు మనం అందించే ఆస్తి విద్య అన్నారు.నేటి తరం విద్యాపరంగా రాణిస్తే రేపటి సమాజం అభ్యున్నతిని సాధిస్తుందన్నారు.విద్య విషయంలో తమ ప్రభుత్వం వెనుకంజ వేసే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి నిరుపేద విద్యార్ధులకు మంచి చదువు అందించేలా నాడు-నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. ఇంగ్లీష్ మీడియం అందించేలా మార్పులు చేస్తున్నామన్నారు. ఉన్నత విద్య చదువుకునే విద్యార్ధులకు వసతి దీవెన అందిస్తున్నామని, మైనార్టీలకు సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ. నాలుగు వేలకోట్లు అందించినట్లు వెల్లడించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2585కోట్లు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, గోరుముద్ద,సంపూర్ణపోషన్ ద్వారా ముస్లిములకు అందే ప్రయోజనం రూ.843కోట్లు అన్నారు. అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సిఎం జగన్ అన్నారు, త్వరలోనే పెళ్లి కానుక అమలు చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్ పెళ్లికానుకగా రూ.లక్షను ముస్లిం చెల్లెమ్మలకు అందజేస్తామన్నారు. ఇమాంలు, మౌజమ్‌లకు గౌరవ వేతనం అందజేస్తున్నామన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేసామన్నారు.అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే ఈ పథకాన్ని అమలు చేసామన్నారు.ముస్లిం మైనార్టీల ఉపప్రణాళికను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ ఆస్తులను డిజిటలైజ్డ్ చేస్తున్నామని తెలిపారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్రిస్టియన్ మిషనరీ ఆస్తులను కూడా ప్రభుత్వం కాపాడుతుందని భరోసా ఇచ్చారు. మదర్సాలకు అమ్మ ఒడిని అనుసంధానించామన్నారు.వక్ఫ్‌బోర్డు.ముస్లిం మైనార్టీలకు సంబంధించి స్ధిర-చర ఆస్తులను రీసర్వే చేయించి పూర్తి స్థాయిలో శాశ్వత ప్రాదిపదికన వాటిని పరిరక్షిస్తూ,స్థిర ఆస్తులను డిజిటలైజ్ చేయించి, ఆయా వర్గాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఇమామ్‌లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. తమ ప్రభుత్వం అన్ని వేళల్లో మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు.,వారి సంక్షేమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. తమ ప్రభుత్వం 900ల మదర్సాల్లో చదివే 33వేలమంది పిల్లలకు మధ్యాహ్న భోజనం వర్తింపచేస్తున్నామన్నారు. ఆధునీక విద్యను అందిస్తున్న మదర్సాలకు అమ్మఒడితో పాటు జగనన్న విద్యాకానుక పథకాలను అందిస్తున్నట్లు వివరించారు,గత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని రాజకీయం చేసిందన్నారు,తాము మొత్తం ముస్లిం మైనార్టీ వర్గాలకు మంచిని చేస్తోందన్నారు.పేద వాడికి ఇంటి వద్దకే వైద్యం అందుతుందన్నారు. రూ.12,375 కోట్లు డిబిటీ ద్వారా,నాన్ డిబిటీ ద్వారా రూ.10.800 అందించామన్నారు. షాదీతోఫాలో 10తరగతి కనీస విద్యార్హత పెట్టామన్నారు..ఇది ఎన్నికల రీత్యా ఇబ్బంది అన్నారు,.అయితే నేను విద్యను ప్రతి చెల్లికి అవకాశం కల్పించామన్నారు.పాఠశాలల విద్యలో ఆంగ్లమాధ్యమం తీసుకుని రావడంతో పాటు డిజిటలైజేషన్.ఐఎస్‌బి.అంతర్జాతీయ స్థాయితో కూడిన విద య్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.53 నెలల కాలంలో దేవుని దయతో ఎన్నో పథకాలు అమలు చేసామ న్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిము విద్యావేత్తలు, పెద్దలు, రచయితలకు వివిధ అవార్డులను సిఎం జగన్ అందజేసారు. సిఎం జగన్‌ను ఉపముఖ్య మంత్రి అంజాద్‌భాషా తదితరలు ఘనంగా సన్మానించారు.

## సభలో మందకృష్ణ మాదిగ కంటతడి: భుజం తట్టి ఓదార్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోడి



**హైదరాబాద్, నవంబరు 11 ప్రభాతవార్త:** ఎస్సీ ఉపకులాల మహాసభలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కన్నీటి పర్యంతం అయ్యారు. ఎస్సీ ఉపకులాల మహాసభకు ప్రధాన మంత్రి నరేంద్రమోడితో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నేతలు బండి సంజయ్‌కుమార్, ఈటల రాజేందర్, లక్ష్మణ్‌తోపాటు పలువురు నేతలు హాజరు అయ్యారు. ఈ సభలో మందకృష్ణ మాదిగ భావోద్వేగంలో కంట తడి పెట్టుకున్నారు. ప్రధాని మందకృష్ణ వీపును తడుతూ ఓదార్చారు.

# మీ అసమర్ధ పాలనకు ఇంకెంతమంది బలికావాలి

### జగన్ నాటకాలకు యువత బలి, ఆరు నెలలు ఓపిక పట్టండి.. టిడిపి ప్రభుత్వం వస్తుంది.

## మీ ఉద్యోగ, ఉపాధికి భరోసా నిస్తుంది: నారా లోకేష్ వ్యాఖ్య



అమరావతి, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి: సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వేలకోట్ల ఆర్టీసీ ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలు, నిర్వహణపై లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. విజయవాడ ఆర్టీసీ బస్టాండ్లఓ బస్సు ఫ్లాట్‌ఫామ్‌పైకి దూసుకెళ్లి ముగ్గురు అమాయకులు బలైన దుర్ఘటన జరిగి మూడురోజులైనా కాలేదని, తాజాగా భీమవరం సమీపంలోని వీరవాసరంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కాజా శ్రీనివాసరావు (52) అనే ధాన్యం వ్యాపారి బలయ్యాడని అన్నారు.. ప్రమాదానికి గురైన బస్సు బ్రేకుల్లో సమస్య ఉన్నట్టు డ్రైవర్లు ముందుగా చెప్పినా, స్పేర్ పార్టులకు డబ్బుల్లేవనిమరమ్మతులతో సరిపెట్టిందన్నారు. దివాళాకోరు ప్రభుత్వం మెయింటెనెన్స్ లోపం కారణంగా ప్రమాదం సంభవించినట్టు స్పష్టమవుతున్నందున ఇది కచ్చితంగా సర్కారీ హత్యే అన్నారు. మృతుడి కుటుంబానికి సరైన పరిహారం అందజేసి, ఇకనైనా దున్నపోతు ప్రభుత్వం కళ్లుతెరచి ఆర్టీసీ గ్యారేజీల్లోమెయింటెనెన్స్‌కు నిధులు విడుదల చేయాల్సిందిగా కోరుతున్నానని పేర్కొన్నారు.

**జగన్ నాటకాలకు యువత బలి:** జగన్ నాటకాలకు యువత బలవుతోందని లోకేష్ పేర్కొన్నారు. జగన్ మాయమాటలు నమ్మి మోసపోయిన యువత బలవన్మరణాలకు పాల్పడుతోందని లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు.. ఎపిలోనిరుద్యోగ యువత ఆత్మహత్యలన్నీ జగన్ చేసిన హత్యలే అని పేర్కొన్నారు. ఏటా జనవరి 1నే ఇస్తాన్న జాబ్ క్యాలెండర్ లేదని, నాలుగున్నరేళ్లకి పైగా జగన్ పాలనలోటీచర్ పోస్టుల భర్తీకి ఒక్క ప్రకటనారాలేదన్నారు.. ఏటా 2 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తానని మోసగించారన్నారు.. ఉద్యోగాలు రాక, ఉపాధి లేక ఉసూరుమంటున్న యువత ఆత్మహత్యలకు ముమ్మాటికీ జగనే కారకులన్నారు. ఉద్యోగం రాలేదని మనస్థాపంతో అనతపురంజిల్లా కుందుర్పికిచెందిన శ్రీకాంత్ అనేనిరుద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసి తీవ్ర విషాదంలో మునిగిపోయానని పేర్కొన్నారు. ఈ ఆత్మహత్యలకి కారకులైన జగన్‌కి మాత్రం చీమకుట్టినట్టయినా లేదన్నారు. నిరుద్యోగ యువతకి చేతులెత్తి నమస్కరిస్తూ విన్నవించుకుంటున్నానని, ఉద్యోగాలు రాలేదని అఘాయిత్యాలకు పాల్పడొద్దని అన్నారు. ఒక్క ఆరు నెలలు ఓపిక పట్టండి.. టిడిపి ప్రభుత్వం వస్తుంది.. మీ ఉద్యోగ, ఉపాధికి భరోసా నిస్తుందన్నారు.

# జానపద గాయని స్నేహలత మురళీ ఇకలేరు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రముఖ గాయనీ, స్వరకర్త, సంగీత దర్శకురాలు స్నేహలత మురళీ(59) కేన్సర్‌తో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. తెలుగు భాషా ఉద్యమ నాయకులు గిడుగు రామమూర్తి మనమరాలు అయిన స్నేహలత మురళీ, గిడుగు రాజేశ్వరరావు కుమార్తె. జానపద పాటలకు ముఖ్యంగా పెళ్లి పాటలు పాడటంలో మేటి గాయకురాలిగా ఎంతో పేరుప్రఖ్యాతలను సంపాదించారు. పెళ్ళి వేడుకల్లో పెళ్ళి సంప్రదాయ పాటలు పాడుతూ పాటకు తగినట్లుగా నటిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. జానదప కళారంగానికి స్నేహలత మురళీ తీరనిలోటు అని చెప్పవచ్చు. తెలంగాణ జానపద కళాకారుల సంఘానికి ఉపాధ్యక్షురాలిగా విశేషంగా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అద్భుత జానపద గాయనిగా అత్యుత్తమ పురస్కారం 'రాజీవ్ ప్రతిభ పురస్కారం' అందుకున్నారు. హంస, కళారత్న లాంటి మరెన్నో పురస్కారాలు అందుకున్నారు. కనుమరుగు అయిపోయిన పెళ్లి పాటల, సంప్రదాయాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బహుప్రాచుర్యం కల్పించారు.



స్నేహలత మురళి (ఫైల్)

# తెలుగు చిత్రసీమలో రికార్డులు సృష్టించిన హీరో చంద్రమోహన్

## దక్షిణ భారత దేశంలో ఐదు తరాల కథానాయకులతో సహ కథానాయకుడు

**విజయకుమార్ ఘంటా/ విజయవాడ**

తెలుగు చలన చిత్ర సీమ ఒక విలక్షణ నటుడిని కోల్పోయింది.అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించిన మహానటుడు చంద్రమోహన్ దివిలోని తారల చెంతకు చేరారు.ప్రపంచ చలన చిత్ర చరిత్రలో ఇంచుమించు అయిదు దశాబ్దాల పాటు కథానాయకునిగా నటించి మెప్పించిన నటుడు చంద్రమోహన్.ఇది ఒక నటునికి ఉన్న అరుదైన రి కార్డు ఆయనకు దక్కింది.అయిదు తరాల కథానాయకులతో కలిసి,ఆయన సైడ్ హీరోగాను,సెకండ్ హీరోగాను పోటీపడి నటించారు.ఎన్టీఆర్,అక్కినేని,కృష్ణ,శోభన్‌బాబు మొదలుకుని అనంతరం నాలుగు,అయిదు తరాలకు చెందిన రాజేంద్రప్రసాద్,ఆలీల వరకు ఆయన సహా కథానాయకునిగా నటించారు. కథానాయకునిగా నటిస్తునే గుణచిత్ర నటునిగా నటించారు.పాత తరం నటుల్లో కళా వాచస్పతి జగ్గయ్యతో దాదాపు ఆనాటి హీరోలందరితో సహా కథనాయకునిగా,ప్రతి నాయకునిగా నటించి ఒక రికార్డు సృష్టిస్తే చంద్రమోహన్ ఆ రికార్డును తారుమారు చేసారు.1966లో రంగుల రాట్నం నుంచి 2006 వరకు ఆయన పలువురితో కలిసి సహా కథానాయకుని నటించారు.క్రమంగా గుణచిత్ర నటునిగా స్థిరపడినా, ఆయన ఆ పాత్రల్లోను రాణించారు. చంద్ర మోహన్ రంగుల రాట్నం హీరో నటించిన తరువాత హీరో వేషాలకు కట్టుబడి ఉండలేదు. దొరికిన ప్రతి అవకాశాన్ని ఆయన వినియోగించుకుని అందులో తన విలక్షణతను చాటుకునే వారు.విజయలలిత,జ్యోతి లక్ష్మి లాంటి నర్తకీమణులు పిస్టల్‌వాలాలుగా నటిస్తే, వారి సరసన ఆయన అనేక చిత్రాల్లో నటించారు.ఆయన నటనలో అనేక మంది హస్యానికి మంత్ర ముగ్దులైతే,రౌద్రం,కాఠిన్యం ఆయన పాత్రల్లో కన్పించే ఆకరి ్షతులయ్యేవారు. లక్ష్మణరేఖ చిత్రంలో ఆయన నట విశ్వరూపానికి నిదర్శనం .ప్లేబోయ్ తరహాలో ఆయన ఈ సినిమాలో నటించారు.పైకి రాముడి మంచి బాలుడు అన్న చందంగా ఈ చిత్రంలో కన్పించి,విలన్‌గా విశ్వరూపం చూపిస్తా _్తడు .జయసుధను అమాంతం తారపథంలో సూపర్ హీరోయిన్‌గా ఈ చిత్రం చేస్తే బాబోయ్ చంద్రమోహన్ ఇలా కుడా నటించగలరా? అన్పించారు,ఢీగ్లామరైజ్డ్ రోల్స్‌లోను ఆయన మెప్పించారు.ముఖ్యంగా ఆయన ప్రఖ్యాత దర్శకుడు కెఎస్ ప్రకాశరావు దాదాపు చివరి సారిగా దర్శకత్వం వహించిన "కొత్తనీరు" చిత్రంలో అంతగా ఎదగని అమాయకునిగా నటించి మెప్పించారు.ఈ చిత్రంలో భార్య ఆఖరి నిమిషంలో పరాయి పురుషునితో ఉన్న దృశ్యాన్ని గమనించి,ఆ బాధతట్టుకోలేని వ్యక్తి పా త్రలో ఆయన మెప్పించారు..ఈ చిత్రానికి ఒక తమిళ చిత్రం మూలం.అందులో నేటి తమిళ హీరోస్ సూర ్య,కార్తీల తం డ్రి శివకుమార్ కథానాయకునిగా నటించారు.అదే పాత్రను కొత్తనీరులో చంద్రమోహన్ పోషించారు.ఈ చి త్రాన్ని చూసిన శివకుమార్ చంద్రమోహన్‌ను ఆలింగనం చేసుకుని,ఆనంద బాష్పాలు రాల్చారంటారు.ఆయన ఇద్దరి కుమారులతోను చంద్రమోహన్ నటించారు. ఇక చంద్రమోహన్ పదుహారు ఏళ్ళ వయస్సులో తమిళ్‌లో కమలహసన్ నటించిన పాత్రను పోషించారు.కమల్ సైతం మంత్ర ముగ్దులయ్యే రీతిలో చంద్రమోహన్ నటించారు.ఈ చిత్రంతో జాతీయ నటిగా గుర్తింపు తెచ్చుకునే స్ధాయికి కథానాయికి శ్రీదేవి ఎదిగింది,ఇక ప్రతిఘటన చిత్రంలో ఆయన అసమర్దమైన భర్తగా నటించారు.ఈ పాత్ర సైతం ఆయనకు గుర్తింపు తెచ్చింది. ఈ చిత్ర కథనాయక విజయశాంతికి సూపర్‌స్టార్ ఇమేజ్‌ను తీసుకుని వచ్చింది. విశ్వనాథ్ దర్శకత్వంలో ఆయన నటించిన సిరిసిరిమువ్వల్లో ఆయన నటన అద్భుతం. జయప్రద ఈ చిత్రంతో ఆల్ ఇండియా స్ధాయి నటిగా గుర్తింపు పొందింది, శంకారభరణం, శుభోదయం వంటి చిత్రాలు చంద్రమోహన్ నటనకు మచు ్చతునకలు, చంద్రమోహన్ సరసన నటించిన తారలంతా అగ్ర కథానాయికలుగా మారారు. ఆయన పక్కన నటించాలనే ఆసక్తి ఆ సెంటిమెంట్‌తో మా ధవి,రాధిక వంటి నటీమణులు ఆయన పక్కన హీరోయిన్ ఛాన్స్‌లు అడిగి తీసుకున్నారంటారు. ఇక చంద్రమోహన్ నటనకు మచ్చుతునక.కురుక్షేత్రంలో ఆయన పోషించిన అభిమన్యుని పాత్ర.ఈ పాత్రతో ఆయన అపారమైన గుర్తింపు తెచ్చింది. కాలధర్మం, కాలచక్రం చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చాయి. మళయాళ హీరో ప్రేమనశీర్ తరువాత 500లకు పైగా చిత్రాల్లో హీరోగా. సహహీరోగా నటించిన రికార్డు చంద్రమోహన్‌కే దక్కింది.వీటిలో ఆయన నేరుగా హీరోగా నటించిన చిత్రాలు 182 వరకు ఉన్నాయి. చలనచిత్రాల్లో నటిస్తునే ఆశయం వంటి సాంఘిక నాటకాలను ఆయన రంగస్థలంపై ఆడేవారు.ఎన్ని రికార్డులు సాధించినా ప్రచారం కోరుకొని నటుడు చంద్రమోహన్.బహుశా ఈ తరంలో చంద్రమోహన్ వంటి నటులు మళ్లీ కన్పించకపోవచ్చు.



# బిసి డిక్లరేషన్‌లో బిసి బిల్లు ప్రస్తావన ఏదీ?

### ● రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్పష్టమైన వైఖరి ప్రకటించాలి: ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బిసి డిక్లరేషన్‌లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిసిబిల్లు ప్రస్తావనే లేదని బిసిసంక్షేమసంఘం జాతీయ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. బిసిబిల్లు ప్రస్తావన లేకుండా బిసిడిక్లరేషన్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. దేశంలో బిసిలందరూ రాజ్యాధికారంలో వాటా కోరుకుంటన్నారని, చట్టసభల్లోన్ల రిజంర్వేషన్లు కల్పిస్తే అధిపత్యం పోయి 50శాతం ఎమ్మెల్యే,ఎంపి సీట్లు వస్తాయన్నారు. లేకపోతే ప్రతి ఎన్నికల ముందు బిసిలు టికెట్లు కోసం, ఉద్యమాలు, పోరాటాలు, సభలు పెట్టి ఒత్తిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇలా గత 76ఏళ్లుగా బిసిలకు రాజకీ యంగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కామారెడ్డిలో బిసిడిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రతిపార్లవమెంట్‌లో 2సీట్లు మొత్తం 34 సీట్లు అని చెప్పి కేవలం 20సీట్లే కేటాయించిందన్నారు.

బిసిడిక్లరేషన్‌లో రాజకీయ రిజర్వేషన్లు పెడితే ఆపార్టీపై ప్రజలకు నమ్మకం ఏర్పడేద న్నారు. కాంగ్రెస్-బిజెపి పార్టీలు బిల్లుపెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదో బిసిలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజాస్వామ్య దేశంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి బిసిలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించినప్పుడే న్యాయం జరుగుతుందని కృష్ణయ్య పేర్కొన్నారు.

# త్వరగా పోలింగ్‌కు సకల ఏర్పాట్లు చేయాలి

● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** పోలింగ్ ప్రక్రియ సజావుగా న్విహించేందుకు నోడల్ అధికారులు అన్ని ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సూచించారు. నామినేషన్ల పర్వం పూర్తయిన నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది కోసం వాహనాల అవసరం ఉన్నందున, వాటిని ప్రాంతాల వారీగా గుర్తించి సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే వారు ఎక్కడి నుంచి వస్తున్నారో తెలుసుకుని రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.
ఈ సమావేశంలో డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్ స్నేహ శబరీష్, శంకరయ్యలు పాల్గొన్నారు. శనివారం ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాల ఆర్ఓ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్ కమ్యునికేషన్ ప్లాన్, పోస్టల్ బ్యాలెట్ రవాణా సిద్ధం చేసుకోవాలన్నారు.
నియోజకవర్గాల వారీగా పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. అబ్సెంట్ షిఫ్ట్ డుప్లికేట్ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ విషయంలో ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.
ఓటర్ ఇన్‌ఫర్‌మేషన్ స్లిప్‌లను పంపిణీ చర్యలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు విస్తృత అవగాహన ప్రచార చర్యలు చేపట్టాలన్నారు. అందులకు ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిలో బ్యాలెట్‌ను తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెబ్‌కాస్టింగ్, సిసి కెమెరాలు ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. 80 సంవత్సరాలపైబడిన వృద్దులకు దివ్యాంగ ఓటర్లకు ఇంటివద్ద ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు హోం ఓటింగ్ సెక్టోల్ వారీగా ఎంత మంది ఉన్నారో సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ జిల్లాలో అత్యదిక ఓటరు నమోదు శాతాన్ని పెంచేందుకు సెలబ్రెటీల ద్వారా ప్రచారాన్ని నిర్వహించాలన్నారు.
నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూములను గుర్తించాలన్నారు. పోలింగ్ సిబ్బంది ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషియన్ సెంటర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు, మైక్రో పరిశీలకులకు, కౌంటింగ్ సిబ్బంది రెండో దశ శిక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల వారీగా ఎంసిసి ఉల్లంఘనపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రోరోల్ ప్రింటింగ్, బిఎల్ఓ రిజిస్టర్, ఎపిక్ కార్డుల పంపిణీ వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం.6, ఫారం.8 క్లెమ్స్‌ను వెంటనే పరిష్కరించాలన్నారు.



## మోడీకి బిఆర్ఎస్, ఎంఐఎం తోలుబొమ్మలు

### హైటెక్‌సిటీ, బేగంపేటలో తోలుబొమ్మ ఆటల ప్రదర్శన

### వినూత్న రీతిలో కాంగ్రెస్ ప్రచారం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఐఎంలను తోలుబొమ్మలు చేసి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆడిస్తున్నారనే ఇతివృత్తంతో కాంగ్రెస్ వినూత్న ప్రచార ఘట్టాన్ని ఎన్నికల వేళ ఆవిష్కరించింది. నరేంద్ర మోడీ సిందరాబాద్‌కు వస్తున్న రోజుననే హైటెక్‌సిటీ, బేగంపేటలాంటి అనేక ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తోలుబొమ్మలను ఏర్పాటు చేసింది. కెసిఆర్ అసదుద్దీన్ ఓవైసి బొమ్మలకు తాడు కట్టి నరేంద్రమోడి అనే బొమ్మ దానిని ఆడిస్తున్నాట్లుగా భావం ఉట్టిడే విధంగా ఈ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ కొత్తకొత్త తరహా ప్రచారవస్తువులను ఆవిష్కరిస్తున్నది. మేడిగడ్డ ఏటిఎం మిషన్లను ఏర్పాటు చేసింది. ఏటిఎం మిషన్లపై కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు, కవిత, సంతోష్‌ల బొమ్మలతో అవినీతి పాలనపై సామాన్యుడికి చైతన్యం నింపే ప్రయత్నం చేసింది. మరోవైపు బైబై కెసిఆర్ అంటూ గాంధీభవన్‌లో కారును ఏర్పాటు చేశారు. మార్పురావాలి కాంగ్రెస్ రావాలి అనే పేరుతో 45సెకన్లనిడివితో చిన్నచిన్న చిత్రాలతో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం కూడగట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా తోలుబొమ్మలు భావనతో రూపొందించిన ఎన్నికల ప్రచారం కూడా ప్రజలను ఆకట్టుకొన్నది.

## రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి శనివారం పలువురు ప్రజాప్రతినిధులు చేరారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో చేరికల కార్యక్రమం జరిగింది. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ నరేందర్, మాజీ కార్పొరేటర్లు, పద్మ, వసుంధర, శ్రీనివాస్, లక్ష్మణ్, పూర్ణప్రసన్న, పిఎసి చైర్మన్ జనార్దన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ జనార్ధన్ వైస్ చైర్మన్ సదానందం, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగ, రామకృష్ణ, శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్ సతీష్ ఇతర నేతలు చేరినారు. కాంగ్రెస్‌లో చేరిన రాజేంద్ర నగర్ నియోజకవర్గంకు చెందిన మాజీ ఎంపిపి ఎల్లయ్య, ఎంపిటిసి గౌతమి, అశోక్ సంగీత, సిద్దేశ్వర్, సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ మహేశ్ మహేందర్, సురేష్‌నాయక్ వార్డు సభ్యులు మానయ్య, బిక్షపతియాదవ్, మణికొండ కౌన్సిలర్ లావణ్య, నరేష్ మాజీ సర్పంచ్ జైహింద్‌రావు, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఇతర నాయకులు చేరారు. వీరందరిని జూబ్లీహిల్స్‌లో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బిజెపి, బిఆర్ఎస్ నేతలు బిసి ద్రోహులు

**దీపావళి పండుగ ఉన్నా ఇంకా రాని జీతాలు**

**తలసాని..! తలకాయలేని మాటలు మాట్లాడకు**

**కాంగ్రెస్ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్**




గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో మధుయాష్కీ మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ బిజెపిలు రెండు పార్టీలు సామాజికంగా ఆర్థికంగా బిసిలను ఎదగనివ్వకుండా చేసే బిసి ద్రోహుల పార్టీగా తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మధుయాష్కీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులపై బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటున్నా ఎన్నికల కమిషన్ స్పందించడలేదని ఆరోపించారు. ఎల్బినగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలపై బెదిరింపులకు దిగుతున్నారు. రేపు దీపావళి పండుగ వుంది కానీ ఇంతవరకు ప్రభుత్వ టీచర్లకు జీతాలు రాలేదు. తలసాని శ్రీనివాసయాదవ్ తలకాయలేని మాటలు మాట్లాడుతున్నారు. యాదవ కులస్థులు బర్లు కాచుకుంటూ బతుకుతున్నారు, కాని తలసాని కుమారుడు మాత్రం రాజకీయాలు చేసుకోవాలా అని యాష్కీ ప్రశ్నించారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ద్వారా బిసి డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. రాష్ట్రంలో ఆర్థిక ఉన్నతిలో కీలక బాధ్యతలు మోసేది బడుగుబలహీనవర్గాలే కాని రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత వారికోసం ఏ సంక్షేమ కార్యక్రమం చేయకపోగా అణిచివేతకు గురవుతున్నారు. బిసిసబ్‌ప్లాన్ ద్వారా సంవత్సరానికి 20వేల కోట్ల చొప్పను ఐదేళ్ళలో లక్ష కోట్లు ఇస్తాం అని ఆయన తెలిపారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాగానే కులగణన చేస్తారు. ఆయన మహిళా బిల్లులో సామాజిక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలమంత్రి శాఖను కూడా ఏర్పాటు చేస్తాం. అర్హులైన బిసిలకు 10లక్షల రుణం ఇస్తాం. జయశంకర్ బిసి ఐక్యత భవన్ కోసం 50 కోట్ల ఖర్చు చొప్పున ఖర్చుచేసి ప్రతి జిల్లాలో కట్టిస్తాం. నవోదయపాఠశాలకు సమాంతరంగా ప్రతి జిల్లా కేంద్రంలో గురుకుల పాఠశాలు ఏర్పాటు చేస్తాం గీతకార్మికులకు 50 ఏళ్ళకు పెన్షన్ ఇస్తాం. ముదిరాజ్‌లను బిసిడి నుంచి ఏ గ్రూప్ చేర్చుతాం ప్రతి గ్రామంలో తాటి వనం పెంచడానికి ఐదు ఎకరాల భూమి కేటాయిస్తాం జనగామా జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు జనగామా జిల్లాకు పెడుతామని తెలిపారు. కల్వకుంట్ల కవిత జాగృతి పేరుతో కోట్లు కొల్లగొట్టింది. లిక్కర్ స్కామ్‌లో ఆమె పేరుంది.

## ధరణి తిప్పలు తప్పాలంటే నియంత పాలనను బొంద పెట్టాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధరణి తిప్పలు తప్పాలంటే దొర నియంత పాలనను బొంద పెట్టడం ఒక్కటే మార్గమని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కెసిఆర్ మానసపుత్రిక ధరణి తప్పుల తడకని ఆయన ఎన్నికల అఫిడవిట్ చూస్తేనే అర్థమవుతుందన్నారు. స్వయంగా ముఖ్య మంత్రికి గుంట భూమి ఎక్కువ వచ్చిందంటే ఇక సామాన్యుల సంగతి దేవుడికే ఎరుక అన్నారు. తహశీల్దార్ దగ్గర నుంచి కోర్టు వరకు ధరణి వల్ల బాధలే అన్నారు. ధరణి తిప్పలు తప్పాలంటే దొర నియంత పాలనను బొంద పెట్టుడు ఒక్కటే మార్గం అన్నారు.

# థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నా జోక్యం చేసుకోని ఎన్నికల కమిషన్

● కాంగ్రెస్ నేతలపై ఐటి ఇడి సిబిఐ దాడులు ● మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్లు, ఆఫీసులపై ఐటి అధికారలు దాడులుచేసి ఆయన ఉద్యోగులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నా ఇసి జోక్యం చేసుకోదా అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకొని ఇడి, ఐటి, సిబిఐ దాడులు జరుగుతున్నాయన్నారు. ఎవరైతే నిబద్ధతతో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తున్నారో వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. 50 యేళ్ల జీవితంలో ఇలాంటి దాడులు ఎప్పుడు చేయలేదు. అమిత్‌షా పనిగట్టుకొని దాడులు చేయిస్తున్నారు. సుజనా చౌదరి, సిఎం రమేష్ టిడిపిలో వుంటే దాడులు చేశారు. బిజెపికి చేరగానే క్లీన్‌చిట్ ఇచ్చారు. వేరే పార్టీలో వుంటే అవినీతిపరులుగా బిజెపిలో వుంటే పునీతులవుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ ఓటర్లు భయభ్రాంతులకు గురికావొద్దు కేంద్రంలో రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వం వస్తుందని అని ధీమా ఇచ్చారు.



మీట్ ద ప్రెస్‌లో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

## చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 11, ప్రభాతవార్త:** చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాలని, ఈ ఎన్నికలలో వామపక్ష, ప్రజాతంత్ర, సామాజిక, లౌకిక, పోరాడే శక్తులకు మద్దతు ఇస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మీట్ ద మీడియా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని ఓడించటమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. మునుగోడులో అందుకే బీఆర్ఎస్‌తో కలిశామని, కమ్యూనిస్టుల వల్లనే బీఆర్ఎస్ గెలిచిందని గుర్తు చేశారు. తమ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు సంపూర్ణంగా అభివృద్ధి కవాలన్న సమగ్ర ప్రణాళిక బీఆర్ఎస్, కాంగ్రెస్ వద్ద లేదన్నారు. మోడీ నియంతృత్వ విధానాల వల్ల దేశం బ్రిటీష్ పాలనలో కన్నా వెనుకబడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వైఖరి వల్లనే పొత్తులు విఫలమయ్యాయని, తప్పనిసరి పరిస్థితిల్లో 19 స్థానాలలో ఒంటరిగా పోటీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కే.విరాహత్‌అలీ పాల్గొన్నారు.

## సర్వే నివేదికలు ఉన్నప్పటికీ

# నేతల ఒత్తిడికి తలొగ్గిన అధిష్ఠానం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం... నేతల ఒత్తిడికి తలొగ్గక తప్పలేదు. సర్వేలు, పార్టీ విధేయత, సీనియారిటీలను పక్కనబెట్టి ముఖ్య నేతల అభిప్రాయానికి అనుగుణంగా వారి అనుచరులకు టికెట్లు కేటాయించాల్సిన పరిస్థితి పరిస్థితి ఏర్పడింది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పని చేసిన నాయకులను కాదని తమకు అనుకూలురైన వారికి టికెట్లు ఇప్పించుకున్నారు. అలాంటి నియోజకవర్గాలు దాదాపు 20 కి పైగా ఉంటాయని కాంగ్రెస్ వర్గాల అంచనా...టీపిసిసి చీఫ్ ఎ రేవంత్ రెడ్డి, సీఎల్పి నేత భట్టి విక్రమార్క, ఎంపిలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నేత దామోదర రాజనర్సింహ తమ అనుచరులకు టికెట్లు దక్కించుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఒక్కో

### ఆ నియోజకవర్గాల్లో నేతల సన్నిహితులకే టికెట్లు

సీటును తమ వర్గం లేదా అనుచరులకు ఇప్పించుకునేందుకు ఇద్దరు, ముగ్గురు నేతలు పోటి పడడంతో అభ్యర్థుల ఎంపిక అధిష్ఠానానికి ఇబ్బందిగా మారి లిస్ట్ ప్రకటించడంలో జాప్యం జరిగిందని చెబుతున్నారు. టికెట్లు దక్కపోవడంతో పలువురు డీసిసి అధ్యక్షులు పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తదితర పార్టీల్లోకి మారారు. కాంగ్రెస్ వర్గాల కథనం ప్రకారం రేవంత్‌రెడ్డి తన పాత మిత్రులు మైనంపల్లి హన్మంతరావు ( మల్కాజిగిరి), ఆయన కొడుకు రోహిత్‌రావు ( మెదక్ ), బి మనోహర్ రెడ్డి ( తాండురు), రోహిన్‌రెడ్డి ( అంబర్‌పేట్ ), సరితా యాదవ్ ( గద్వాల ) కి ఇప్పించుకున్నారు. సీఎల్పి నేత భట్టి విక్రమార్క తన సన్నిహితులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (మహేశ్వరం ), కస్తూరి నరేందర్ ( రాజేంద్రనగర్ ) కి ఇప్పించుకున్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి తన సతీమణి పద్మావతి ( కోదాడ ), ఆదం సంతోష్‌కుమార్ ( సికింద్రాబాద్ ), ఎంపి వెంకటరెడ్డి తన సోదరుడు రాజగోపాల్ రెడ్డి ( మునుగోడు ), కె ప్రతాప్ రెడ్డి (జనగాం), అనిరుధ్‌రెడ్డి (జడ్చర్ల) , దామోదర రాజనరసింహ తన అనుచరులు సంజీవరెడ్డి (నారాయణఖేడ్ ), కాటా శ్రీనివాస్ గౌడ్‌లకు టికెట్లు ఇప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు. వీళ్లేగాక చాలా నియోజకవర్గాల్లో నేతలు తమకు అనుకూలురైన వారికి టికెట్లు దక్కించుకున్నారు.

## కాంగ్రెస్‌లోకి విజయశాంతి?

### మెదక్ ఎంపి టికెట్ ఇచ్చేందుకు ఒప్పందం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** బిజెపికి త్వరలో మరో షాక్ తగల నుంది. బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి విజయశాంతి పార్టీ మారడం దాదాపుగా ఖరారు అయినట్లు సమాచారం. మాజీ ఎంపి విజయశాంతి కాంగ్రెస్‌లో వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లు రవి సైతం పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంలేదు, అసెంబ్లీ ఎన్నికల క్యాంపెయినింగ్ జాబితాల్లో విజయశాంతి పేరు కనిపించలేదు. బిజెపికి సంబంధించి క్యాంపెయినర్ లిస్టులను రెండు ప్రకటించారు. ఆ రెండు లిస్టులలో ఆమె పేరు కనిపించలేదు. బిఆర్ఎస్‌పై కాంగ్రెస్‌లోకి వచ్చి పోరాటం చేయాలంటూ కొందరూ, బిజెపిలో ఉండాలని మరికొందరు కోరుతున్నారని, కానీ తాను ఒక పార్టీ కోసం మాత్రమే పనిచేయగలనని, సినిమా వేరు, ఇది వేరు అంటూ ట్వీట్ చేశారు. అంతేకాకుండా విజయశాంతికి తిరిగి పార్టీలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానంతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. మెదక్ ఎంపి టికెట్ ఇచ్చేందుకు ఒప్పందం జరినట్లు సమాచారం.

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై అప్రమత్తత అవసరం

### ఫ్రెండ్ రిక్వెస్ట్‌సహా అడ్డగోలు పోస్టింగులకు స్పందించరాదు: ప్రజలకు కొత్వాల్ హెచ్చరిక

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో వచ్చే పోస్టింగుల విషయంలో అన్ని వర్గాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని, అపరిచితుల ప ట్ల నిరంతరం జాగ్రత్తగా మెలగాలని కొత్వాల్ సందీప్ శాండిల్యా హెచ్చరించారు. ముఖ్యంగా ఫ్రెండ్ రిక్వెస్ట్‌తో పాటు హాయ్...హాలో సహా ఇంకొన్ని రకాల పలకరింపుల తో వచ్చే అడ్డగోలు పోస్టింగుల విషయంలో జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగులు, పలకరింపుల వల్ల అనేక నేరాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ తరహా పోస్టింగుల విషయంలో ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా భారీ మూల్యం చెల్లించాల్సి వుంటుందని, ముఖ్యంగా మహిళలు మరింత అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు. నగరంలో ఇద్దరు మైనర్ బాలికలు ఈ తరహా పోస్టింగుల కారణంగా అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేసి, చివరకు బ్లాక్ మెయిలింగ్‌కు గురై అత్యాచారానికి గురయ్యారని ఆయన తెలిపారు. ఇదే సమయంలో మహిళలు నగ్నంగా వుంటూ వీడియో కాల్స్ చేస్తూ ఎదుటివారిని కవ్విస్తూ డబ్బులు డిమాండ్ చేయడం ఇటీవల కాలంలో బాగా పెరిగిందని ఆయన అన్నారు. ఈ తరహా నేరాల వల్ల అనేక మంది బ్లాక్ మెయిలింగ్‌కు గురవుతూ కుటుంబాలలో అవమానం ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇటువంటి విషయాలలో మరింత జాగ్రత్తగా వుండాలని, ఎవరితో పడితే వారితో వీడియో కాల్స్‌లో మాట్లాడవద్దని ఆయన సూచించారు. ప్రొఫైల్ వివ రాలను జాగ్రత్తగా లాక్‌చేసి వుంచుకోవాలని ఆయన కోరారు. ఇటువంటి పోస్టింగులతో పాటు ఎవరికైనా అసభ్యకరంగా మెసేజ్‌లు, వీడియో కాల్స్ వస్తే వెంటనే 94906 16555 లేదా 8712660001కు ఫోన్ చేయా లని కొత్వాల్ కోరారు. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టింగుల విషయంలో ఫోన్‌లను జాగ్ర త్తగా లాక్ చేయాలని ఆయన సూచించారు.

# టి.నాబ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

● నిషిద్ధ నైట్రావెట్ మాత్రలు స్వాధీనం
● కర్ణాటకలోని బీదర్, హైదరాబాద్‌లోని మాంగార్ బస్తీల్లో అడ్డాలు

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) శనివారం మరో అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ల ముఠాను అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వైద్యుల సిఫార్సు మేరకు వాడాల్సిన నిషిద్ధ నైట్రావిట్ మాత్రలను పెద్దమొత్తంలో జప్తు చేయడంతోపాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేశారు. ఇదే ముఠా అరెస్టుకు ముందు కర్ణాటకలోని గాంధీగంజ్ పరిధిలో టి.నాబ్ అధికారులు దాడులు నిర్వహించగా నైట్రావిట్ మాత్రల గోల్‌మాల్ గుట్టు రట్టయ్యింది. అక్కడ టి.నాబ్ అధికారులపై దాడులు కూడా జరిగాయి. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా శనివారం మీడియాకు వెల్లడించారు. బీదర్‌కు చెందిన బిర్జు ఉపాధ్యాయ (42) ఓ అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్. ముఖ్యంగా నైట్రావిట్ మాత్రలను ఇతను తనకు బాగా తెలిసిన బీదర్‌కు చెందిన కిషన్ విఠల్‌రావు కాంబ్లే (39) నుంచి తక్కువ ధరకు కొంటూ దానిని హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్నాడు. ఉపాధ్యాయపై 14 ఏళ్లగా బీదర్‌లోని మర్కెట పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ వుంది. ఉపాధ్యాయతోపాటు అతని కుటుంబ సభ్యులు నైట్రావిట్ మాత్రలను హైదరాబాద్‌తో పాటు గుల్బర్గా, బీదర్‌లలో అమ్మకాలు చేస్తున్నారు. కాంబ్లే నైట్రావిట్ మాత్రలను గుల్బర్గాకు చెందిన సుప్రీత్ నవాలే నుంచి మరింత తక్కువ ధరకు కొనేవాడు. కాగా నైట్రావిట్ మాత్రల అమ్మకాలలో సుప్రీత్ ఇద్దరు భార్యలతోపాటు ఇతర కుటుంబసభ్యులు కూడా పాల్గొనేవారు. కాగా ఈ మాత్రలను హైదరాబాద్‌లోని మాంగార్ బస్తీలో గల రాజు, పల్లవి అనే ఇద్దరు ఖరీదు చేసి తమకు నమ్మకంగా వుండే వారికి అమ్మేవారు. నైట్రావిట్ మాత్రలు వైద్యుల సూచనల మేరకు తక్కువ మోతాదులో రోగి వివరాలు కనుగొని అమ్మాల్సి వుంది. కానీ కర్ణాటకలో ఇంత పెద్దమొత్తంలో ఈ మాత్రలను ఎలా అమ్మారనేది తెలియరావడం లేదు. కాగా ఈ ముఠాకు చెందిన ఉపాధ్యాయ, కాంబ్లేలు కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వస్తున్నారన్న పక్కా సమాచారంతో అఫ్జల్‌గంజ్ పోలీసులతోపాటు టి.నాబ్ పోలీసులు సంయుక్తంగా నిఘా వుంచారు. వీరిద్దరు శనివారం ఉదయం ఎంజిబిఎస్‌కు రాగా పోలీసులు పట్టుకుని వీరి నుంచి 1,464 నైట్రావిట్ మాత్రలతో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. మాంగార్‌బస్తీలో చక్రధారి అనే వ్యక్తి ఇంటిపై టి.నాబ్ అధికారులు దాడిచేయగా అతని ఇంట్లో 11 బాక్స్‌లో వున్న నైట్రావిట్ మాత్రలు పట్టుబడ్డాయి. టి.నాబ్‌కు చెందిన అధికారులు వెంటనే బీదర్‌కు వెళ్లారు. అయితే నేరగాళ్ల దాగివున్న ముఠాను పట్టుకునేందుకు స్థానిక గాంధీగంజ్ పోలీసులతో కలిసి టి.నాబ్ అధికారులు ఆ ఇంటిపై దాడిచేయగా ఇంట్లోని నేరగాళ్లు ఒక్కసారిగా దాడికి దిగారు. ఈ సందర్భంగా టి.నాబ్ సిబ్బంది గాయపడ్డారు. దీనిపై గాంధీగంజ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. అక్కడ లభించిన సమాచారం ఆధారంగా ఉపాధ్యాయ, కాంబ్లేను శనివారం హైదరాబాద్‌లో పట్టుకున్నారు. సమావేశంలో తూర్పు మం డల డిసిపి సునీల్ దత్, దక్షిణ, పశ్చిమ మండల డిసిపి బాలస్వామి, టి.నాబ్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా. చిత్రంలో తూర్పు మండల డిసిపి సునీల్ దత్, దక్షిణ, పశ్చిమ మండల డిసిపి బాలస్వామి, టినాబ్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులున్నారు

# వాణిజ్యం

## ముహురత్ ట్రేడింగ్‌కు మూడు స్టాక్స్

ముంబై, నవంబరు 11: సంవత్ 2079లో భారత స్టాక్ మార్కెట్లు గ్లోబల్ మార్కెట్లను అధిగమించి మెరుగైన పనితీరున కనబరిచాయి. ఇదే ధోరణి సంవత్ 2080లో కూడా కొనసాగాలని ఇన్వెస్టర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలో భారతీయుల సెంటిమెంట్లకు అనుగుణంగా ఎన్ఎస్ఇ, బిఎస్ఇ నవంబరు 12 అంటే ఆదివారం రోజున ఒక గంట పాటు ప్రత్యేకంగా ముహురత్ ట్రేడింగ్ నిర్వహిస్తుంది. ఈ సమయంలో షేర్ల క్రయవిక్రయాలు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి లభిస్తుందని హిందువులు ప్రధానంగా నమ్ముతారు. అందుకే ఈ సమయంలో ఎంతో కొంత మొత్తంతో తమ పెట్టుబడు లను ప్రారంభిస్తుంటారు. కొత్త సంవత్సరానికి ఏ కంపెనీ లను తమ పెట్టుబడి కోసం ఎంచుకోవాలో తెలియక చాలా మంది సతమతమవుతున్నారు. ఈ క్రమంలో జియోజిత్ ఫైనాన్షియల్‌సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సతీష్ మీనన్ మధ్యస్థ, దీర్ఘకాలిక పెట్టుబడిదారులను దృష్టిలో పెట్టుకుని రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లను కొనుగోలుకు అనుకూలమైనవిగా పేర్కొన్నారు. రిలయన్స్ విషయానికి వస్తే జియో ప్లాట్‌ఫారమ్‌లకు పెరుగుతున్న చందాదారులు, డేటా ట్రాఫిక్, వ్యయ సామర్థ్యాలు, దేశవ్యాప్తంగా 5జి సేవలు, జియో ఎయిర్ ఫైబర్, పెరిగిన గ్యాస్ ఉత్పత్తి సానుకూల అంశాలుగాఉన్నాయి. దీంతో ఒక యేడాదిలో షేరుకు రూ.2,641ని టార్గెట్ ధరగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో సీనియర్ విపి-రీసెర్చ్ అయిన నిఖిల్ కపూర్ కూడా రిల్‌ని సిఫార్సు చేస్తూ రూ.2,900 టార్గెట్ ధరగా పేర్కొన్నారు. బ్రోకరేజ్ తన రెండవ పేరుగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును ఎంచుకుంది. ప్రస్తుతం నికర వడ్డీ మార్జిన్ దిగజారినప్పటికీ సమీప కాలంలో క్రమంగా రికవరీ బాటపడుతుందని అంచనా వేస్తున్నట్లు మీనన్ పేర్కొన్నారు. గృహ రుణాలను అందించే వ్యాపారాన్ని హెచ్‌డిఎఫ్‌సిలో విలీనం మధ్యస్థ, దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో హెచ్‌డిఎఫ్‌సి షేరుకు రూ.1,964ను టార్గెట్ ధరగా పేర్కొన్నారు. ఇక చివరగా జెఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లో సీనియర్ విపి-రీసెర్చ్ అయిన నిఖిల్ కపూర్ ఎల్‌అండ్‌టి షేర్లపై సానుకూలతను వ్యక్తం చేశారు. దేశీయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మధ్యప్రాచ్యం నుంచి ఆర్డర్ ఇన్‌ఫ్లో స్థిరమైన ఊపందుకోవడం వల్ల ప్రయోజనాలను అందిస్తుందని అంచనావేశారు. దీంతో కంపెనీ షేర్లకు రానున్నయేడాదిలో రూ.3,430 టార్గెట్‌ధరగా పేర్కొన్నారు.



## దేశంలో ఉద్యోగ కల్పన పెరగాలి: రఘురామ్ రాజన్



న్యూఢిల్లీ, నవంబరు 11: భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధికి సంబంధించిన సంకేతాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశానికి తగినంత ఉద్యోగాలను సృష్టించడానికి 8శాతం కంటే ఎక్కువ వేగంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'జనాభా అవసరాలు, ఉద్యోగాల ఆవశ్యకతను బట్టి మనం 8శాతం నుంచి 8.5శాతం వేగంతో ముందుకు వెళ్లాలి. ఇతర దేశాలతో పోలిస్తే 6శాతం నుంచి 6.5శాతం వద్ద ఆర్థిక వృద్ధి బలంగా ఉంది. కానీ మన ఉద్యోగాల అవసరానికి సంబంధించి ఇది ఇప్పటికీ కొంత నెమ్మదిగా ఉందని నేను భావిస్తున్నాను ఎందుకంటే మన దగ్గర చాలా మంది యువకులు ఉపాధి పొందవలసి ఉంది' అని రఘురామ్ రాజన్ చెప్పారు. భారత్ విస్తరణ ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, దేశం ప్రతి సంవత్సరం శ్రామికశక్తిలో చేరే మిలియన్ల మంది ప్రజలకు తగినంత ఉద్యోగాలను సృష్టించడం లేదన్నారు. ముంబైకి చెందిన రీసెర్చర్ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం, మొత్తం నిరుద్యోగిత రేటు అక్టోబర్‌లో 10.05శాతానికి పెరిగిందని ఇది రెండేళ్ల కంటే ఎక్కువ అని తెలిపారు. హెచ్ఎస్‌బిసి అంచనా ప్రకారం దేశం రాబోయే 10 సంవత్సరాలలో 70 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టించవలసి ఉంటుందని గుర్తు చేశారు. 7.5శాతం వృద్ధితో ఉద్యోగాల సమస్యలో మూడింట రెండు వంతుల సమస్య మాత్రమే పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలలో మూడోసారి అధికారంలోకి రావాలని కోరుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అధిక నిరుద్యోగం కూడా ఆందోళన కలిగించే అంశంగా రాజన్ అభిప్రాయపడ్డారు. చైనా, వియత్నాంతో సహా ఇతర సమర్థవంతమైన ఉత్పాదక దేశాలతో పోటీపడేలా దేశం తన శ్రామికశక్తికి శిక్షణ ఇవ్వాలని రాజన్ అన్నారు.

## కోల్ ఇండియాకు లాభాల పంట

ముంబై, నవంబరు 11: ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంధన దిగ్గజం కోల్ ఇండియా పటిష్ఠ ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరు రెండవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం 13శాతం పెరిగి రూ.6,800 కోట్లకు చేరింది. అధిక అమ్మకాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఇదే కాలంలో రూ.6,044 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ.14.25 చొప్పున తొలి మధ్యంతర డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. కాగా మొత్తం అమ్మకాలు కూడా రూ.27,539 కోట్ల నుంచి రూ.29,978 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు 9శాతం పెరిగి రూ.26వేల కోట్లను దాటాయి. ఈ కాలంలో ఇంధన కొనుగోలు ఒప్పందంలో భాగంగా ఒక్కో టన్ను బొగ్గుకు సగటున దాదాపు రూ.1,542 చొప్పున లభించినట్లు కంపెనీ వెల్లడించింది. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 80శాతం వాటాను ఆక్రమిస్తున్న కంపెనీ తాజా సమీక్షా కాలంలో 157.42 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసింది. గతేడాది రెండవ త్రైమాసికంలో 139.23 ఎంటీ బొగ్గు మాత్రమే ఉత్పత్తయింది. ఇక అమ్మకాలు కూడా 154.53 ఎంటీ నుంచి 173.73 ఎంటీకి జంప్ చేశాయి. ఈ యేడాది 780 ఎంటీ విక్రయాలను కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే.

## చెల్లాచెదురైన టెక్కీల ప్లాన్స్..

ముంబై, నవంబరు 11: గడచిన యేడాది కాలంగా మారిపోయిన అంతర్జాతీయ పరిస్థితులు అన్ని వర్గాలు, వ్యాపారాలు చేస్తున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం టెక్ ఉద్యోగుల విషయంలో ఏ రోజు ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. యేడాది క్రితం వరకు మంచి జీతం, కంపెనీ బెనిఫిట్స్, జాయినింగ్ బోనస్ అంటూ రకరకాల మొత్తంగా ఆఫర్లతో చాలా మంది తక్కువ కాలంలోనే ఎక్కువ కంపెనీలకు మారుతుండేవారు. దీంతో కంపెనీల్లోని మానవ వనరుల విభాగం అవసరం మేరకు సకాలంలో ఉద్యోగులను నియమించుకోవడం కోసం నానా తంటాలు పడేవి. వాస్తవానికి కరోనా మహమ్మారి సమయంలో ఈ సమస్య పీక్స్‌కి వెళ్లింది. అధిక ఉద్యోగ అవకాశాలు తక్కువ మంది నిపుణులు అందుబాటులో ఉండడంతో చాలా మంది ఆఫర్లను బట్టి కంపెనీలను మారుతూ పోయారు. మరికొందరైతే దొరికిందే ఛాన్స్‌ అన్నట్లుగా రెండు, మూడు కంపెనీలకు ఏకకాలంలో పనిచేస్తూ చివరికి యాజమాన్యాలకు దొరికిపోయారు. ఈ క్రమంలో గత ఆర్థిక సంవత్సరం 2021-22లో దేశంలోని టాప్ 4 ఐటి సేవల కంపెనీ ఉద్యోగుల నమోదు దాదాపు మూడు రెట్లు పెరిగి 2.4 లక్షల మంది ఉద్యోగులకు చేరుకుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో టిసిఎస్ ఒక్కటే లక్ష మందికి ఉపాధి కల్పించింది. ఆ కాలంలో ఉద్యోగి టర్నోవర్ రేటు అధికంగా ఉంది. ఈ రేటు మరింత పెరుగుతుందన్న అంచనాతో పెద్ద టెక్ కంపెనీలు వీలైనంత ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకున్నాయి. అయితే అకస్మాత్తుగా వచ్చిన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ ఆర్థిక మాంద్యం టెక్ కంపెనీల కలలను చెల్లాచెదురు చేశాయి. దీంతో ప్రాజెక్టులు తగ్గిపోవడంతో కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు ఉద్యోగుల నియామకాలను నిలిపివేశాయి. పైగా ఎక్కువ మంది బెంచ్‌పై కొనసాగుతున్నారు. అనేక ప్రపంచ స్థాయి కంపెనీలు లక్షల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపేశాయి. ఇటీవలి త్రైమాసికాల్లో కొన్ని కంపెనీలు మొత్తం ఉద్యోగుల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆఫర్ లెటర్లు ఇచ్చి వారినే ఆన్ బోర్డు చేయకుండా అనేక నెలల నుంచి కంపెనీలు వారిని వేచి ఉండేలా చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల కారణంగానే పారిశ్రామిక వృద్ధి మందగించడంతో ఉద్యోగుల అట్రిషన్ రేటు బాగా తగ్గిందని కార్పొరేట్ అట్రిషన్ రేటు తగ్గుదల గురించి ఐటి గ్రోత్ కన్సల్టెన్సీ కాటలిస్ట్ భాగస్వామి రామ్ కుమార్ రామమూర్తి పేర్కొన్నారు. గతాన్ని పరిశీలిస్తే దేశంలోని కొన్ని ఐటి కంపెనీల్లో 8 త్రైమాసికాల్లో ఉద్యోగుల టర్నోవర్ 25 నుంచి 40 శాతంగా నమోదైంది. అంటే దాదాపు 40-50శాతం మంది ఉద్యోగులు కంపెనీలు మారారు.



## పెరుగుతున్న సైబర్ మోసాలు..



ముంబై, నవంబరు 11: టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతున్నామని సంతోషించాలో, దాని వినియోగంతో ప్రజలను మోసగిస్తున్న విధానాలను చూసి బాధపడాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. భారత్‌లో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నట్లు మోకాఫీ స్కామ్ మెసేజెస్ రీసెర్చ్ తెలిపింది. ఇ-మెయిల్, సాధారణ మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా ప్రతిరోజూ దాదాపు 12 నకిలీ, మోసపూరిత సందేశాలు ప్రజలు అందుకుంటున్నట్లు వెల్లడించింది. ఫేక్ జాబ్ నోటిఫికేషన్లు, ఆఫర్లు, బ్యాంకు అలర్ట్స్ వంటి వివిధ రూపాల్లో మోసగాళ్లు చెలరేగిపోతున్నట్లు పేర్కొంది. తద్వారా కోట్లాది రూపాయలను దోచేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో సర్వే చేయబడిన వ్యక్తుల్లో 64శాతం మంది జాబ్ స్కామ్‌ల బారినపడగా, 52శాతం మంది బ్యాంకు అలర్ట్స్ పేరిట మోసాలకు బాధితులుగా మారినట్లు మోకాఫీ గుర్తించింది. అయితే 60శాతం మంది తమకు వచ్చిన మెసేజ్‌లను స్కామ్ సందేశాలుగా గుర్తించకపోయామని తెలిపినట్లు చెప్పింది. హ్యాకర్లు, మోసగాళ్లు ఏఐ టెక్నాలజీని ఉపయోగించడమే ఈ ధోరణికి కారణమని అధ్యయనం తేల్చింది. 'అందివచ్చిన సాంకేతికతను వినియోగించి ఎటువంటి అక్షరదోషాలు, లోపాలు లేకుండా అత్యంత నమ్మశక్యంగా మెసేజ్‌లు పంపిస్తున్నట్లు అధ్యయనంలో పాల్గొన్న వ్యక్తులు చెప్పారు. స్కామ్ సందేశాన్ని గుర్తించడం కంటే రూబిక్స్ క్యూబ్‌ను పరిష్కరించడం తమకు సులభమని 73శాతం మంది భారతీయులు నమ్ముతున్నారు' అని కూడా అన్నారు. అంతేకాకుండా సగటు భారతీయుడు వారానికి 105 నిమిషాలు మెసేజ్‌లు, ఇ-మెయిల్, సోషల్ మీడియా ద్వారా పంపిన సందేశాలు నిజమా లేదా నకిలీవా అని సమీక్షించడానికి, ధృవీకరించడానికి వెచ్చిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది.

## 11.5 కోట్ల పాన్ కార్డులు డీయాక్టివేట్



న్యూఢిల్లీ, నవంబరు 11: దేశంలో పన్నుల వసూళ్లను పెంచేందుకు, ఆర్థిక నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆధార్‌తో పాన్‌కార్డును లింక్ చేయాలనే నిబంధన తీసుకొచ్చింది. అలా చేయకపోతే పాన్‌కార్డులను బ్లాక్ చేస్తామని హెచ్చరించింది. ఆధార్-పాన్ లింకింగ్‌కు కొంత గడువు ఇచ్చిన కేంద్రం, దానిని పలుమార్లు పెంచుతూపోయింది. అయినప్పటికీ కొందరు అశ్రద్ధ చేశారు. దీంతో దాదాపు 11.5 కోట్ల పాన్‌కార్డులను డీయాక్టివేట్లు చేసినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సిబిడిటి) తెలిపింది. ఆర్‌టిఐ చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చింది. ఇటీవల భారీ మొత్తంలో ఫేక్ జిఎస్‌టి క్లెయిమ్స్ బయట పడిన నేపథ్యంలో ఈ 11.5 కోట్ల కార్డుల ప్రామాణికతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో మొత్తం 70.24 కోట్ల మందికి పాన్‌కార్డులు ఉన్నాయి. వారిలో 57.25 మంది తమ పాన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారు. ఈ యేడాది జూన్ 30తో ఇందుకు చివరి గడువు ముగిసింది. కాగా మిలిగిన 12 కోట్లకు పైగా పాన్‌కార్డులు ఆధార్‌తో లింక్ కాలేదు. దీంతో వాటిలో 11.5 కోట్ల కార్డులు డీయాక్టివేట్ చేయబడినట్లు సిబిడిటి స్పష్టం చేసింది.

## పాక్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

### 93 పరుగుల తేడాతో గెలుపు

### ఇంటిదారి పట్టిన పాక్ జట్టు



**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త** వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ గెలుపుతో ముగించింది. కోల్‌కతా వేదికగా శనివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 93 పరుగుల తేడాతో ఇంగ్లడ్ ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 43.3 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. అఘా సల్మాన్ 45 బంతులకు 51 పరుగులతో అర్ధ సెంచరీ, 6 ఫోర్లు, 1 సిక్స్ చేశాడు. కెప్టెన్ బాబర్ అజామ్ 45 బంతుల్లో 38 పరుగులు, 6 ఫోర్లు, మహ్మద్ రిజ్వాన్ 51 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు తో భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యారు. చివర్లో హారిస్ రౌవూఫ్ 23 బంతుల్లో 35 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్సర్లుతో పోరాడి ఓటమి అంతరాన్ని తగ్గించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో డేవిడ్ విల్లే 3, మొయిన్ అలీ 2, ఆదిల్ రషీద్ 2, అట్కిసన్ 2, క్రిస్ వోక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో పాకిస్థాన్‌కు రెండో బంతికే షాక్ తగిలింది. అబ్దుల్ షఫిక్ ఒక్క పరుగు కూడా చేయకుండా 2 బంతులతో డకౌటయ్యాడు. మూడో ఓవర్లో మరో ఓపెనర్ ఫఖార్ జమానా 9 బంతుల్లో ఒక్క పరుగుతో పెవిలియన్ చేరాడు. బాబర్ అజం, రిజ్వాన్‌లు కాసేపు పోరాడినా పెద్దగా రాణించ లేకపోయారు. వీరిద్దరూ 51 పరుగుల పార్ట్‌నర్‌షిప్ చేశారు. ఇక వీరూ భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యాడు. బాబర్‌ను అట్కిసన్ వెనక్కి పంపగా, రిజ్వాన్‌ను మొయిన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సౌద్ షకీల్ 29 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. చివర్లో రౌఫ్ 35 పరుగులు, షహీన్ అఫ్రిదీ 25 పరుగులు చేయగా, వోక్స్, రౌఫ్ వికెట్ తీయడం వల్ల పాకిస్థాన్ జట్టు ఓటమి ఖరారైంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 337 పరుగులు చేసింది. టాపార్డర్ నుండి మిడిలార్డర్ బ్యాటర్ల వరకూ అందరూ ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించారు. ఓపెనర్లు డేవిడ్ మలన్ 39 బంతుల్లో 31 పరుగులు, 5 ఫోర్లు చేయగా, జాని బెయిర్ స్టో 61 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్, జో రూట్ 72 బంతుల్లో 60 పరుగులు, 4 ఫోర్లు, బెన్ స్టోక్స్ 76 బంతుల్లో 84 పరుగులు, 11 ఫోర్లు, 2 సిక్స్‌లు, జోస్ బట్లర్ 18 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, హ్యారీ బ్రూక్ 17 బంతుల్లో 30 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి రాణించారు. ఆఖర్లో డేవిడ్ విల్లే 5 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో సహా 15 పరుగులు చేశాడు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ 3, మహ్మద్ వసీమ్ 2, షహీన్ అఫ్రిది 2, ఇఫ్తికార్ 1 వికెట్ పడగొట్టారు.

## వన్డేలో ఆస్ట్రేలియా ఘన విజయం

### వరల్డ్ కప్‌లో ఏడో సారి బంగ్లాదేశ్ పరాజయం



**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతే 307 పరుగులు చేసి వన్డేలో వరుసగా ఏడో విజయాన్ని నమోదు చేసింది. మహారాష్ట్రలోని పుణే వేదికగా శనివారం జరిగిన ప్రపంచ కప్ చివరి డబుల్ హెడర్ తోలి మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు ఆస్ట్రేలియా ముందు 306/8 పరుగుల లక్ష్యాన్ని నిర్దశించింది. దీన్ని ఆసిస్ 44.4 ఓవర్లలోనే ఛేదించింది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌పై గ్లెన్ మ్యాక్స్‌వెల్ విధ్వంసాలు మరచిపోకముందే ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ 132 బంతుల్లోనే 17 బౌండరీలు, 9 భారీ సిక్సర్ల సాయంతో 177 పరుగులు చేసి అజేయంగా నిలిచి అభిమానులను అలరించాడు. డేవిడ్ వార్నర్ 61 బంతుల్లోన 53 పరుగులు, 6 ఫోర్లు చేయగా, స్టీవ్ స్మిత్ 64 బంతుల్లో 63 పరుగులతో 4 ఫోర్లు, 1 సిక్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. భారీ ఛేదనలో ఆసీస్ మూడో ఓవర్లోనే ఓపెనర్ ట్రావిస్ హ ఎడ్ 10 పరుగులు చేసేటప్పటికే వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత వార్నర్, మార్ష్‌లు రెండో వికెట్‌కు 122 పరుగులు జోడించారు. వార్నర్ నిష్క్రమించినా మార్ష్ బంగ్లాదేశ్ బౌలర్లను చితకొట్టాడు. 37 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన మార్ష్ 87 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. సెంచరీ తర్వాత మార్ష్ వీర విహారం మరో స్థాయికి వెళ్లింది. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీ లైన్ దాటించిన మార్ష్ 117 బంతుల్లోనే 150 పరుగుల మార్కు దాటాడు. మరో ఎండ్‌లో స్మిత్ కూడా రెచ్చిపోవడంతో ఆసిస్ స్కోరు బోర్డు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ బాదడంతో ఆస్ట్రేలియా లక్ష్యానిన 44.4 ఓవర్లలోనే ఛేదించింది. కాగా వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన చేస్తున్న బంగ్లాదేశ్ ఎట్టకేలకు చివర్లో గాడితో పడినట్లు కన్పించినా ఈ మెగా టోర్నీలో వరుసగా 7 పరాజయాలన్ని చవి చూసింది. అయితే ఆస్ట్రేలియాతో జరిగిన తమ చివరి మ్యాచ్‌లో సత్తా చాటి భారీ స్కోర్ చేసింది. ఈ మెగా టోర్నీలో బంగ్లా పులులు 300 పరుగుల మార్కును అందుకోవడం ఇదే మొదటిసారి. బంగ్లా ఓపెనర్లు తంజిద్ హసన్ 34 బంతుల్లో 36 పరుగులు, 6 ఫోర్లు చేయగా, లిట్టన్ దాస్ 45 బంతుల్లో 36 పరుగులు, 5 ఫోర్లతో శుభారంభం చేశారు. తొలి వికెట్‌కు 76 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. అయితే స్వల్ప వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్ చేరడంతో బంగ్లా స్కోర్ నెమ్మదించింది. ఆ తర్వాత హృదయ్‌తో కలిసి శాంటో ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశాడు. బంగ్లా యంగ్‌స్టర్ తౌహిక్ హృదయ్ 79 బంతులకు 74 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి హాఫ్ సెంచరీతో రాణించగా, కెప్టెన్ నజ్ముల్ హొసేన్ శాంటో 57 బంతులకు 45 పరుగులు, 6 ఫోర్లు, మహ్మదుల్లా 28 బంతులకు 32 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లు చేసి ఫర్వాలేదనిపించారు. చివర్లో మెయిదీ హసన్ మిరాజ్ 20 బంతులకు 29 పరుగులు, 4 ఫోర్లతో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడటంతో బంగ్లా 8 వికెట్ల నష్టానికి 306 పరుగులు కొట్టింది. ఆసిస్ బౌలర్లలో సియాన్ అబాట్, ఆడం జంపా తలా రెండేసి వికెట్లు తీశారు.



2146.2018C

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14